తెలంగాణ

తెలుగు జాతీయ దినపత్రిక

# తెలుగు-వెలుగు

ప్రతిక్షణం ప్రజల పక్షం

ఆదివారం నవంబర్ 30 2025 | సంపుటి :03 | సంచిక :150 | కరీంనగర్ | గున్నాల అనిల్ రెడ్డి | పేజీలు -12 | వెల-6

Hyderabad,KarimNagar, Warangal, Khammam, Nalgonda, Mahabub Nagar, Nizamabad, Gadwal, Medak, Vikarabad, Wanaparthy, Siddipet,

రండి.. అక్షరాన్ని
అనుకున్న విధంగా రాద్దాం..!!
అసలైన అక్షరాన్ని రుచి చూపేందుకు..
కన్నదీ విన్నదీ నలుగురితో పంచుకున్నదీ ప్రజలకు అందించాలని..
వారి సాధకబాధకాల్లో మమేకమై
పరిష్కార మార్గాలకు దిక్సూచిగా
మారాలని అనుకుంటున్నారా? విశాలవంతమైన జర్నలిజం
వృత్తిలో రాణించాలని కోరుకుంటున్నారా? అయితే..
తెలుగు-వెలుగు
మీకో చక్కని వేదికగా నిలుస్తోంది.
ఎవరి ఒత్తిడి లేని విలేకరి వృత్తిని
చాటేందుకు సాదరంగా ఆహ్వానిస్తోంది.
జిల్లా, మండల మరియు నియోజకవర్గాల
వారిగా రిపోర్టర్లు కావలెను
సంప్రదించండి
96428 44456 | 97050 43131

## ప్రగల్భాలు పలికి పిల్లల వెనక దాక్కున్నారా?:

### పాక్ నోరు మూయించిన భారత్



పాకిస్థాన్ మరోసారి తన వక్రబుద్ధిని చాటుకుంది. యూకేలో జరిగే ప్రముఖ చర్చలో పాల్గొనకుండా.. భారత్ అధికారులు వెనుదిరిగారంటూ తప్పుడు ప్రచారానికి తెర లేపింది. అయితే, దీన్ని భారత్ గట్టిగా తిప్పికొట్టింది. అసలేం జరిగిందంటే..

యూకేలో ఆక్స్‌ఫర్డ్ యూనియన్‌లో గురువారం భారత్–పాక్ అధికారుల మధ్య చర్చ జరగాల్సి ఉంది. ఇందులో భారత్ తరఫున మాజీ ఆర్మీ చీఫ్ జనరల్ ఎం.ఎం.నరవాణే, సుబ్రమణియన్ స్వామి, రాజస్థాన్ మాజీ ఉప ముఖ్యమంత్రి సచిన్ పైలట్‌లు పాల్గొనాల్సి ఉంది. పాక్ నుంచి ఆ దేశ మాజీ విదేశాంగ మంత్రి హీనా రబ్బానీ, యూకేలోని రాయబారి మొహమ్మద్ ఫైసల్, రిటైర్డ్ జనరల్ జుబైరా మహమూద్ హయత్‌లు హాజరుకానున్నారు.

పేజి 2లో

## ఎనర్జీ ఉంటేనే పెట్టుబడులు



స్టోరేజీకి అనుగుణంగా గ్రీన్ ఎనర్జీ 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ ఎకానమీ టార్గెట్ డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క

గ్రీన్ ఎనర్జీ.. దేశ, ఆయా రాష్ట్రాల అభివృద్ధికి చాలా అవసరమని తెలంగాణ డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క చెప్పారు. ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా గ్రీన్ ఎనర్జీ అనే చర్చ జరుగుతుందని అన్నారు. పారిస్ లో జరిగిన అగ్రిమెంట్ ప్రకారం అభివృద్ధి చెందుతున్న దేశాల్లో 50 శాతం తప్పకుండా గ్రీన్ ఎనర్జీ ఉండాలని అగ్రిమెంట్ చేసిన విషయాన్ని ఆయన ఈ సందర్భంలో గుర్తు చేశారు. తెలంగాణ భవిష్యత్ విద్యుత్ అవసరాలకు ప్రణాళికలు సిద్ధం చేశామని, 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ ఎకానమీ టార్గెట్‌తో తెలంగాణ ముందుకు పోతుందని భట్టి వెల్లడించారు. తెలంగాణ ప్రపంచ దేశాలతో పోటీపడే విధంగా తీర్చి దిద్దుతున్నామని, హైదరాబాద్ గ్లోబల్ హబ్ కాబోతోందని భట్టి తెలిపారు.

2047 వరకు మూడు ట్రిలియన్‌ల ఎకానమీకి చేరుకోవాలనేది లక్ష్యమని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు. అందుకు కావలసిన పెట్టుబడులకు అవసరమైనది విద్యుత్ అన్నారు. అనుకున్న లక్ష్యం చేరుకోవడానికి ప్లానింగ్ చేస్తున్నాం.. పవర్ డిమాండ్ రాష్ట్రంలో పదేళ్లుగా పెరుగుతుందని తెలిపారు. తాజాగా ప్రజా భవన్‌లో పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు.

## శ్రీలంకలో చిక్కుకుపోయిన తెలుగు పర్యాటకులు..

### స్పందించిన మంత్రి లోకేశ్




అమరావతి: దిత్వా తుపాను కారణంగా శ్రీలంకలో చిక్కుకుపోయిన తెలుగు పర్యాటకులను స్వదేశానికి రప్పించేందుకు మంత్రి లోకేశ్ చర్యలు తీసుకున్నారు. కొలంబో, చెన్నై అధికారులతో తక్షణమే సమన్వయం చేసుకోవాలని అధికారులను ఆదేశించారు. చిక్కుకున్న ప్రయాణికులకు అవసరమైన సాయాన్ని అందించాలన్నారు.తెనాలి, హైదరాబాద్, గుంటూరు, విజయవాడ, విశాఖ ప్రాంతాలకు చెందిన 25 మంది తెలుగు పర్యాటకులు ఏడు రోజుల పర్యటన నిమిత్తం శ్రీలంకకు వెళ్లారు. తుపాను కారణంగా అక్కడే చిక్కుకుపోయారు. తమను భారత్‌కు తీసుకురావాలని సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, మంత్రి లోకేశ్‌కు విజ్ఞప్తి చేశారు. విమానాలూ రద్దయ్యాయని వారి దృష్టికి తీసుకెళ్లారు. శ్రీలంకలో ఇబ్బందులు ఎదుర్కొంటున్న తెలుగు ప్రజల విజ్ఞప్తిపై మంత్రి లోకేశ్ స్పందించారు. త్వరితగతిన భారత్‌కు రప్పించేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఈమేరకు తన కార్యాలయానికి ఆదేశాలు జారీ చేశారు.

పేజి 2లో

## శ్రీలంకను అతలాకుతలం చేసిన దిత్వా

- వరదలకు ఇప్పటికే 123మంది మృతి
- మరికొందరి ఆచూకీ గల్లంతు
- దేశంలో అత్యవసర పరిస్థితి ప్రకటన



దిత్వా తుఫాను కారణంగా శ్రీలంక చిగురుటాకులా వణికింది. ఈ ఆకస్మిక వరదలు, కొండచరియలు విరిగిపడటంతో ఇప్పటి వరకు 123 మంది మరణించగా.. అనేక మంది గల్లంతయ్యారు. మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని అధికారులు చెబుతున్నారు. ఈ క్రమంలో శ్రీలంక ప్రభుత్వం దేశంలో అత్యవసర పరిస్థితిని ప్రకటించింది. వరదల వల్ల ఏర్పడిన విధ్వంసం కారణంగా తలెత్తిన అత్యవసర పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని

పేజి 2లో

## రేవంత్ సొంతూరులో సర్పంచ్ ఏకగ్రీవం

### పోటీచేసే వారి నుంచి ఒకరిని ఎన్నుకోవాలని నిర్ణయం




సీఎం రేవంత్ రెడ్డి స్వగ్రామం కొండారెడ్డిపల్లె సర్పంచ్ ఏకగ్రీవమైంది.. ఎస్సీకి రిజర్వ్ అయిన కొండారెడ్డిపల్లె సర్పంచ్ పదవికి 15 మంది పోటీ పడ్డారు. చివరికి సర్పంచ్ ఎన్నికను గ్రామ పెద్దలు ఏకగ్రీవం చేశారు.. 15 మందిలో ఒకరి పేరును సీల్డ్ కవర్‌లో ప్రకటించనున్నారు. ఎవరి పేరు వచ్చినా గ్రామం మొత్తం సమిష్టిగా ఆ నిర్ణయాన్ని గౌరవించాలనేది గ్రామ నాయకత్వం అభిప్రాయంగా చెబుతున్నారు. మరోవైపు.. మొదటి విడత పంచాయతీ ఎన్నికల నామినేషన్ల గడువు నేటితో పూర్తయ్యింది. ఉదయం 10.30 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు నామినేషన్లు స్వీకరించినట్టు అధికారులు తెలిపారు. గురువారం నుంచి నామినేషన్లు స్వీకరిస్తుండగా శుక్రవారం సర్పంచి పదవులకు 4,901 నామినేషన్లు వచ్చాయి. దీంతో మొత్తం నామపత్రాల సంఖ్య 8,198కి చేరింది. అటు మొన్న, నిన్న కలిపి వార్డు సభ్యులకు 11,502 నామినేషన్లు దాఖలైనట్టు అధికారులు వెల్లడించారు. తొలి విడతలో 4,236 సర్పంచ్, 37,440 వార్డులకు ఎన్నికలు జరగనున్నాయి. నామినేషన్ల ఉపసంహరణకు చివరి తేదీ డిసెంబర్ 3. డిసెంబర్ 11న మొదటి దశ ఎన్నికలు జరుగుతాయి. ఉదయం 7 గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు పోలింగ్ జరుగుతుంది, అదే రోజు మధ్యాహ్నం 2 గంటల నుండి ఓట్ల లెక్కింపు జరుగుతుంది.

## కె.శ్రీనివాస్.. కోరుకొండ నుంచి వైస్ అడ్మిరల్ స్థాయికి!



2లో

## తిరుమల కల్తీనెయ్యి కేసు

### మరో 11మందిని నిందతులుగా చేర్చిన అధికారులు



2లో

## వచ్చే ఏడాది అక్టోబర్ నాటికి 400 కేవీ లైన్లు:

### కేంద్ర మంత్రి పెమ్మసాని



- కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ నేతృత్వంలో త్రిసభ్య కమిటీ సమావేశం జరిగింది.
- మంత్రి నారాయణ, ఎమ్మెల్యే శ్రావణ్‌కుమార్ హాజరయ్యారు.
- 400 కేవీ విద్యుత్ లైన్లు వచ్చే ఏడాది అక్టోబర్ 8 నాటికి పూర్తవుతాయని కేంద్ర మంత్రి తెలిపారు.
- 38 వేల మందికి హెల్త్ కార్డులు ఇచ్చామని, 10 వేల మంది ఇప్పటికే లబ్ధి పొందారని

తుళ్లూరు: రాజధాని రైతుల సమస్యల పరిష్కారంపై ప్రభుత్వం ఏర్పాటు చేసిన త్రిసభ్య కమిటీ సమావేశం ముగిసింది. అమరావతి సీఆర్‌డీఏ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఈ సమావేశానికి కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, మంత్రి నారాయణ, ఎమ్మెల్యే శ్రావణ్‌కుమార్, సీఆర్‌డీఏ అధికారులు హాజరయ్యారు.

## 16 ఏండ్ల క్రితం ఉద్యమాన్ని మలుపుతిప్పిన దీక్ష

### ఆనాటి రోజులు గుర్తు చేసుకున్న కెటిఆర్, హరీష్




దీక్షా దివస్ సందర్భంగా తెలంగాణ ఉద్యమం నాటి రోజులను బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్మరించుకున్నారు. తెలంగాణ రాష్ట్ర సాధనలో కీలక మలుపుగా నిలిచిన రోజు 2009 నవంబర్ 29 అని అన్నారు. రాష్ట్ర సాదనకు 16 ఏండ్ల క్రితం సరిగ్గా ఇదే రోజు నాంది పలికిందని అన్నారు. తెలంగాణ గమ్యాన్ని మార్చిన చారిత్రాత్మక రోజు అని తెలిపారు.కరీంనగర్‌లో కేసీఆర్‌ను అరెస్టు చేసిన సమయంలో ప్రజల్లో నుంచి వచ్చిన ఆగ్రహ జ్వాలలు తెలంగాణ ఉద్యమానికి కొత్త ఊపు ఇచ్చిందని కేటీఆర్ అన్నారు. ఈ మేరకు అప్పటి పరిస్థితులను గుర్తుచేస్తూ ఆనాడు కరీంనగర్‌లో తీసిన వీడియోను సోషల్ మీడియాలో పంచుకున్నారు.

పేజి 2లో



# సంపాదకీయం

## గవర్నర్ల వ్యవస్థపై గందరగోళం..!



'ప్రతి రాష్ట్రానికీ గవర్నర్‌తో కూడిన శాసన వ్యవస్థ ఉండవలెను..' అని రాజ్యాంగ అధికరణ 168 ప్రారంభమవుతుంది. ఆ శాసన వ్యవస్థలో శాసనసభ, శాసన మండలి ఉండవచ్చు లేదా ఒకే శాసనసభ ఉండవచ్చు. అసలు రాష్ట్ర శాసన వ్యవస్థలో గవర్నర్ ఉనికి అనవసరమనేది నా సునిశ్చిత అభిప్రాయం. ప్రజలు ఎన్నుకోని రాజ్యాంగ అధికారి ఎన్నికైన ప్రజాప్రతినిధులతో కూడిన శాసనసభలో ఎందుకు భాగంగా ఉండాలి? శాసనసభ లేదా ఉభయ సభల నుద్దేశించి ప్రసంగించడం తదితర లాంఛనప్రాయమైన విధులను రాష్ట్ర శాసనవ్యవస్థలో భాగంగా కాకుండానే నిర్వహించవచ్చు. శాసన వ్యవస్థ సంబంధిత తన విధులను ఇంగ్లాండ్ రాజు ఇలానే నిర్వర్తిస్తారు కదా.శాసన వ్యవస్థలో గవర్నర్ నిర్వర్తించే నిజమైన పాత్ర బిల్లులకు అనుమతి మంజూరు చేయడమే. ఒక బిల్లు చట్టంగా రూపొందే ప్రక్రియను పూర్తి చేయడంలో గవర్నర్ ఆమోదం పొందడమనేది చాలా ముఖ్యమైన విషయం. శాసన వ్యవస్థ రాజ్యాంగ పరిమితులను అతిక్రమించకుండా ఉండేందుకు బిల్లులకు అనుమతి నివ్వడం లేదా తిరస్కరించే అధికారాలను ఒక వ్యక్తికి అప్పగించడమనేది తప్పనిసరి.అధికరణ 216 ఇలా పేర్కొన్నది: 'శాసనసభ, శాసన మండలి ఉన్నచో ఉభయసభలచే ఆమోదింపబడిన బిల్లును గవర్నర్ సమ్మతి కొరకు పంపవలెను. గవర్నర్ సమ్మతించినచో తన సమ్మతిని, సమ్మతించక నిలుపు చేసినచో నిలుపుదలనూ, ఒకవేళ రాష్ట్రపతి సమ్మతికి నివేదించుచున్న యెడల ఆ విషయాన్ని గవర్నర్ ప్రకటించవలెను. సమ్మతిని నిలుపుచేసినచో ఆ బిల్లును శాసనసభకు పునర్విచారణ చేయమని కోరుతూ ఒక సందేశమును పంపవలెను'. ఈ అధికరణ ఇంకా ఇలా పేర్కొంది: 'గవర్నర్ సందేశానుసారం రాష్ట్ర శాసనసభ మరొకసారి చర్చను జరిపి గవర్నర్ సూచించిన మార్పులను అంగీకరిస్తే బిల్లులో వాటిని చేర్చి, గవర్నర్ సందేశాన్ని తిరస్కరించిన యెడల ఆ బిల్లును యథాతథంగా రాష్ట్ర శాసనసభ గవర్నర్‌కు తిరిగి బిల్లును పంపిన దానికి గవర్నర్ విధిగా సమ్మతిని ఇవ్వవలెను'. ఇది శాసన వ్యవస్థపై ఆరోగ్యకరమైన నియంత్రణ. అంతేగాని శాసననిర్మాణ ప్రక్రియలో ఉపద్రవాన్ని సృష్టించడానికి లైసెన్స్ ఎంతమాత్రం కాదు.అయితే గవర్నర్లు చేస్తున్నదేమిటి? ముఖ్యంగా ప్రతిపక్షాలు అధికారంలో ఉన్న రాష్ట్రాలలో గవర్నర్లు అధికరణ 200 కింద తమకు లభించిన అధికారాలను దుర్వినియోగం చేస్తున్నారు. శాసనసభ తన ఆమోదానికి పంపిన బిల్లులను తమ ఇష్టానుసారం నిలిపివేసేందుకు లైసెన్స్‌గా పరిగణిస్తున్నారు. ఈ భావనతోనే వారు పాకెట్ వీటోను ప్రయోగిస్తున్నారు. మరింత స్పష్టంగా చెప్పాలంటే జవాబుదారీతనం లేకుండా శాసనప్రక్రియను అడ్డుకుంటున్నారు. బిల్లులపై నిర్ణయం తీసుకోవడంలో జాప్యం చేస్తున్నారు. బిల్లులను ఆమోదించడం లేదు. అలా అని తిరస్కరించడం లేదు. శాసనసభ పునఃపరిశీలనకూ పంపడం లేదు. రాష్ట్రపతి పరిశీలనకు సత్వరమే నివేదించడం లేదు. పాకెట్ వీటో అనేది ఒక నికార్సయిన దురుద్దేశం. శాసనసభ ఆమోదించిన బిల్లు రూపేణా వ్యక్తమైన ప్రజా సంకల్పాన్ని అడ్డుకోవడమే పాకెట్ వీటో లక్ష్యంగా ఉన్నది. మరింత ముఖ్యమైన విషయమేమిటంటే పాకెట్ వీటోకు భారత రాజ్యాంగంలో అనుమతి లేదు.

ఒక బిల్లును గవర్నర్‌కు నివేదించినప్పుడు ఆయన దానిని ఆమోదించాలి లేదా తిరస్కరించాలి లేదా సాధ్యమైనంత త్వరగా శాసనసభ పునఃపరిశీలనకు పంపాలి లేదా రాష్ట్రపతి పరిశీలనకు నివేదించాలని సుప్రీం కోర్టు ద్విసభ్య ధర్మాసనం స్పష్టం చేసింది. 'పాకెట్ వీటో' రాజ్యాంగ విరుద్ధమని ఆ ధర్మాసనం స్పష్టం చేసింది. ఈ నిర్ణయాలను ఐదుగురు న్యాయమూర్తుల ధర్మాసనం ఆమోదించింది. అయితే కొన్ని అంశాలపై ఈ రెండు ధర్మాసనాలూ విభేదించాయి. అయితే సామాన్య పౌరులు ఆందోళన చెందవలసినవి కావు. వాటిపై చర్చను న్యాయశాస్త్ర పండితులకు వదిలేద్దాం.

శాసనసభ తనకు నివేదించిన బిల్లులపై నిర్ణయం తీసుకునేందుకు గవర్నర్లకు నిర్దేశించిన కాలపరిమితి విషయమై సుప్రీంకోర్టు ధర్మాసనాల భిన్న దృక్కోణాలు సామాన్య పౌరులను కలవరపెడుతున్నాయి. ఇద్దరు సభ్యుల ధర్మాసనం కఠినమైన కాలపరిమితిని నిర్దేశించింది. ఆ గడువు తప్పనిసరి అని సూచించింది. విస్తృత ధర్మాసనం అందుకు అభ్యంతరం చెప్పింది. ఆ నిర్ణయాన్ని త్రోసిపుచ్చింది. 'రాజ్యాంగ అధికారులు తమ విధులను నిర్వర్తించడంలో సర్దుకుపోయే స్వభావాన్ని ప్రదర్శించాలని' సూచించింది. ఎటువంటి కాలపరిమితిని నిర్దేశించలేదు. ఇది రాజ్యాంగ చట్రంలో పొందుపరిచిన స్వాభావిక సరళత, విచక్షణను సూచిస్తుంది. సమాఖ్య ప్రజాస్వామ్య వ్యవస్థలో మారుతున్న విభిన్న సందర్భాలు, పరిస్థితులకు అనుగుణంగా శాసన నిర్మాణంలో సమతుల్యతను సాధించవలసిన అవసరమున్నదని ఐదుగురు సభ్యుల ధర్మాసనం స్పష్టం చేసింది. శాసన నిర్మాణంలో పాటించవలసిన ఈ సూత్రాలు సైద్ధాంతికంగా, రాజ్యాంగబద్ధంగా విమర్శాతీతమైనవి. అయితే డాక్టర్ అంబేద్కర్ హెచ్చరికను కూడా సుప్రీంకోర్టు పరిగణనలోకి తప్పక తీసుకోవాలి. భారత రాజ్యాంగ సభ ముగింపు సమావేశం (25 నవంబర్ 1949)లో అంబేద్కర్ ప్రసంగిస్తూ భారత ప్రజాస్వామ్య గమనం విషయమై కొన్ని సూచనాత్మక హెచ్చరికలు చేశారు: 'మన రాజ్యాంగ చట్టంలోని సుగుణాల గురించి నేను ప్రస్తావించను. ఎందుకంటే, రాజ్యాంగం ఎంత చక్కటిదయినప్పటికీ, దాన్ని పనిచేయించే పెద్దమనుషులు సరైనవారు కాకపోతే అది చెడ్డదే అవుతుంది. రాజ్యాంగం ఎంత చెడ్డదయినప్పటికీ దాన్ని పనిచేయించే పెద్ద మనుషులు మంచివారయితే, అది మంచిదే అవుతుంది. రాజ్యాంగ చట్ట స్వభావం మీదనే రాజ్యాంగం పని చేయడం ఆధారపడి లేదు. శాసనసభ, కార్యనిర్వాహక మండలి, న్యాయవ్యవస్థ లాంటి రాజ్యవ్యవస్థ విభాగాలను మాత్రమే రాజ్యాంగం అందించగలదు. ఆ రాజ్యవ్యవస్థ విభాగాలు పనిచేయటం ప్రజలు, వారి ఆకాంక్షలు, రాజకీయాల నిర్వహణా పరికరాలుగా వారు ఏర్పరచుకున్న రాజకీయ పక్షాలపై ఆధారపడి ఉంటుంది. భారత ప్రజలు, వారి పార్టీలు ఎలా ప్రవర్తిస్తాయో ఎవరు చెప్పగలరు? తమ ప్రయోజనాల సాధనకు వారు రాజ్యాంగ పద్ధతులు అనుసరిస్తారో, లేక వాటిని సాధించటానికి విప్లవ పద్ధతులను ఎంచుకుంటారో ఎవరికి తెలుసు?'

ఇప్పుడు గవర్నర్ పదవులలో ఉన్న 'పెద్ద మనుషులు' అందరూ సరైనవారు కాదని నిశ్చితంగా చెప్పవచ్చు. మరి వారు ఎలాంటివారు అన్న విషయమై ఒక నిర్ణయానికి రావడాన్ని పాఠకులకే వదిలివేస్తున్నాను. వారు ఏమి చేస్తున్నారు, ఏమి చేయడం లేదనేది భారత ప్రజలకు బాగా తెలుసు. ఒక శాసనసభ ఆమోదించిన బిల్లు చట్టం కాకుండా నెలల తరబడి నిలిపివేస్తున్న గవర్నర్లు చాలా మంది ఉన్నారు. ఫలితంగా రాజ్యాంగం పనిచేయడం లేదు. అది శిథిలమవుతోంది. ప్రజల సంకల్పం నెరవేరడం లేదు.

రాజ్యాంగ సమతౌల్యతను శాసన వ్యవస్థకు వ్యతిరేకంగా వినియోగించిన గవర్నర్ల ఉదంతాలు (ముఖ్యంగా ప్రతిపక్షాల పాలనలో ఉన్న జార?ండ్, కర్ణాటక, కేరళ, పంజాబ్, తమిళనాడు, పశ్చిమ బెంగాల్) సర్వోన్నత న్యాయస్థానం ఎదుట ఉన్నాయి. ఐదుగురు న్యాయమూర్తుల ధర్మాసనం ఆ సమతౌల్యతను సాధికారంగా, విశ్వసనీయంగా పునరుద్ధరించగలదని ఆశించడం జరిగింది. ఆ ధర్మాసనం తన విచారణలో ఉన్న సంబంధిత కేసుల పూర్వాపరాలను ప్రశస్తంగా విశ్లేషించింది. అయితే దాని తీర్పు సైద్ధాంతిక భావనలపై ఆధారపడి వాస్తవ పరిణామాలతో సంబంధంలేని ఫలితాలకు దారితీసేలా ఉన్నది. సుప్రీంకోర్టు ముందున్న వాస్తవాలే ఈ విషయాన్ని స్పష్టం చేస్తున్నాయి.

చట్టాలు యథార్థాలకు ప్రతిస్పందించాలి. న్యాయవ్యవస్థ స్వాతంత్ర్యానికి భంగం కలుగవచ్చని భావించినప్పుడు హైకోర్టు న్యాయమూర్తులను ఎంపిక చేసే అధికారాలు తనకే ఉండేలా రాజ్యాంగ అధికరణ 217కు సుప్రీంకోర్టు భాష్యం చెప్పింది. శాసనసభ ఆమోదించిన బిల్లులను సమ్మతించడం లేదా సమ్మతించకపోవడం లేదా నిలిపివేయడం లేదా రాష్ట్రపతి పరిశీలనకు పంపడంపై గవర్నర్ల అధికారాలకు సంబంధించిన అధికరణ 200 పాలనా వ్యవహారాలలో తీవ్ర సమస్యలకు దారితీస్తోంది. చట్టాల నిర్మాణంలో శాసనవ్యవస్థ సామర్థ్యమే ప్రజాస్వామ్యం, చట్టబద్ధ పాలన విశిష్టత. అయితే చట్టసభలు రూపొందించిన చట్టాలను నిర్హేతుకంగా, ఉద్దేశపూర్వకంగా అడ్డుకుంటున్న పరిస్థితులలో న్యాయ వివేకం సహాయాన్ని మాత్రమే కోరడం నిరర్థకమే అవుతుంది.

# శ్రీలంకను అతలాకుతలం చేసిన దిత్వా

మొదటి పేజీ తరువాయి

శ్రీలంక అధ్యక్షుడు అనుర కుమార దిసనాయకే దేశమమంతటా అత్యవసర పరిస్థితిని ప్రకటిస్తూ గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేశారు. శనివారం శ్రీలంకను దాటిన దిత్వా తుఫాను 123 మందికి పైగా ప్రాణాలను బలిగొందని, విధ్వంసం, మౌలిక సదుపాయాలకు నష్టం వాటిల్లిందని ఆ దేశ అధికారులు తెలిపారు. 'దిత్వా శ్రీలంక నుండి భారత తీరం వైపు వెళ్లింది. ఈ క్రమంలో భారీ వర్షం, అధిక వేగంతో కూడిన గాలులు వీశాయి. ఈ తుఫాన్ కారణంగా ఇప్పటికే అనేక ప్రాంతాలు తీవ్రంగా నష్టపోయాయి. ఎంతో మంది జీవనం అస్తవ్యస్తంగా మారింది' అని వాతావరణ

శాఖ డైరెక్టర్ జనరల్ అతుల కరుణనాయకే మీడియాతో తెలిపారు. ఇదే సమయంలో విపత్తు నిర్వహణ కేంద్రం శనివారం ఓ ప్రకటనలో పలు విషయాలను వెల్లడించింది. వారం రోజులుగా కురుస్తున్న వర్షాల కారణంగా అనేక ఇళ్లు ధ్వంసమయ్యాయనియని తెలిపింది. 43వేల మందికి పైగా ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించామని డీఎంసీ జనరల్ డైరెక్టర్ సంపత్ తెలిపారు. పోలీసులు, అధికారులు, రెస్క్యూ సిబ్బంది సహాయక చర్యలు కొనసాగుతున్నా యన్నారు. లోతట్టు ప్రాంతాల్లో పరిస్థితి మరీ దయనీయంగా ఉందన్నారు. వందలమందిని తాత్కాలిక పునరావాసాలకు తరలించామని డీఎంసీ జనరల్ డైరెక్టర్ వెల్లడించారు.

# ప్రగల్భాలు పలికి పిల్లల వెనక దాక్కున్నారా?:

మొదటి పేజీ తరువాయి

అయితే, ఈ చర్చలో పాల్గొనకుండా భారత్ అధికారులు చివరి నిమిషంలో వెనుదిరిగారంటూ యూకేలోని పాక్ రాయబార కార్యాలయం తప్పుడు ప్రచారానికి తెరలేపింది. 'పాక్ బృందం ఇప్పటికే లండన్‌లో సిద్ధంగా ఉంది. ఆక్స్‌ఫర్డ్ చర్చల్లో పాల్గొనాల్సి ఉంది. అయితే, ఇందులో పాల్గొనకుండా భారత్ బృందం వైదొలగాలని నిర్ణయించుకుందని యూనియన్ నిర్వాహకులు తెలిపారు. అందుకు గల కారణాలు మాత్రం తెలపలేదు' అని ఎక్స్‌లో రాసుకొచ్చింది.

### దేశ ప్రగతికి గీతాసారం మూలం

పాక్ అబద్ధపు ప్రచారాన్ని భారత్‌కు చెందిన సీనియర్ న్యాయవాది సాయి దీపక్ (%ఖుఆ ఐవవజుఖుఎ%) తిప్పికొట్టారు. పాక్ తన తప్పుడు ప్రచారాలను ఇంకా కొనసాగిస్తూనే ఉందని ఎద్దేవా చేశారు. సుబ్రమణియన్, నరవాణే కొన్ని కారణాల వల్ల చర్చకు హాజరుకాలేకపోతున్నందున, వీరికి ప్రత్యామ్నాయాలు చూపాలని యూనియన్ అధికారులు తనను కోరారని దీపక్ చెప్పారు. ఈ క్రమంలో తాను యూకేకు వెళ్లి మరో బృందాన్ని ఏర్పాటుచేసుకొని చర్చకు సిద్ధమయినట్లు తెలిపారు. అయితే.. చర్చకు కొన్ని గంటల ముందు యూనియన్ అధికారులు తనకు కాల్ చేసి.. పాక్ తరఫున హాజరవ్వాల్సిన బృందం యూకేకు రాలేదని వెల్లడించారన్నారు. దీంతో చర్చ ఆగిపోవడం తనకు ఆగ్రహం తెప్పించిందన్నారు. పాక్ బృందం కూడా యూకేలోనే ఉందని, భారత్‌తో చర్చల్లో పాల్గొనేందుకు భయపడి వెనుదిరిగినట్లుగా కనిపిస్తుందని విమర్శించారు. తమను ఎదుర్కోలేక పిల్లల వెనక దాక్కుందని ఎద్దేవా చేశారు. దాయాది బృందం ఇంకా ఆక్స్‌ఫర్డ్‌లోనే ఉంటే.. తమతో చర్చకు రావాలని ఆయన సవాల్ విసిరారు. దీపక్ పోస్టులతో పాక్ ప్రకటనలు తప్పు అని మరోసారి స్పష్టమైంది.

# కె.శ్రీనివాస్.. కోరుకొండ నుంచి వైస్ అడ్మిరల్ స్థాయికి!

మొదటి పేజీ తరువాయి

వైస్ అడ్మిరల్ కుదరవల్లి శ్రీనివాస్ ఇటీవలే విశాఖపట్నం నేవల్ ప్రాజెక్టు డైరెక్టర్ జనరల్‌గా బాధ్యతలు చేపట్టిన విషయం తెలిసిందే. నౌకాదళంలో అత్యంత కీలక స్థానంలో ఉన్న ఆయన కోరుకొండ సైనిక్ స్కూల్ పూర్వ విద్యార్థి. సాంకేతిక నైపుణ్యాలతోపాటు అంకితభావం, నాయకత్వ లక్షణాలు ఆయన్ను ఉన్నత స్థాయికి తీసుకెళ్లాయి. నౌకాదళంలో అనేక కీలక హోదాల్లో సేవలందిస్తోన్న ఆయన తెలుగు ప్రజలకు గర్వకారణంగా నిలుస్తున్నారు.

### సైనిక్ స్కూల్‌లో మొదలై..

కృష్ణా జిల్లాలోని నిమ్మకూరులో 1968లో శ్రీనివాస్ జన్మించారు. చిన్నతనంలో అతడి ప్రతిభను గుర్తించిన తల్లిదండ్రులు పూర్ణానంద దాస్, తల్లి రత్నకుమారి.. 1979లో కోరుకొండ సైనిక్ పాఠశాలలో ఆరో తరగతిలో చేర్పించారు. ఎనిమిదో తరగతిలో ఉన్నప్పుడే ఉత్తరకాశీలోని నెహ్రూ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మౌంటెనీరింగ్ (%చీ×వీ%)లో బేసిక్ మౌంటెనీరింగ్ కోర్సును విజయవంతంగా పూర్తిచేశారు. 1985లో స్కూల్ కెప్టెన్ అయిన శ్రీనివాస్.. ఆ మరుసటి ఏడాది ప్రతిష్ఠాత్మక నేషనల్ డిఫెన్స్ అకాడెమీ ఖడ్‌క్వాస్లాలో క్యాడెట్‌గా చేరారు. లోనావాలాలోని ఐఎన్ఎస్ శివాజీలో ఉన్న నౌకాదళ కాలేజీ నుంచి మెరైన్ ఇంజినీరింగ్‌లో బీ.టెక్ పూర్తిచేశారు.

### సుదీర్ఘ అనుభవం..

ఐఎన్ఎస్ విరాట్‌తోపాటు ఆఫ్‌షోర్‌లో అనేక సంవత్సరాల పాటు వివిధ హోదాల్లో శ్రీనివాస్ సేవలందించారు. వైమానిక వాహక నౌక, ప్రొపల్షన్ సిస్టమ్‌లలో ఆయనకు విశేష అనుభవం ఉంది. ఈ క్రమంలోనే ప్రతిష్ఠాత్మక విక్రమాదిత్య ప్రాజెక్టు కోసం ఆయన్ను రష్యాకు పంపించారు. అంతేకాదు తాను ఇంజినీరింగ్ చదివిన ఏఎన్ఎస్ శివాజీ కమాండ్ బాధ్యతలు స్వీకరించి అరుదైన ఘనతను సొంతం చేసుకున్నారు. అత్యుత్తమ పనితీరు, నౌకాదళంలో ఆయన సేవలకు గుర్తింపుగా 2022లో రియర్ అడ్మిరల్ ర్యాంక్ పొందారు.

### రెండో వ్యక్తిగా..

విశాఖపట్నం నేవల్ డాక్‌యార్డ్ అడ్మిరల్ సూపరింటెండెంట్‌గా 2024లో బాధ్యతలు స్వీకరించిన శ్రీనివాస్.. ఇటీవలే వైస్ అడ్మిరల్‌గా పదోన్నతి పొందారు. 63 ఏళ్ల కోరుకొండ సైనిక్ స్కూల్ చరిత్రలో ఈ పాఠశాల నుంచి వైస్ అడ్మిరల్ స్థాయికి చేరుకున్న మొదటి వ్యక్తి ఎంఎస్ పవార్ కాగా.. రెండో వ్యక్తిగా కె. శ్రీనివాస్ నిలిచారు. ఈ పాఠశాల నుంచి తెలుగు రాష్ట్రాలకు చెందిన ఎంతో మంది త్రివిధ దళాల్లో కీలక హోదాలకు చేరుకున్నారు.

# రాష్ట్రంలో 3 ప్రాంతాల అభివృద్ధికి ప్రత్యేక జోన్ల ఏర్పాటు

మొదటి పేజీ తరువాయి

"క్యాపిటల్ గెయిన్స్ మినహాయింపు గురించి కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌కు వివరించాం. ఈ అంశంపై కేంద్రం చర్చించి నిర్ణయం తీసుకుంటుంది. రాష్ట్ర పరిధిలో ఉన్న సమస్యలను దశలవారీగా పరిష్కరిస్తాం. రాజధాని రైతుల నుంచి ఎవరైనా సిబ్బంది డబ్బులడిగితే తీవ్ర పరిణామాలుంటాయి. భూ త్యాగాలు చేసిన రైతుల సమస్యలు పరిష్కరించాలి. ఈ విషయంలో తొలుత కొంత గ్యాప్ ఉంది. నాతో సమావేశమైన అనంతరం రైతులకు అన్నింటిపైనా స్పష్టత వచ్చింది. రాజధాని రైతులు కూడా ఆనందంగా ఉన్నారు. రెండో దశ భూ సమీకరణ ఉపయోగాలను వారికి వివరించా.

అమరావతి ఓ మున్సిపాలిటీగా మిగిలిపోకూడదు. ఇది మహానగరంగా మారితే వచ్చే ఫలితాలను రైతులు అర్థం చేసుకున్నారు. త్రిసభ్య కమిటీ నిరంతరం రైతులతో సంప్రదింపులు జరుపుతోంది. రాజధాని అభివృద్ధి ఇక అన్‌స్టాపబుల్. రాజధాని పరిసర ప్రాంతాల్లో లేఅవుట్ల సమస్యను త్వరలోనే పరిష్కరిస్తాం. గోదావరి పుష్కరాల నాటికి పోలవరం పూర్తి చేసే దిశగా కృషి చేస్తున్నాం. రాష్ట్రంలో అవినీతి నిర్మూలనకు ప్రత్యేక దృష్టి పెట్టాం. త్వరలోనే కార్యాచరణ రూపొందిస్తాం" అని సీఎం చంద్రబాబు తెలిపారు.

# 16 ఏండ్ల క్రితం ఉద్యమాన్ని మలుపుతిప్పిన దీక్ష

మొదటి పేజీ తరువాయి

అలాగే దీక్షా దివస్ సందర్భంగా తెలంగాణ ఉద్యమం నాటి రోజులను బీఆర్ఎస్ నేత హరీశ్‌రావు గుర్తుచేసుకున్నారు. 'తెలంగాణ వచ్చుడో.. కేసీఆర్ సచ్చుడో' నినాదంతో 2009 నవంబర్ 29న ప్రారంభించిన ఆమరణ దీక్ష, ఉద్యమ గతిని మలుపు తిప్పిందని.. సరికొత్త చరిత్రకు నాంది పలికిందని.. తెలంగాణ ఏర్పాటుకు బాటలు వేసిందని తెలిపారు. 'రానే రాదు, కానే కాదు' అన్న ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటును సబ్బండ వర్గాలను ఏకం చేసి సుసాధ్యం చేసి చూపిన ఘన చరిత కేసీఆర్‌ది అని కొనియాడారు. నాలుగు కోట్ల ప్రజల ఆకాంక్ష సాధనకు అలుపెరగని పోరాటం చేసిన చరిత్ర కేసీఆర్‌ది అని అన్నారు.పదవులే కాదు, తెలంగాణ కోసం ప్రాణాలు సైతం త్యాగం చేసేందుకు సిద్ధపడ్డ ధీరత్వం కేసీఆర్‌ది అని హరీశ్‌రావు అన్నారు. తెలంగాణ అజరామర చరిత్రకు వీరోచిత సంతకం కేసీఆర్ అని వ్యాఖ్యానించారు. నాలుగు కోట్ల ప్రజల్లో మార్మోగే 'జై తెలంగాణ' అనే రణ నినాదం కేసీఆర్ అని అన్నారు. నవంబర్ 29న కేసీఆర్ దీక్ష లేకుండా డిసెంబర్ 9 ప్రకటన లేదు. డిసెంబర్ 9 ప్రకటన లేకుండా తెలంగాణ రాష్ట్రమే లేదని స్పష్టం చేశారు.దశాబ్దాల పోరాటంతోనే తెలంగాణ సిద్ధించింది తప్ప పాలకుల దయాదాక్షిణ్యాలతో కాదన్నది అక్షర సత్యమని హరీశ్‌రావు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు కారణమైన కేసీఆర్ దీక్షా కాలం ఉద్యమ జ్ఞాపకాలు నా గుండెలో పదిలంగా ఉన్నాయని.. జై తెలంగాణ అని నినదిస్తున్నాయి.. తెలంగాణ స్ఫూర్తిని నిత్యం రగిలిస్తున్నాయని అన్నారు.

# తిరుమల కల్తీనెయ్యి కేసు

**మరో 11మందిని నిందతులుగా చేర్చిన అధికారులు**

మొదటి పేజీ తరువాయి

తితిదే కల్తీ నెయ్యి కేసులో సీబీఐ నేతృత్వంలోని సిట్ విచారణ వేగవంతం చేసింది. కేసు నమోదు చేసిన సమయంలో 15 మందిని, ఆ తర్వాత 9 మందిని నిందితులుగా పేర్కొన్న సిట్.. తాజాగా మరో 11 మందిని నిందితులుగా చేరుస్తూ నెల్లూరు ఏసీబీ కోర్టులో మెమో దాఖలు చేసింది. వారిలో ఏడుగురు తితిదే ఉద్యోగులు ఉన్నారు. 2019-2024 మధ్య తితిదే కొనుగోలు విభాగంలో పని చేసిన జీఎంలు, సీనియర్, జూనియర్ అసిస్టెంట్లపై సిట్ కేసులు నమోదు చేసింది. గతంలో జీఎంలుగా పని చేసిన జగదీశ్వర్‌రెడ్డి, మురళీకృష్ణ, ఎస్వీ గోశాల పూర్వ డైరెక్టర్ హరినాథ్‌రెడ్డి ఇందులో ఉన్నారు. దీంతో ఈ కేసులో ఇప్పటివరకు పేర్కొన్న నిందితుల సంఖ్య 35కి చేరింది. వారిలో 10 మందిని అరెస్టు చేశారు.

# వచ్చే ఏడాది అక్టోబర్ నాటికి 400 కేవీ లైన్లు:

మొదటి పేజీ తరువాయి

జరీబు-మెట్ట భూములు, గ్రామ కంఠాలు, అసైన్డ్ లంక భూముల అంశంపై చర్చించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. 38 వేల మందికి ఇంతకుముందు హెల్త్ కార్డులు ఇచ్చామని, 10 వేల మంది ఇప్పటికే లబ్ధి పొందారని మంత్రి పెమ్మసాని తెలిపారు. గ్రామాల్లో తిరిగి ఒక నెలలోగా పింఛన్లు, హెల్త్ కార్డుల సమస్యలు పరిష్కరిస్తామని చెప్పారు. 400 కేవీ, 200 కేవీ లైన్ల ఏర్పాటుకు టెండర్లు పిలిచామన్నారు. 400 కేవీ లైన్లు వచ్చే ఏడాది అక్టోబర్ 8 నాటికి పూర్తవుతాయన్నారు. " ప్లాట్లకు సంబంధించి వీధి పోటు సమస్యపై రైతులు ఇబ్బంది పడుతున్నారు. అలా లేకుండా చూడాలని సమావేశంలో నిర్ణయించాం. భూ సమీకరణకు రాని గ్రామాల్లో సేకరణ దిశగా ముందుకెళ్తున్నాం. కోర్టులో కేసులు వేసిన వారితో మంత్రి నారాయణ మాట్లాడారు. కొందరు రైతులు కేసులు వెనక్కి తీసుకున్నారు.

ప్లాట్ల కేటాయింపు విషయంలో కొందరికి సమస్యలు వచ్చాయి. కేసులు పరిష్కారమయ్యే వరకు రైతులు ఓపిక పట్టాలి. రైతుల హెల్త్ కార్డుల్లో మార్పులు, చేర్పులు అవకాశం కల్పిస్తాం. నెల రోజుల్లో హెల్త్ కార్డుల సమస్యలు పరిష్కరించాలని నిర్ణయించాం. వెంకటపాలెంలో హైటెన్షన్ లైన్ల భూ సేకరణ సమస్య ఉంది. పూలింగ్ కంటే ముందే తీసుకున్న భూమిని ఇప్పుడు పూలింగ్‌లో కలపాలని రైతులు కోరుతున్నారు. దీనిపై సాధ్యాసాధ్యాలు పరిశీలిస్తున్నాం. గ్రామ కంఠాలు, జరీబు భూముల సమస్యపై క్షేత్ర స్థాయిలో సర్వే చేస్తాం. నిబంధనలు ఉల్లంఘించి గ్రామకంఠాలు పొందిన వారి నుంచి భూములు వెనక్కి తీసుకుంటాం. కలెక్టర్, ఉన్నతాధికారులు దీనిపై కార్యాచరణ రూపొందించారు. లంక భూములు, అసైన్డ్ భూముల రిజిస్ట్రేషన్ ప్రక్రియ ప్రారంభించాంశ" అని పెమ్మసాని తెలిపారు.

రాజధానిలో రైతుల సమస్యలపై ఎప్పటికప్పుడు చర్చిస్తున్నట్లు మంత్రి నారాయణ తెలిపారు. సమస్యలు తమ దృష్టికి రాగానే అధికారులకు ఆదేశాలిస్తున్నట్లు చెప్పారు. గ్రామకంఠాల్లో అన్యాయం జరిగినట్లు కొందరు చెబుతున్నారని.. ఆ సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా అసైన్డ్ భూములపై అధ్యయనానికి రెవెన్యూ మంత్రి ఆధ్వర్యంలో ఒక కమిటీ వేసినట్లు చెప్పిన ఆయన.. తాను కూడా అందులో సభ్యుడిగా ఉన్నట్లు తెలిపారు. రాజధాని గ్రామాల్లో రోడ్ల కోసం ఇళ్లు, స్థలాలు తొలగిస్తే యజమానులకు సీఆర్‌డీఏ తరఫున టీడీఆర్ బాండ్లు జారీ చేస్తామన్నారు

# ఎనర్జీ ఉంటేనే పెట్టుబడులు



మొదటి పేజీ తరువాయి

అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు.. 2014 నుంచి విద్యుత్తు 14.2 డిమాండ్ గ్రోత్ ఉందన్నారు.. 2020- 2021 నుంచి 5.44 గ్రోత్, 2024- 25లో 9.8 శాతం గ్రోత్ కనిపించిందని వెల్లడించారు. 2025 నుంచి 34, 35 వరకు తెలంగాణలో 6.4 గ్రోత్ ఉండే అవకాశం ఉందని స్పష్టం చేశారు. మూసి ప్రక్షాళన.. ఫ్యూచర్ సిటీ.. పెట్టుబడుల ఒప్పందం.. పరిశ్రమలు.. డేటా సెంటర్లతో హైదరాబాద్ గ్లోబల్ హబ్‌గా మారబోతోందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు. 8.50 గ్రోత్ ఉండబోతుంది.. 2047 కి లక్ష 39 వేల మెగావాట్ల విద్యుత్ అవసరం.. తెలంగాణలో

2026 ఏప్రిల్ నాటికి 24769 మెగావాట్ల విద్యుత్ అందుబాటులో ఉంది.. వాడే విద్యుత్తులో 50 శాతం గ్రీన్ ఎనర్జీ వాడాలి.. ఎనర్జీ స్టోరేజ్ ప్లాన్ గతంలో లేదు.. పదేళ్ల క్రితం ప్లాన్ చేసుకుని ఉంటే బాగుండేది.. అవసరాలకు అనుగుణంగా ఎనర్జీ స్టోరేజ్ ప్లానింగ్ లేదు.. గ్రీన్ పవర్ ఎనర్జీ స్టోరేజ్‌కి తెలంగాణ అనుకూలం.. పదేళ్లుగా ఇలాంటి ప్రయత్నాలు చేయలేదు.. కానీ ఏపీ మొదలుపెట్టింది.. తెలంగాణలో మాత్రం ఆ ప్రయత్నమే లేదు.. థర్మల్ పవర్ కంటే.. గ్రీన్ ఎనర్జీ వస్తుంది.. కానీ తెలంగాణ అందుకోలేక పోయింది. మేము అధికారంలోకి వచ్చిన తర్వాత.. డిలైట్ లాంటి వాళ్ళను నివేదిక ఇవ్వండి అని అడిగాం.. ఒక్కరోజు బ్లాక్ ఔట్ అయితే 1500 నుండి 2000 కోట్లు నష్టపోతం.. అని వెల్లడించారు.

# రైతన్న మీకోసం లో మనోజ్ రెడ్డి



**తెలుగు -వెలుగు,తూ.గో.జిల్లా ప్రతినిధి(అనపర్తి/పెదపూడి) :**
ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఐదు సూత్రాలను పాటిస్తే రైతులందరికీ మంచి భవిష్యత్తు ఉంటుందని అంతేకాక వారి ఆదాయం బాగుంటుందని యువనేత నల్లమిల్లి మనోజ్ రెడ్డి అన్నారు. శనివారం పెదపూడి లో రైతన్న మీకోసం లో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం రైతులకు అందించే అన్ని సౌకర్యాలను స్వయంగా రైతుల ఇంటికి వెళ్లి మనోజ్ రెడ్డి వివరించి కరపత్రాలు అందించారు. ఈ సందర్భంగా మనోజ్ రెడ్డి మాట్లాడుతూ ఆరోగ్యవంతమైన ఆంధ్రప్రదేశ్ ఏర్పాటుకు రైతులందరూ పాటుపడాలని కోరారు. ఈ కార్యక్రమంలో అనపర్తి ఏఎంసీ చైర్మన్ జుత్తుగ సూర్యకుమారి, పలువురు ఎన్డీఏ నేతలు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయురాలు ఉద్యోగ విరమణ అభినంద సభ



**తెలుగు వెలుగు నవంబర్ 29**
ఈరోజు షాబాద్ మండలంలో బాలికల ఉన్నత పాఠశాల షాబాద్ లో ఆంగ్ల ఉపాధ్యాయురాలు శ్రీ లక్ష్మీ మేడం ఉద్యోగ విరమణ అభినందన సభలో పాల్గొని అభినందనలు తెలిపిన రంగారెడ్డి జిల్లా శాఖ అధ్యక్షులు సామ మహేందర్ రెడ్డి ,ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... శ్రీ లక్ష్మీ మేడం తన 25 సంవత్సరాలు సర్వీసులో ప్రభుత్వ బడులలో చదువుకునే పేద విద్యార్థుల ఔన్నత్యం కొరకు పాటుపడి,వారికి చక్కటి విద్యను అందిస్తూ, ముఖ్యంగా ఆంగ్ల సబ్జెక్టును గ్రామీణ ప్రాంతాలలోనీ విద్యార్థులకు సులభంగా అర్థమయ్యే విధంగా బోధించి భావి భారత పౌరులుగా తీర్చిదిద్దినారు. మేడం దగ్గర చదువుకున్న విద్యార్థులు నేడు అనేక రంగాల్లో ఉన్నత స్థానాలలో ఉద్యోగాలలో స్థిరపడడం జరిగిందన్నారు, శ్రీలక్ష్మి మేడం గారి సేవలు మరువలేనివని,చాల అమోఘమైనవని వారి సేవలను కొనియాడుతూ, పదవి విరమణ అనంతర జీవితం సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షిస్తూ వారికి ఉద్యోగ విరమణ శుభాకాంక్షలు తెలిపి సన్మానించడం జరిగింది.ఈ కార్యక్రమంలో మండల శాఖ అధ్యక్షులు డేవిడ్ రెడ్డి ,ప్రధాన కార్యదర్శి కృష్ణ ,మరియు కాజ పాష ,యాదయ్య ,మర్పల్లి అశోక్ ,కృష్ణ , సింహాద్రి నాయుడు,గోవింద్ మాధవ రెడ్డి పాల్గొనడం జరిగింది.

# నేడు అల్లాపూర్ డివిజన్ గాయత్రీ నగర్ లో సమస్యల పరిష్కారానికై బండి రమేష్ పాదయాత్ర...

**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి**
కూకట్ పల్లి నియోజకవర్గంలో టి పి సి సి ఉపాధ్యక్షులు కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ ఆదివారం ఉదయం 6:30 గంటలకు పాదయాత్ర చేయనున్నట్లు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు తెలియజేశారు. ప్రజా సంక్షేమ ధ్యేయంగా పనిచేస్తూ ప్రజాపాలనలో ప్రజలను బాగా స్వాములను చేస్తూ సంక్షేమ పథకాలు చేరవేస్తూ ముందుకు సాగుతున్న కాంగ్రెస్ పాలనను మరింత పటిష్టం చేసేందుకు అల్లాపూర్ డివిజన్ లోని గాయత్రీ



నగర్ లో స్థానిక వివిధ సమస్యల పై పాదయాత్ర కార్యక్రమంలో పాల్గొంటారు అన్నారు. ఈ కార్యక్రమంలో కూకట్ పల్లి నియోజకవర్గంలోని కాంగ్రెస్ సీనియర్ నాయకులు, బ్లాక్ అద్యక్షులు, మార్కెట్ కమిటీ మెంబర్స్, మరియు టెంపుల్ కమిటీ మెంబర్స్ ,బ్లాక్ మహిళా అధ్యక్షురాలు, డివిజన్ అధ్యక్షులు, డివిజన్ మహిళా అధ్యక్షురాలు , యూత్ కాంగ్రెస్, ఎన్ఎస్ యుఐ నాయకులు, మైనారిటీ నాయకులు, ఎస్సీ సెల్ నాయకులు, బీసీ సెల్ నాయకులు సేవ్ దళ్ నాయకులు అన్ని విభాగాల కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు,అభిమానులు, శ్రేయోభిలాషులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా విజ్ఞప్తి చేశారు.

# లక్కీ డ్రాలో కారు గెలుపొందిన పాత్రికేయుడు వి6 లక్ష్మణ్ ప్రసాద్...

## - నూతన కారును డ్రైవ్ చేసి ప్రారంభించిన వడ్డేపల్లి రాజేశ్వరరావు...

**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి**
కూకట్పల్లి ప్రాంతానికి చెందిన వి6 లో పనిచేస్తున్న సీనియర్ పాత్రికేయులు లక్ష్మణ్ ప్రసాద్ కు ఇటీవల లక్కీ డ్రా ద్వారా నూతనంగా కారును గెలుపొందారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు గారిని మర్యాదపూర్వకంగా ఆయన కార్యాలయంలో లక్ష్మణ్ ప్రసాద్ కలిశారు. ఈ సందర్భంగా తన వాహనాన్ని డ్రైవింగ్ చేయాలని కోరగా వడ్డేపల్లి రాజేశ్వరరావు గారు కారును నడిపించి ప్రారంభించారు. ఈ సందర్భంగా లక్ష్మణ్ ప్రసాద్ మాట్లాడుతూ నిత్యం నియోజకవర్గ ప్రజల మధ్య ఉండే నాయకులు, నాకు అత్యంత ఇష్టమైన బిజెపి నేత వడ్డేపల్లి రాజేశ్వరరావు గారి చేతుల మీదుగా వాహనాన్ని నడిపి ప్రారంభించుకోవడం నాకు ఆనందంగా ఉందని హర్షం వ్యక్తం చేశారు.

# బిఆర్ఎస్వి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యశ్వంత్ కుమార్ ఆధ్వర్యంలో జె ఎన్ టి యు సి వద్ద దీక్ష దివాస్...

**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి**
తెలంగాణ వచ్చుడో.. కేసీఆర్ సచ్చుడో' నినాదంతో 2009 నవంబర్ 29న ప్రారంభించిన ఆమరణ దీక్ష, ఉద్యమ గతిని మలుపు తిప్పింది. సరికొత్త చరిత్రకు నాంది పలికింది. తెలంగాణ ఏర్పాటుకు బాటలు వేసింది.'రానే రాదు, కానే కాదు' అన్న ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటును సబ్బండ వర్గాలను ఏకం చేసి సుసాధ్యం చేసి చూపిన ఘన చరిత కేసిఆర్ ది
నాలుగు కోట్ల ప్రజల ఆకాంక్ష సాధనకు అలుపెరగని పోరాటం చేసిన చరిత్ర కేసీఆర్ ది పదవులే కాదు, తెలంగాణ కోసం ప్రాణాలు సైతం త్యాగం చేసేందుకు సిద్ధపడ్డ ధీరత్వం కేసీఆర్ ది తెలంగాణ అజరామర చరిత్రకు వీరోచిత సంతకం కేసీఆర్. నాలుగు కోట్ల ప్రజల్లో మార్మోగే 'జై తెలంగాణ' అనే రణ నినాదం కేసీఆర్




నవంబర్ 29న కేసీఆర్ దీక్ష లేకుండా డిసెంబర్ 9 ప్రకటన లేదు. డిసెంబర్ 9 ప్రకటన లేకుండా తెలంగాణ రాష్ట్రం లేదు. దశాబ్దాల పోరాటంతోనే తెలంగాణ సిద్ధించింది తప్ప పాలకుల దయాదాక్షిణ్యాలతో కాదన్నది అక్షర సత్యం.తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు కారణమైన కెసిఆర్ దీక్షా కాలం ఉద్యమ జ్ఞాపకాలు నా గుండెలో పదిలంగా ఉన్నాయి. దీక్షా దివాస్ సందర్భంగా శివానంద హాస్పిటల్ లో పండ్ల పంపిణీ చేయడం జరిగింది. రాష్ట్ర అధ్యక్షుడు గెల్లు శ్రీనివాస్ యాదవ్ ఆదేశాల మేరకు కూకట్పల్లిలో ఉన్న జోహార్ లాల్ నెహ్రూ టెక్నోలజికల్ యూనివర్సిటీ జేఎన్టీయూహెచ్ విశ్వవిద్యాలయంలో దీక్ష దివాస్ కార్యక్రమం చేపట్టడం జరిగింది. దీనికి టి ఎస్ టి ఎస్ మాజీ చైర్మన్ పార్టీ మీద జగన్మోహన్ రావు దీక్షకు సంఘీభావం తెలపడం జరిగింది. ఈ కార్యక్రమానికి విచ్చేసిన ముఖ్య నాయకులు కళ్యాణ్ అక్షయ్ చైతన్య యాదవ్ మహేష్ సంతోష్ యాదవ్ దుర్గా అజయ్ శ్రవణ్ రమేష్ సూర్య తదితరులు పాల్గొన్నారు.

# డిసెంబర్ 1న ముదిరాజ్ మహాసభ తలపెట్టిన నిరసన కార్యక్రమం వాయిదా

**- ఎన్నికల నేపథ్యంలో వాయిదా వేసిన కాసాని వీరేష్ ముదిరాజ్**
**- మండలాల వారిగా అమరుడు పోలీస్ కిష్టయ్య వర్ధంతి సభలు నిర్వహించాలని పిలుపు.**

**కుత్బుల్లాపూర్ నవంబర్ 29 (తెలుగు వెలుగు)**
డిసెంబర్ 1న బీసీ"ఏ" సాధన కోసం ఇచ్చిన పిలుపును అఖిల భారత కోలీ సమాజ్ జాతీయ ప్రధాన కార్యదర్శి కాసాని వీరేష్ ముదిరాజ్ వాయిదా వేశారు.
ఈ మేరకు ఆయన శనివారం హైదరాబాదులోని ఓ ప్రయివేట్ హెూటల్లో నిర్వహించిన సమన్వయ కమిటీ సమావేశంలో ఈ వాయిదా విషయాన్ని ప్రకటించారు.
పంచాయితీ ఎన్నికలను నిర్వహించాలని ప్రభుత్వం భావించడం ఎన్నికల కమిషన్ ఎన్నికల తేదీని ఖరారు చేయడం రాష్ట్రంలో పరిస్థితులు ఒక్కసారిగా మారిపోయాయి.
నిరసన కార్యక్రమాలకు అడ్డంకులు కూడా



తలెత్తాయి.అందుచేత డిసెంబర్ 1న ఆదిలాబాద్ నుంచి అలంపూర్ వరకు హైవే దిగ్బంధం నిరసన కార్యక్రమాలను వాయిదా వేస్తున్నట్లు వీరేష్ ప్రకటించారు.ఈ సందర్భంగా వీరేష్ మాట్లాడుతూ ... నేను ఇచ్చిన పిలుపు మేరకు రాష్ట్ర వ్యాప్తంగా ముదిరాజ్ సోదరులు కార్యక్రమం నిర్వహించడానికి సన్నద్ధమయ్యారని అయినప్పటికీ మనలోని మన సోదరులు, బంధుమిత్రులు, ముదిరాజ్ నాయకులు ఎంతోమంది ఈ ఎన్నికల్లో పోటీ చేయాలని సంకల్పించారు.
వారి విజయం మనందరి బాధ్యత అని మన సంఘటిత మద్దతు వారికి అత్యంత కీలకం అన్నారు. ఈ నేపథ్యంలో వారి అభ్యర్థన, సూచన మేరకు డిసెంబర్ 1న జరగాల్సిన హైవే దిగ్బంధం, ఇతర నిరసన కార్యక్రమాలను తాత్కాలికంగా వాయిదా వేయాలని నిర్ణయం తీసుకున్నట్లు పేర్కొన్నారు.
ఎన్నికల నియమావళి పూర్తయిన వెంటనే సమావేశం నిర్వహించి,భవిష్యత్తులో మనం చేపట్టబోయే కార్యక్రమాల తేదీలను, తీరుతెన్నులను, మన పోరాటం తదుపరి దశ దిశ ఇవన్నీ సమష్టిగా చర్చించి నిర్ణయించుకుందామని పేర్కొన్నారు.

# డిఏవి పబ్లిక్ స్కూల్లో ప్రకృతిలోని నవరసాలు థీమ్‌తో వార్షికోత్సవ వేడుకలు...

**- ముఖ్యఅతిథిగా పాల్గొని కార్యక్రమాన్ని ప్రారంభించిన వడ్డేపల్లి రాజేశ్వరరావు...**






**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి**
కూకట్ పల్లి లోని డి ఏ వి పబ్లిక్ స్కూల్ లో ప్రకృతిలోని నవరసాలు అనే థీమ్‌తో వార్షికోత్సవ కార్యక్రమం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కూకట్ పల్లి మాజీ ఎమ్మెల్యే జయప్రకాష్ నారాయణతో పాటు బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు.కార్యక్రమంలో విద్యార్థులు గణేశ వందనతో ప్రారంభించి నవరసాల ఆధారంగా డ్యాన్స్, సంగీతం, సాంస్కృతిక ప్రదర్శనలు అద్భుతంగా అందించారు. విద్యార్థుల ప్రతిభకు ప్రేక్షకులు హర్షధ్వానులతో స్వాగతం పలికారు.తరువాత ప్రిన్సిపాల్ జేకబ్ వార్షిక నివేదికను సమర్పించగా వడ్డేపల్లి రాజేశ్వరరావు మాట్లాడారు. డి ఏ వి విద్యార్థిని విద్యార్థుల ప్రదర్శనల్లో కనిపించిన క్రమశిక్షణ, సృజనాత్మకత అభినందనీయం అన్నారు. పిల్లలు భారత దేశ భవిష్యత్తని గుర్తుంచుకుని వారికి నైతికత, విలువలతో కూడిన విద్యను అందించడం మనందరి బాధ్యత అన్నారు. చివరగా "సే నో టు డ్రగ్స్" అంటూ మాదకద్రవ్యాలకు పిల్లలు చాల దూరంగా ఉండాలని వడ్డేపల్లి సూచించారు. పాఠశాలలో ప్రతిభ కనపరిచిన విద్యార్థులకు వారి చేతుల మీదుగా బహుమతులను ప్రదానం చేశారు. కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా విచ్చేసినందుకు రాజేశ్వరరావుని స్కూల్ యాజమాన్యం ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, తల్లిదండ్రులు, విద్యార్థులు భారీగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# "చంద్రశేఖర్ రెడ్డి"కి జన్మదిన శుభాకాంక్షల వెల్లువ

**తెలుగు-వెలుగు,తూ.గో.జిల్లా ప్రతినిధి(అనపర్తి):**





సేవే పరమావధిగా భావించి కష్టాల్లో ఉన్న ఎందరికో అనేక రూపాల్లో ప్రత్యక్షంగా,పరోక్షంగా సహాయం,సేవలందిస్తున్న కోస్తాంధ్ర రెడ్డి యువజన సంక్షేమ సంఘం అధ్యక్షులు తాడి చంద్రశేఖర్ రెడ్డి (శేఖర్)"రెడ్డి" సంఘాల స్థాపనకు విశేష కృషి చేశారు. తూర్పుగోదావరి జిల్లా రెడ్డి సంక్షేమ సంఘాన్ని స్థాపించడానికి అనునిత్యం శ్రమించిన రెడ్డి సైనికుడుగా నాటి నుంచి నేటి వరకు ప్రతి కార్యక్రమాన్ని భుజాన వేసుకుని ఆర్గనైజింగ్ సెక్రటరీ గా మొదలుకొని యువజన నాయకుడిగా అంతకు మించి సేవకుడిగా,సమాజ సేవకుడుగా అనేక సంస్థలు ద్వారా సేవలందించారని కోస్తాంధ్ర రెడ్డి సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి సత్తి వీర్రెడ్డి తెలిపారు.అంతేకాక అనేక సంస్థల ద్వారా అనేకమందికి అన్నదానం,వైద్యం,విద్యతో పాటు ఎంతో మంది పేదల దహన సంస్కారాలకు ఆర్థిక సహాయం అందించి మానవతా దృక్పథాన్ని చంద్రశేఖర్ రెడ్డి చాటుకున్నారని వీర్రెడ్డి అన్నారు.ఎన్నో సేవలందిస్తున్న చంద్రశేఖర్ రెడ్డి "బెస్ట్ సిటిజెన్" వంటి అవార్డు అందుకున్నారు.కాగా చంద్రశేఖర్ రెడ్డి జన్మదినోత్సవం సందర్భంగా కోస్తాంధ్ర రెడ్డి సంక్షేమ సంఘం గౌరవ అధ్యక్షులు పడాల సుబ్బారెడ్డి,అధ్యక్షులు కర్రి త్రినాథ్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి సత్తి వీర్రెడ్డి కోశాధికారి మల్లిడి సూరారెడ్డి, కోస్తాంధ్ర రెడ్డి సంక్షేమ సంఘం మహిళా అధ్యక్షురాలు నల్లమిల్లి కాంతం, యువజన సంఘ కార్యదర్శి గుడిమెట్ల కల్కిరెడ్డి, కొప్పవరం రెడ్డి సంఘం అధ్యక్షులు కర్రి విజయ భాస్కర్ రెడ్డి, ఇంకా పలు గ్రామాల రెడ్డి సంక్షేమ సంఘ అధ్యక్షులు,కార్యవర్గ సభ్యులు పలువురు ప్రముఖులు శుభాకాంక్షలు తెలిపిన వారిలో ఉన్నారు.

# దీక్ష దివాస్ వల్లే తెలంగాణ రాష్ట్రం ఏర్పడింది...కార్పొరేటర్ రోజా దేవి

**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి**




దీక్ష దివాస్ వల్లే తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందనీ వివేకానంద నగర్ డివిజన్ కార్పొరేటర్ కార్పొరేటర్ రోజా దేవి రంగారావు పేర్కొన్నారు. వివేకానంద నగర్ డివిజన్ శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని మాధవరం నగర్ కాలనీ డివిజన్ పార్టీ కార్యాలయంలో దీక్ష దివాస్ సందర్భంగా పార్టీ జెండాని స్థానిక నాయకులతో కలిసి ఆవిష్కరించారు. అనంతరం గండి మైసమ్మ చౌరస్తాలోని మేడ్చల్ - మల్కాజ్గిరి జిల్లా బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంకు కార్యకర్తలతో తరలి వెళ్లారు. ఈ సందర్భంగా రోజా దేవి మాట్లాడుతూ తెలంగాణ ప్రజలకి ఇవాళ శుభకరమైన రోజని తెలంగాణ రాష్ట్ర సాధన ఎన్నో ఏళ్లుగా కష్టపడిన రానీ తెలంగాణను మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ 2001లో పార్టీని స్థాపించి ప్రజల్ని ఏకంచేసి 29 నవంబర్ 2009 దీక్ష చేపట్టి తెలంగాణ వచ్చుడో కేసీఆర్ సచ్చుడో అనే నినాదం తోటి ప్రారంభించి పది రోజులు దీక్ష చేయడం వలన ఆరోజు ఉన్నటువంటి కేంద్ర ప్రభుత్వం తెలంగాణని గత్యంతరం లేని పరిస్థితిలో 9 డిసెంబర్ 2009 నాడు తెలంగాణ నీ ప్రకటించారన్నారు. అలాగే 2 జూన్ 2014 రోజున తెలంగాణను ఏర్పాటు చేసి ప్రజలకు విముక్తి కలిగించిన దాంట్లో కేసీఆర్ విజయం సాధించారని తెలంగాణ ప్రజలు మర్చిపోలేని రోజు అని పేర్కొన్నారు.
ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ సీనియర్ నాయకులు గొట్టుముక్కల పెద్ద భాస్కరరావు, మాచర్ల భద్రయ్య, వేముల ఆంజనేయులు, శ్రీనివాస్, సత్యనారాయణ, జగదీష్ గౌడ్, రామచందర్, రవీందర్ రావు, నరసింహారెడ్డి, మోహన్ రావు, మల్లయ్య, శేఖర్, బండప్ప, యాదగిరి, ప్రవీణ్, బాబు, విక్రమ్, చిన్న, సోమేష్ ,అరవింద్, రవి, మోహన్ చారి, శ్రీనివాస్, జై, కుమార్, వెంకటేశ్వరరావు, సంతోష్, నవీన్, హరి తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ తెలుగు జాతీయ దినపత్రిక
తెలుగు-వెలుగు
ప్రతిక్షణం ప్రజల పక్షం
ఆదివారం నవంబర్ 30 2025

# మందాడి ప్రభాకరరెడ్డి (1935 - 1997) ( సినీ కార్మిక పక్షపాతి ది దానశీలి )

విలక్షణ మనస్తత్వం...
మూర్తిభవించిన మానవత్వం....
సినీ కార్మిక పక్షపాతం...
వెరసి మందాడి ప్రభాకరరెడ్డి



## ▪ వివరాల్లోకి వెళ్తే....

ఉమ్మడి నల్లగొండ జిల్లా తుంగతుర్తి వాస్తవ్యుడు మందాడి లక్ష్మారెడ్డి, కౌసల్యాదేవి దంపతులకు రెండో సంతానంగా ప్రభాకరరెడ్డి అక్టోబర్ 8, 1935. జన్మించాడు.వీరిది భూస్వామ్య కుటుంబం. మందాడి లక్ష్మారెడ్డి గారు తుంగతుర్తి చుట్టుపక్కల 40 గ్రామాలకు దొర.. వీరికి ఐదుగురు అబ్బాయిలు, నలుగురు అమ్మాయిలు.

ఉమ్మడి నల్లగొండ జిల్లాలో రెండు తుంగతుర్తి గ్రామాలు ఉన్నాయి. ఒకటి సూర్యాపేట జిల్లా పరిధిలో ఉన్నది.. ఒకటి నల్లగొండ జిల్లా పరిధిలో ఉన్నది...ప్రభాకర్ రెడ్డి గారి స్వగ్రామమైన తుంగతుర్తి 1980లో తాలూకాల పునర్విభజనలో నకిరేకల్ తాలూకా పరిధిలోకి వచ్చింది. 1985లో మండల వ్యవస్థ ఏర్పాటులో కేతేపల్లి మండల ఫరిదిలోకి వెళ్ళింది.. ప్రస్తుతం నల్లగొండ జిల్లా పరిధిలో ఉన్న తుంగతుర్తి వీరి స్వగ్రామం

ప్రభాకరరెడ్డి ప్రాథమిక విద్యాభ్యాసం తుంగతుర్తిలోనే కొనసాగింది. తర్వాత హైదరాబాదు సిటీ కాలేజీలో ఇంటర్మీడియట్ పూర్తి చేసి, . 1955 ది1960 మధ్యకాలంలో ఉస్మానియా విశ్వవిద్యాలయంలో వైద్య విద్య పూర్తి చేశారు.

## ▪ రంగస్థల కళాకారుడుగా...

పాఠశాల స్థాయి నుండే ప్రభాకరరెడ్డికి విద్యార్థి రాజకీయాల మీద, రంగస్థల నటన మీద, బుర్రకథలు చెప్పడం మీద ఆసక్తి ఉండేది. అట్లా గుమ్మలూరి శాస్త్రి దర్శకత్వంలో రవీంద్రభారతిలో ఏర్పాటుచేసిన

చాణక్య చంద్రగుప్త నాటకంలో " సెల్యూకస్‌గా " నటన ప్రదర్శించి పలువురి ప్రశంసలు అందుకున్నాడు. తర్వాత ఇదే నాటకం వివిధ ప్రాంతాల్లో ప్రదర్శిస్తే అదే పాత్రలో నటించి అందరి మెప్పును సంపాదించుకున్నాడు.

## ▪ సినీరంగ ప్రవేశం

గుత్తా రామినీడు 1960లో దర్శకత్వం వహించిన " చివరకు మిగిలేది" సినిమా ద్వారా చిత్రరంగ ప్రవేశం చేశాడు. ఆ సినిమాలో మానసిక వైద్యుని పాత్ర పోషించాడు. హౌస్ సర్జన్ గా ఉన్నప్పుడే నటుడుగా అవకాశం వచ్చింది.ఈ సినిమా కొంత కాలం డాక్టర్‌గా ప్రాక్టీస్ చేసినప్పటికీ అవకాశాలు రావడంతో మద్రాసు మద్రాస్ వెళ్ళిపోయాడు. అవకాశాల్ని సద్వినియోగం చేసుకొని ప్రవృత్తినే వృత్తిగా మలుచుకుని నటనలోనే తన జీవితకాలం కొనసాగారు.

ప్రభాకరరెడ్డిలో కథానాయకుడి లక్షణాలు సంపూర్ణంగా ఉన్నప్పటికీ ప్రతి నాయకుడిగానే స్థిరపడిపోయాడు. దుర్మార్గుడైన ప్రతినాయకుడిగా పాత్రలకు ప్రాణం పోయడమే కాదు, మంచి క్యారెక్టర్ ఆర్టిస్ట్ గా కూడా తన ప్రతిభను నిరూపించుకున్నాడు.

1960 ది 1991 మధ్య కాలంలో నటుడిగా పరంపర కొనసాగించారు

1960 లో చివరకు మిగిలేది సినిమా నుండి, 1991 అల్లూరి దిద్దిన కాపురం సినిమా వరకు రకరకాల పాత్రలు పోషించారు. సాంఘిక , జానపద, పౌరాణిక,
జేమ్స్ బాండ్ పాత్రల్లో మెప్పించారు.

వీరు మొత్తం 472 సినిమాల్లో నటించాడు.

## ▪ మద్రాసు నుండి హైదరాబాదుకు పరిశ్రమ

1990 లలో మద్రాసులో ఉన్న తెలుగు సినిమా పరిశ్రమను హైదరాబాదుకు తరలించడంలో విశేషంగా కృషి చేశారు.

## ▪ 600 కోట్ల ఆస్తితో చిత్రపురి కాలనీ

తెలుగు సినిమా పరిశ్రమ మద్రాస్ నుండి హైదరాబాద్ తరలి వచ్చిన తరువాత పేద సినీ కళాకారులకు కార్మికులకు సొంత ఇల్లు కల్పించాలన్న సంకల్పంతో హైదరాబాద్ మణికొండలో తన సొంత 10 ఎకరాల పొలం దానంగా ఇచ్చారు. కళాకారుల కోసం నిర్మించబడిన కాలనీనే ఇప్పుడు చెప్పుకుంటున్న డా. ప్రభాకరరెడ్డి చలనచిత్ర కార్మిక చిత్రపురి కాలనీ .ప్రస్తుతం ఈ భూమి విలువ 600 కోట్లు. ప్రభాకరరెడ్డి కారణంగానే ఇప్పుడు ఐదువేల మంది కార్మికులంతా సొంతిళ్లలో ఉంటున్నారు.

## ▪ రచయితగా ది దర్శకుడిగా ది నిర్మాతగా

రచయితగా ది ప్రభాకరరెడ్డి మంచి రచయితగా విజయం సాధించారు. వీరు కథ అందించిన "పండంటి కాపురం" సినిమా జాతీయస్థాయిలో ఉత్తమ ప్రాంతీయ చిత్రంగా 1972లో అవార్డు అందుకుంది.రచయితగా మొత్తం 21 తెలుగు సినిమాలకు కథలను అందించాడు.

## దర్శకుడుగా

1987 లో మండలాధీశుడు, 1988 లో ప్రచండ భారతం, 1989లో గండిపేట రహస్యం, 1996 లో కామ్రేడ్ వంటి చిత్రాలు నిర్మించాడు. 1983లో ఎన్టీ రామారావు తెలుగుదేశం పార్టీ స్థాపించాక చిత్ర పరిశ్రమ రెండుగా చెలిపోయింది. ఒక వర్గం ఎన్టీ రామారావుకి అనుకూలంగా ఉంటే , మరొక వర్గం ఎన్టీ రామారావుకి ప్రతికూలంగా పనిచేసింది. ప్రభాకర్ రెడ్డి ప్రతికూల వర్గంలో కొనసాగాడు. ఈ నేపథ్యంలో ఈ సినిమాలను ఎన్.టి.ఆర్. వ్యవహారశైలి మీద ఎదురుదాడిగా తీసిన రాజకీయ వ్యంగ్య చిత్రాలుగా
పేర్కొనవచ్చు.

## నిర్మాతగా

'జయప్రద' పిక్చర్స్ ను స్థాపించి పలు చిత్రాలు నిర్మించారు. సూపర్ స్టార్ కృష్ణతో కలిసి పలు సినిమాలకు నిర్మాతగా నిర్మాణ భాగస్వామ్యం వహించారు..మొత్తం 27 చిత్రాలను నిర్మించాడు.

## ▪ కళాకారుల పరిచయం

1972 లో 'పండంటి కాపురం' సినిమా ద్వారా జయసుధను
1975 లో 'నాకూ స్వాతంత్రం వచ్చింది' ద్వారా రచయిత గణేశ్ పాత్రోను
1976లో 'భూమికోసం' సినిమా ద్వారా జయప్రదనుది
1989 లో 'శ్రీరామచంద్రుడు' సినిమా ద్వారా గీత రచయిత వెన్నెలకంటిని
తెలుగు తెరకు ప్రభాకరరెడ్డి గారే పరిచయం చేశారు

## ▪ భక్తి చింతన

ప్రభాకరరెడ్డి అమ్మ వారి భక్తుడు.. కాగా ప్రతి కార్తీక పౌర్ణమికి ఇంట్లో సత్యనారాయణ వ్రతం, శివుడి పూజ చేయించేవారు. .ప్రతి ఏటా . అయ్యప్ప మాల వేసుకుని, కఠిన నియమాలు పాటించేవారు.

## ▪ పురస్కారాలు

1972 లో వీరు కథ అందించిన "పండంటి కాపురం " చిత్రం జాతీయస్థాయి ఉత్తమ ప్రాంతీయ చిత్రంగా అవార్డు అందుకున్నది

**వీరిని ఐదు నంది అవార్డులు వరించాయి.**

1)1973 దిఉత్తమ కథారచయిత -గాంధీ పుట్టిన దేశం చిత్రం
2)1981 ది ఉత్తమ నటుడు - పల్లె పిలిచింది చిత్రం
3)1980 ది ఉత్తమ నటుడు - యువతరం కదిలింది చిత్రం
4)1982 దిఉత్తమ కథారచయిత - గృహప్రవేశం చిత్రం
5)1990 ది ఉత్తమ సహాయ నటుడు -చిన్నకోడలు చిత్రం

## ▪ కుటుంబం

ప్రభాకరరెడ్డి భార్య సంయుక్త మంచి అభిరుచి కలిగిన ఉత్తమ గృహిణి. భర్తకు అన్ని విధాలుగా సహకరించింది. కథలు డిస్కషన్ చేయడంలోనూ వివిధ భాష చిత్రాలు చూసి ఆ పాత్రల గురించి చర్చించడంలోనూ, భర్త నటించిన పలు సినిమాల్లో నటి నటులకు కాస్ట్యూమ్ డిజైన్ చేయడంలోనూ తనవైన సహాయ సహకారాలు అందించింది.

ఈ దంపతులకు నలుగురు ఆడపిల్లలు. గంగ, శైలజ, లక్ష్మి, విశాలాక్షి.

గ్రామదేవత గంగమ్మతల్లి పేరు మీదుగా పెద్ద కూతురు గంగ పేరు పెట్టారు. మిగతా కూతుర్ల పేర్లు కూడా అమ్మవారిని ఉద్దేశించి పెట్టినవే.

## ▪ చిత్రపురిలో ప్రభాకరరెడ్డి విగ్రహం

కోట్ల రూపాయల విలువైన తన సొంత భూమిని పరిశ్రమనే నమ్ముకొని పనిచేస్తున్న పేదల కోసం గొప్ప హృదయంతో ఇచ్చిన ప్రభాకరరెడ్డి మానవీయతకు కృతజ్ఞతగా... చిత్రపూరి కాలనీలో .ప్రభాకరరెడ్డి విగ్రహాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. అప్పటి రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి జగదీష్‌రెడ్డి , కుటుంబ సభ్యుల సమక్షంలో విగ్రహ ఆవిష్కరణ చేశారు.

## ▪ శివైక్యం

నటుడుగా, దర్శకుడిగా, నిర్మాతగా, కథారచయితగా తెలుగు సినిమా రంగానికి తన వైన సేవల్ని అందించిన మందాడి ప్రభాకరరెడ్డి గారు..సినిమాల్లో విలన్ కావచ్చు కానీ నిజ జీవితంలో మాత్రం హీరోగా మిగిలిపోతూ 1997 నవంబరు 26 న తన 62 వ ఏట ఆకస్మాత్తుగా కాలధర్మం పొందారు. వారి భౌతికంగా లేకపోయినా వారి సేవలు చిరస్మరణీయమైనవి. తెలుగు సినిమా వర్ధిల్లినంత కాలం చిత్రపురిలో వారి పేరు వినిపిస్తూనే ఉంటుంది.

# కూకట్పల్లి స్వాన్ లేక్ అపార్ట్మెంట్ లో అయ్యప్ప స్వామి మహా పడిపూజ...

### - పాల్గొన్న బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వద్దేపల్లి రాజేశ్వరరావు...

**తెలుగు వెలుగు ప్రతినిధి కూకూకట్పల్లి**

కూకట్‌పల్లి అశోక వన్ మహల్ ప్రక్కన ఉన్న స్వాన్ లేక్ అపార్ట్మెంట్ లో భక్తి శ్రద్ధలతో పవిత్ర మహాపడి పూజా మహోత్సవం శుక్రవారం రాత్రి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వద్దేపల్లి రాజేశ్వరరావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.
మాన్య శ్రీ అరుణ్ గురుస్వామి కరకమలములచే నిర్వహించిన ఈ పూజ కార్యక్రమం వేదపండితుల మంత్రోచ్చారణలతో, సంగీత కళాకారుల భజనలతో, పెద్దఎతున్న పాల్గొన్న భక్తులతో ఆ ప్రాంగణమంతా భక్తిరసమయమైంది. భారీగా అలంకరించిన దేవతా విగ్రహాలు, పుష్పాలతో నిండిన మండపం, ఈ పూజా కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.




వద్దేపల్లి రాజేశ్వరరావు ఈ సందర్భంగా మాట్లాడుతూ మన సంప్రదాయాల పరిరక్షణకు, భక్తి, భావనలకు ఇలాంటి పూజలు, యాగాలు గొప్ప వేదికలనీ అన్నారు. భక్తుల కోసం నిర్వాహకులు ఎంతో శ్రద్ధతో మహోత్సవం నిర్వహించడం ప్రశంసనీయం అని అభినందించారు. పూజా కార్యక్రమంలో పాల్గొన్న సంగీత బృందాన్నీ,



స్వచ్ఛంద సేవకులకు రాజేశ్వరరావు గురుస్వామి ప్రత్యేకంగా అభినందించారు. కార్యక్రమంలో పాల్గొన్న భక్తులతో సత్సంగం చేసి వారి ఆశీస్సులను స్వీకరించారు.భక్తి, భవ్యం, శ్రద్ధల సమ్మేళనంగా జరిగిన ఈ మహోత్సవం స్థానికంగా విశేష స్పందనను పొందింది.

# శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయం అభివృద్ధిపై మంత్రి దామోదర్ రాజనర్సింహను కలిసిన బండి రమేష్...

**తెలుగు వెలుగు ప్రతినిధి**
**కూకట్పల్లి**



టీపీసీసీ ఉపాధ్యక్షుడు, కూకట్‌పల్లి నియోజకవర్గ ఇన్‌చార్జ్ బండి రమేష్, తెలంగాణ మంత్రుల నివాసంలో ఆరోగ్య, వైద్య, కుటుంబ సంక్షేమ మరియు సైన్స్, టెక్నాలజీ శాఖల మంత్రి దామోదర్ రాజనర్సింహను శనివారం కలిసి మాట్లాడారు.ప్రకాశ్‌నగర్, బేగంపేట్‌లోని శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయ పునర్ అభివృద్ధి ప్రణాళికపై ఈ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా బండి రమేష్, విశాల్ సూదం తో కలిసి ఆలయ అభివృద్ధి ప్రతిపాదన పత్రాన్ని మంత్రికి అందజేశారు. ప్రణాళికను సమీక్షించిన మంత్రి కొన్ని మార్పు చేర్పులను సూచించారు.అభివృద్ధికి అవసరమైన నిధుల కేటాయింపునకు సంబంధించి ఎండోమెంట్స్ శాఖ అధికారులతో సమావేశం ఏర్పాటు చేసి ఎండోమెంట్స్ మంత్రి కొండ సురేఖతో ఈ విషయంలో మాట్లాడతానని మంత్రి హామీ ఇచ్చారు.
ఈ సమావేశంలో ఆలయ అర్చకులు సదాశివం, శేఖర్ గురుస్వామి, వి. చిరంజీవీ, కృష్ణరావు బాల తదితరులు పాల్గొన్నారు.

# గోకులం నుంచి ద్వారక వరకు..పశుపోషణ నుంచి పాలన వరకు దేశంలో యాదవులది ఘననీయమైన చరిత్ర..

**జూబ్లీహిల్స్ ( తెలుగు వెలుగు ప్రతినిధి ) నవంబర్ 29**

హైదరాబాద్ నాగోల్ లోని శుభం ఫంక్షన్ హాల్ లో నేడు అఖిల భారత యాదవ మహా సభ యాదవుల ఆధ్వర్యంలో జూబ్లీహిల్స్ శాసనసభ్యులు వల్లాల నవీన్ యాదవ్ కి ఆత్మీయ సన్మాన సభ లో యాదవులు ఎమ్మెల్యే ని ఘనంగా సన్మాంచారు.ఈ కార్యక్రమం లో ఎంపీ అనిల్ కుమార్ యాదవ్ .బీసీ జేఏసీ చైర్మన్ చిన్న శ్రీశైలం యాదవ్ రాష్ట్ర అధ్యక్షులు చింతల రవీంద్ర నాథ్ యాదవ్ .రాష్ట్ర యువజన యాదవ సంఘం అధ్యక్షులు యస్వంత్ యాదవ్.. పోచబోయిన ఈశ్వరమ్మ యాదవ్..వనం సంగీత శ్రీనివాస్ యాదవ్ యాదవ సంఘం సభ్యులు.. మహిళలు.. తదితరులు పాల్గొన్నారు..ఈ సందర్భంగా నవీన్ యాదవ్ మాట్లాడుతూ.. అఖిల భారత యాదవ మహా సభ వేదిక



మీద ఉన్న పెద్దలందరికి ధన్యవాదములు తెలిపారు.. వివిధ జిల్లాల నుంచి హైదరాబాద్ లోని వివిధ ప్రాంతాలనుంచి వచ్చి జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక ప్రచారనికి వచ్చి నా గెలుపు లో కీలక పాత్ర పోషించిన యాదవ సోదరులందరికి ధన్యవాదములు తెలిపారు.న్యాయం..దర్మం..కోసం నిలబడే




జాతి యాదవ జాతి అని అన్నారు..దాదాపు 45 సంవత్సరాల నుండి మా తండ్రి చిన్న శ్రీశైలం యాదవ్ నుంచి ఎన్నో సేవలు చేయడం జరిగింది.. యాదవ సోదరులకు ఏ సమస్య వచ్చిన అండగా ఉంటానని ఈ సందర్భంగా ఎమ్మెల్యే అన్నారు.

# దీక్ష దివాస్ కు తరలివెళ్లిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఎర్రబెల్లి సతీష్ రావు...

**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి**




దీక్షా దివాస్ సందర్భంగా ఆల్విన్ కాలనీ డివిజన్ లోని వై జంక్షన్ వద్ద ఉన్న తెలంగాణ తల్లి విగ్రహానికి శేర్లింగంపల్లి నియోజకవర్గానికి చెందిన బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఎర్రబెల్లి సతీష్ రావు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అలాగే ఎల్లమ్మబండా గుడ్విల్ చౌరస్తా వద్ద జెండా వందనం చేసి తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేసి అనంతరం మేడ్చల్ జిల్లా బీ.ఆర్.ఎస్ పార్టీ కార్యాలయంలో జరుగుతున్న దీక్షా దివాస్ వేడుకల కార్యక్రమానికి గులాబీ సైనికులతో కలిసి ఎర్రబెల్లి సతీష్ రావు తరలి వెళ్లారు.

# రాజధాని భూములపై త్రిసభ్య కమిటీ భేటీ ఎంపిక చేసిన ప్లాట్లకు వాస్తు సమస్యలు

### - రైతులు కోరితే మరోచోట కేటాయిస్తామన్న మంత్రి పెమ్మసాని

సీఎం చంద్రబాబు సూచనల మేరకు రాజధాని రైతులపై త్రిసభ్య కమిటీ సమావేశం జరిగిందని కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ తెలిపారు. శనివారం రాయపూడి సీఆర్డీఏ కార్యాలయంలో రాజధాని రైతు కమిటీ సభ్యులు, సీఆర్డీఏ అధికారులతో త్రీ మెన్ కమిటీ సభ్యులు భేటీ అయ్యారు. రాజధాని రైతుల సమస్యలపై చర్చించారు. అనంతరం కేంద్రమంత్రి మీడియాతో మాట్లాడుతూ.. 1286 ప్లాట్లకు వీధి పోటు సమస్యలు ఉన్నాయని.. వాస్తు ప్రకారం కొన్ని ఇబ్బందులు వచ్చాయని తెలిపారు. 156 మంది రైతులకు వాస్తు ఇబ్బందులు ఉన్నాయని తెలిపారు. ఒక వేళ వాస్తు బాగాలేని రైతులు తమకు వేరే చోట కావాలని చెప్తే కేటాయిస్తారని అన్నారు. రైతులకు పెన్షన్, హెల్త్ కార్డు సమస్యలు ఉన్నాయని.. ఒక నెలలోనే పరిష్కారం అవుతాయని వెల్లడించారు. లంక భూములు, అసైన్డ్ భూముల సమస్యల పరిష్కారంపై దృష్టి పెట్టామన్నారు. అసైన్డ్ ల్యాండ్‌ను మిగిలిన భూములతో సెపరేట్ చేసి క్యాబినెట్‌లో చర్చిస్తామని అన్నారు. ప్రతి రెండు వారాలకు అందరి రైతుల సమస్యలు వింటామని కేంద్రమంత్రి పెమ్మసాని తెలిపారు. అమరావతి రాజధాని రైతుల సమస్యలను త్రి సభ్య కమిటీ ఎప్పటికప్పుడు తెలుసుకుంటోందని మంత్రి నారాయణ అన్నారు. గ్రామ కంఠాల్లో ఇచ్చిన భూములు, జరీబు, నాన్ జరీబు అన్ని భూములపై దృష్టి పెడతామని చెప్పారు. వచ్చే క్యాబినెట్‌లో అసైన్డ్ భూములు,లంక భూములపై చర్చించనున్నట్లు తెలిపారు. అమరావతి రాజధాని గ్రామాల్లో హెచ్‌డీ లైన్స్, ఇతర మౌలిక వసతులపై దృష్టి పెట్టామన్నారు. గ్రామకంఠాల్లో ఎవరికైతే ఎలాట్లు ఇచ్చారో వాటిపై ఉన్న అనుమానాలు నేపథ్యంలో అన్ని వెర్గి÷ చేయమని అధికారులకు చెప్పినట్లు తెలిపారు. లంక భూములు విషయంలో ప్రస్తుతానికి ఇబ్బంది లేదన్నారు. ఆర్ అండ్ బి రోడ్‌లకు సంబంధించి పరిహారం తక్షణం వచ్చేలా సీఆర్డీఏ చూస్తుందన్నారు. ఆర్ అండ్ బి ఇవ్వాల్సిన పరిహారాన్ని సీఆర్డీఏ ముందుగా చెల్లిస్తుందన్నారు.

# నలభై ఎనిమిది గంటల్లో పదకొండు కాన్పులు....

**అశ్వారావుపేట ప్రభుత్వ ఆసుపత్రి ఘనత**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట ఏరియా ఆస్పత్రి లో ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రాధ రుక్మిణి, ప్రసూతి వైద్యరాలు డాక్టర్ మౌనిక ఆధ్వర్యంలో నలభై ఎనిమిది గంటల్లో పదకొండు మందికి పురుడు పోశారు. అందులో ఎనిమిది సాధారణ కాన్పులు కాగా, మూడు ఆపరేషన్ చేసి పురుడు పొశారు.రోగులు ప్రభుత్వ ఆసుపత్రి ల మీద నమ్మకానికి ఈ సంఘటన నిదర్శనం గా చెప్పొచ్చు. ఖర్చు తో కూడుకున్న వైద్యాన్ని ప్రభుత్వ ఆసుపత్రి లో ఉచితం గా చేస్తున్నారు. బిడ్డ ఎదుగుదల చూపే టిఫా స్కాన్ వంటి అత్యాధునిక యంత్రాలు అందుబాటులో ఉండడం,ఇతర సదుపాయాలు కల్పించడం తో రోగుల తాకిడి పెరిగింది.ఇటీవల అశ్వారావుపేట లో స్థానిక ఎం ఎల్ ఏ ఆదినారాయణ ,జిల్లా కలెక్టర్ సూచన మేరకు ఒక పిల్లల వైద్యుడు, అదనంగా ఒక ప్రసూతి వైద్యురాలు,మత్తు వైద్యుడిని డి సి హెచ్ ఎస్ డాక్టర్ రవి



బాబు నియమించారు. నాటినుండి ప్రసూతి వైద్యులు ఇరవై నాలుగు గంటలు అందుబాటులో ఉండడం తో ప్రసూతి సేవలు మెరుగుపడి నెలకి పది నుండి యాభై పైగా ప్రసవాల సంఖ్య పెరిగింది. ఆసుపత్రి సేవల పట్ల అశ్వారావుపేట పరిసర ప్రాంత ప్రజలు హర్షం వ్యక్తంచేస్తున్నారు

ఈ కార్యక్రమం లో గైనిక్ Dr. మౌనిక, పిల్లలు Dr. ప్రకాష్, మత్తు Dr. కృష్ణ ప్రసాద్, ఆసుపత్రి హెడ్ నర్సింగ్ ఆఫీసర్ మంగ తయమ్మ, ot నర్సింగ్ ఆఫీసర్ సుజాత, నర్సింగ్ ఆఫీసర్ లు వీరాకుమారి మరియు ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు

# డెడికేటెడ్ కమీషన్ నివేదికలో విధి విధానాలు పాటించలేదు

» బీసీ సంక్షేమ సంఘం జాతీయ ఉపాధ్యక్షుడు గుజ్జ సత్యం



**తెలుగు వెలుగుచీఫ్ బ్యూరో, నవంబర్ 29**
హైకోర్టుకు సమర్పించిన డెడికేటెడ్ కమీషన్ నివేదికలో విధి విధానలు పాటించలేదని జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఉపాధ్యక్షుడు, బీసీ జేఏసీ కో-ఆర్డినేటర్ గుజ్జ సత్యం అన్నారు. శనివారం కాచిగూడలోని అభినందన్ గ్రాండ్ లో ఆయన విలేకరులతో మాట్లాడుతూ డెడికేటెడ్ కమిషన్ రిపోర్టును సీల్డ్ కవర్ లో హైకోర్టుకు సమర్పించడంలో అంతర్యం ఏమిటని ప్రశ్నించారు. కమిషన్ రిపోర్టును వెంటనే బహిర్గంత చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రభుత్వం వెంటనే జీవో నెంబర్ 46ను రద్దుచేసి జీవో 9ని పునరుద్ద రించాలని అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలు బీసీలకు 42 శాతం రిజర్వేషన్లతో మాత్రమే జరగాలని అన్నారు. జీవో 46 కింద సర్పంచ్, వార్డు సభ్యుల పదవుల కేటాయింపులో తీవ్ర అన్యాయాలు జరిగాయని ఆయన పేర్కొన్నారు. ఢిల్లీలో రెండు ధర్నాలు నిర్వహించి నప్పటికీ, ప్రధానమంత్రి నరేంద్రమోదీని కలవడానికి లేదా బిల్లు ఆమోదం కోసం కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావడానికి ఎటువంటి ప్రయత్నాలు జరగలేదని, ఈ విషయంలో ప్రభుత్వం అనుసరిస్తున్న నిర్లక్ష్య వైఖరిని ఆయన తప్పుబట్టారు. జీవో 9 జారీతో బీసీలలో ఆశలు రేకెత్తించాయని, కానీ హైకోర్టులో జరుగుతున్న విచారణలో ప్రభుత్వం బీసీలకు అనుకూలంగా వాదనలు వినిపించడం లేదన్నారు. అయినప్పటికీ హైకోర్టులో కేసు గెలిచే బలమైన అవకాశం ఉందని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

# కాంట్రాక్టర్లను నిధులు ఆపి విద్యార్థులకు ఫీజుల బకాయిలు చెల్లించాలి

» తెలంగాణ బీసీ విద్యార్థి సంఘం అధ్యక్షుడు వేముల రామకృష్ణ



**తెలుగు వెలుగుచీఫ్ బ్యూరో, నవంబర్ 29**
రాష్ట్ర ప్రభుత్వం ఫీజుల బకాయిలు చెల్లించకపోవడంతో ఉన్నత విద్యను అభ్యసించే విద్యార్థులు ఫీజులు కడితేనే గ్రేస్ మార్కులు వేస్తామని కళాశాలల యాజమన్యాలు తేల్చి చెబుతున్నాయని తెలంగాణ బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వేముల రామకృష్ణ ఆరోపించారు. కళాశాలల్లో ఫీజుల కోసం విద్యార్థులను అవమానిస్తూ వేధింపులకు గురిచేస్తున్నాయని, దీంతో విద్యార్థులు కళాశాలలకు వెళ్లకుండా రోడ్లపైనే తిరుగుతున్నారని ఆయన పేర్కొన్నారు. విద్యార్థుల పట్ల కళాశాలల యాజమాన్యాలు అనుసరిస్తున్న వైఖరిని నిరసిస్తూ శనివారం బర్కత్ పుర లో బీసీ విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వేముల రామకృష్ణ మాట్లాడుతూ అవమాన భారంతో కళాశాలలకు వెళ్ళలేని విద్యార్థులను అటెండెన్స్ తక్కువ ఉందనే నెపంతో పరీక్షలు రాయనివ్వటం లేదని ఆయన పేర్కొన్నారు. కళాశాలల యాజమాన్యాలు అనుసరిస్తున్న వైఖరితో ఎంతో ఉజ్వల భవిష్యత్ ఉన్న విద్యార్థుల జీవితాలపై పెను ప్రభావం చూపుతున్నాయని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కాలేజీ యాజమాన్యాలపై బెదిరింపు ధోరణిలకు పాల్పడుతుండటంతో యాజమాన్యాలు విద్యార్థులను వేధిస్తున్నారని ఆయన పేర్కొన్నారు. ఫీజులు చెల్లించలేక విద్యార్థులు ఉన్నత విద్యకు దూరమయ్యే పరిస్థితులు ఉన్నాయని, తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం కాంట్రాక్టర్లకు నిధులను ఆపి విద్యార్థుల ఫీజుల బకాయిలు చెల్లించాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో విద్యార్థి ఉద్యమాన్ని తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా మరింత ఉదృతం చేస్తామని ఆయన హెచ్చరించారు. విద్యార్థి ఉద్యమాన్ని ఆపడం ఈ ప్రభుత్వ తరం కాదని అన్నారు. ప్రభుత్వం విద్యార్థుల పట్ల ఇలాగే వ్యవహరిస్తే గ్రామ పంచాయితీ ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా విద్యార్థులు ప్రచారం చేస్తారని అన్నారు. కార్యక్రమంలో విద్యార్థి నేతలు రాజేశ్, శ్రీరామ్, శ్రీనివాస్, రాజు, మహేందర్, రాములు, వేణు, తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర మంత్రులు, కార్పొరేషన్ చైర్మన్ లను కలిసిన చైర్మన్ జంగా రాఘవరెడ్డి

» ఖో ఖో వేడుకలకు మంత్రులను ఆహ్వానించిన చైర్మన్ జంగా రాఘవరెడ్డి,తెలంగాణ ఖో ఖో సంఘం





**తెలుగు వెలుగుచీఫ్ బ్యూరో, నవంబర్ 29**
2026 జనవరి 10వ తారీఖు నుండి 15 తారీకు వరకు కాజీపేట రైల్వే స్టేడియంలో జాతీయ స్థాయి సీనియర్ ఖో ఖో పోటీలను తెలంగాణ ఖో ఖో సంఘం నిర్వహించనున్నది. ఈ నేపథ్యాన్ని పురస్కరించుకొని, శనివారం రాష్ట్ర అధ్యక్షులు జంగా రాఘవరెడ్డి నేతృత్వంలో ఖో ఖో సంఘం బాధ్యులు మంత్రులు దుద్దిల్ల శ్రీధర్ బాబుని, పొన్నం ప్రభాకర్ ని,టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి ని కలిసి త్వరలో నిర్వహించబోయే జాతీయ స్థాయి ఖో ఖో పోటీల సన్నహకాలకు కృషి చేయవలసిందిగా, రావలసిందిగా విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నాతి కృష్ణమూర్తి,సంయుక్త కార్యదర్శి తోట శ్యాం ప్రసాద్,ఆర్గనైజింగ్ సెక్రటరీ పులి కిషోర్ కుమార్, తెలంగాణ జూడో సంఘం ప్రధాన కార్యదర్శి బైరబోయినన కైలాస్ యాదవ్ పాల్గొన్నారు.

# బి.సి రిజర్వేషన్ల కోసమే నా ఆమరణ దీక్ష

» హిందూ బి.సి మహాసభ అధ్యక్షులు బత్తుల సిద్దేశ్వర్



**తెలుగు వెలుగుచీఫ్ బ్యూరో, నవంబర్ 29**
ఆమరణ దీక్ష చేస్తున్న సిద్ధేశ్వర్ కు సంఘీభావం తెలిపిన ఆల్ ఇండియా ఒబిసి జాక్ చైర్మన్ సాయిని నరేందర్ నా ఆమరణ దీక్షతో స్థానిక సంస్థల్లో బి.సి లకు 42 శాతం రిజర్వేషన్లు సాధిస్తానని, తెలంగాణలోని బి.సి ఉద్యమ శక్తులతో పాటు ఎస్సీ, ఎస్టీ సంఘాలు నా పోరాటానికి మద్దతుగా నిలవాలని హిందూ బి.సి మహాసభ వ్యవస్థాపక అధ్యక్షులు బత్తుల సిద్ధేశ్వర్లు విజ్ఞప్తి చేశారు. కామారెడ్డి డిక్లరేషన్ లో బి.సి లకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని హామీ ఇచ్చిన కాంగ్రెస్ ఆ ప్రక్రియ పూర్తి కాకుండానే సర్పంచ్ ఎన్నికలకు వెళ్ళడాన్ని నిరసిస్తూ రెండు రోజుల క్రితం ఆమరణ నిరహార దీక్ష చేపట్టిన సిద్ధేశ్వర్ ను హైదరాబాద్ గాంధీ ఆసుపత్రిలో శనివారం ప్రజా సంఘాల నాయకులు పరామర్శించిన సందర్భంగా ఆయన మాట్లాడారు. తెలంగాణలో ఆగమేఘాల మీద 17 శాతం బీసీ రిజర్వేషన్ లతో ఎన్నికలకు వెళ్ళి సీఎం రేవంత్ రెడ్డి బీసీలకు మిగిల్చుతుంది నమ్మకద్రోహం, నయవంచన, మోసమని వారి లెక్కల ప్రకారమే 56 శాతం ఉన్న బీసీలకు 42 శాతం ఇస్తామన్న హామీని తుంగలో తొక్కి తప్పనిసరి పరిస్థితుల్లో 23 శాతం ఇవ్వాల్సి వస్తుందని చెబుతూ చివరికి 17 మాత్రమే బీసీలకు రిజర్వ్ చేశారని అన్నారు. ఎనకటికి ఒక సామెత ఉంది " పంచ పాండవులంటే మంచం కోళ్ళోలాగ ముగ్గురనీ" అని రెండు వేళ్ళు చూపినట్టు తెలంగాణలో నమ్మకద్రోహాన్ని సమర్థించుకోవడానికి పార్టీ తరఫున 60 శాతం ఇవ్వనున్నట్లు చెబుతున్నారని విమర్శించారు. కానీ పంచాయతీ ఎన్నికలు పార్టీ గుర్తుల మీద జరిగేవి కావని, వారి పార్టీ తరఫున ఎవరికి ఇచ్చారనేది లెక్క పత్రం ఏది ఉండదని, ఒకవేళ ఏదైనా గ్రామంలో వారి పార్టీ తరఫున బీసీ అభ్యర్థి ఫలానా అని పైకి చెబుతూ లోలోపల మరో ఆధిపత్య అభ్యర్థిని రెబల్ గా నిలబెట్టి గెలిపించుకొని తిరిగి పార్టీలో కలుపుకునే కుట్రలే ఉంటాయని, ఇటువంటి కుట్రలు ఎన్నో చేసినవారే బీసీలను మరోసారి మోసగించడానికి వారి వ్యూహం ఉందని అన్నాడు. ఉదయపూర్ డిక్లరేషన్ అమలు నుండి తప్పించుకోవడానికి కామరెడ్డి డిక్లరేషన్ ముందుకు తెచ్చారని, స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్ ఆశ చూపుతూ ఎమ్మెల్యే సీట్లు, మంత్రి పదవులు, కార్పొరేషన్ పదవులు, నామినేటెడ్ పదవులు, ఎమ్మెల్సీలు అన్నిట్లో అగ్రభాగం వారి వర్గానికే ఇచ్చుకున్నాడని అన్నారు. చివరికి 42 శాతం రిజర్వేషన్లు నాన్చి, నాన్చి అనేక విన్యాసాలు చేసి చట్టబద్ధంగానే 42 శాతం ఇస్తామని మాయమాటలు చెప్పి సడిసప్పుడు లేకుండా తడి గుడ్డతో బీసీల గొంతు కోశారని అన్నారు. 42 శాతం రిజర్వేషన్ కోసం, కులగణన కోసం నేను రెండుసార్లు ఆమరణ ధ్దీక్ష చేసిన విషయం మీకు తెలిసిందేనని, చట్టసభల్లో బి.సి వాటా కోసం 400 కిలోమీటర్ల పాదయాత్ర చేసి లక్షలాది ప్రజలను చైతన్యం చేశామని పూలే, అంబేద్కర్, గాంధీ, పెరియార్ లాంటి మహనీయుల స్ఫూర్తితో శాంతియుత పోరాటాలతో బి.సి హక్కుల సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు. కొద్దిపాటి తేడాతో అన్ని అగ్రకుల నాయకత్వ పార్టీలు బీసీలకు ద్రోహం చేస్తూనే వస్తున్నాయని, ద్రోహం కంటే నమ్మక ద్రోహం బరించలేనంత మోసమని, అంతటి నమ్మక ద్రోహం చేస్తున్న వాడిగా రేవంత్ రెడ్డి మిగిలిపోనున్నాడని అన్నారు. సుదీర్ఘకాలంగా కాంగ్రెస్ పార్టీని నమ్ముకుని ఉన్న బీసీ రాజకీయ ఆశావాహుల పరిస్థితి నేడు అగమ్య గోచరంగా మారిందని, పల్లెల్లో గెలుపుతోనే ఢిల్లీ గెలుపు ముడిపడి ఉంటుందని, పల్లెల్లో గెలవలేనప్పుడు భవిష్యత్ లో ఎంపీటీసీ, జెడ్పిటిసి, ఎమ్మెల్యే, ఎంపీ ఎలా గెలవగలమని అన్నారు. బీసీ ఆశావహుల ఆశలకు పల్లెల్లో బొంద పెట్టిన రేవంత్ రెడ్డి కుట్రలను, నమ్మక ద్రోహాన్ని ఎండగడుతూ పల్లెల్లో బీసీల ఐక్యతను నిలబెట్టుకోవాడానికి, బీసీ అభ్యర్థులను గెలిపించుకోవడానికి ఉద్యమించాల్సిన సమయమని అన్నారు. దీని కోసం పల్లె నుండి పట్నం వరకు రిలే దీక్షలతో, ఆమరణ దీక్షలతో ఎవరికి తోచిన విధంగా వారు బీసీ ఉద్యమంలో కదలిక రావడం కోసం తను మళ్ళీ ఆమరణ నిరాహార దీక్షకు కూర్చున్నానని అన్నారు. ఆమరణ దీక్ష చేస్తున్న బత్తుల సిద్దేశ్వర్ కు గాంధీ ఆసుపత్రిలో సంఘీభావం తెలిపిన ఆల్ ఇండియా ఒబిసి జాక్ చైర్మన్ సాయిని నరేందర్ మాట్లాడుతూ బి.సి రిజర్వేషన్లకు చట్టబద్ధత కల్పించిన తర్వాతనే సర్పంచ్ ఎన్నికలు నిర్వహించాలని, అలా కాకుండా ముందుకు వెళితే బత్తుల సిద్దేశ్వర్ లాగా రాష్ట్రంలో అన్ని చోట్ల ఆమరణ దీక్షలకు దిగుతామని హెచ్చరించారు. బి.సి రిజర్వేషన్లను చట్టం చేయాల్సిన కేంద్రంలోని బిజెపి పార్టీని ప్రతి ఒక్కరు వ్యతిరేకించాలని పిలుపునిచ్చారు. సిద్దేశ్వర్ సంఘీభావం తెలిపిన వారిలో ఆల్ ఇండియా ఒబిసి జాక్ వైస్ చైర్మన్ పటేల్ వనజక్క, ప్రజాస్వామ్య బి.సి ఉద్యమ వేదిక రాష్ట్ర కన్వీనర్ గాలీబు అమరేందర్, బి.సి న్యాయవాదులు సంఘం రాష్ట్ర ప్రధానకార్యదర్శి పొన్నం దేవరాజ్ గౌడ్, న్యాయవాదులు టి.లక్ష్మీదేవి, కె సురేష్, తౌడబోయిన రేణుక, వివిధ సంఘాల నాయకులు నందు, కొంగర నరహరి, దుబ్బకోటి ఆంజనేయులు, అలీం, పర్వత సతీష్ పటేల్, పంతుల మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# హనుమకొండలో.. ఘనంగా దీక్ష దివస్ కార్యక్రమం





**తెలుగు వెలుగుచీఫ్ బ్యూరో, నవంబర్ 29**
హనుమకొండ నక్కల గుట్టలో కాళోజి కళాక్షేత్రం వద్ద శనివారం దీక్ష దివస్ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఉద్యమ నేత కల్వకుంట్ల చంద్రశేఖర రావు 2009లో చేసిన అమరణ దీక్షను పురస్కరించుకొని, శనివారం హనుమకొండలోని నక్కలగుట్ట వద్ద గల కాళోజీ విగ్రహం వద్ద దీక్షా దివస్ కార్యక్రమాన్ని బీఆర్ఎస్ నాయకులు ఘనంగా నిర్వహించారు. సమావేశానికి ముందు తెలంగాణ అమరవీరులకు మౌనం పాటించి, నివాళులు అర్పించారు. అనంతరం తెలంగాణ అమర వీరుల స్థూపానికి, తెలంగాణ తల్లి విగ్రహానికి, కాళోజీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ అగ్ర నాయకులు కేసీఆర్ పోరాటం, పాలనపై తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారు. శాసనమండలి ప్రతిపక్ష నేత, ఎమ్మెల్సీ సిరికొండ మధుసూదనా చారి మాట్లాడుతూ తెలంగాణ కోసం ప్రాణాలకు తెగించి పోరాడిన వీరుడు కేసీఆర్ అని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటే లక్ష్యంగా 14 ఏళ్లు అకుంఠిత దీక్షతో ఉద్యమాన్ని నడిపిన నాయకుడు కేసీఆర్ అని కొనియాడారు. తెలంగాణ అణువణువూ తెలిసి, ప్రజల గోసలను ప్రపంచానికి తెలిపి, స్వరాష్ట్రాన్ని సాధించిన ఉద్యమ నేత కేసీఆర్ అని, 4 కోట్ల తెలంగాణ ఆకాంక్షను నెరవేర్చిన కారణజన్ముడు ఆయన అని అన్నారు. తెలంగాణకు జరుగుతున్న అన్యాయాన్ని ఉద్యమం ద్వారా భావజాల వ్యాప్తి చేసి, సకల జనులను ఏకం చేసి, స్వరాష్ట్ర ఏర్పాటు తీరానికి
చేర్చిన గొప్ప దార్శనికుడు కేసీఆర్ అని,60 ఏళ్లలో జరిగిన వివక్షతను, అన్యాయాన్ని ప్రజలకు తెలిసేలా చేసి, నాటి పాలకుల మెడలు వంచి తెలంగాణను కొట్లాడి సాధించిన నేత ఆయన. రాజ్యసభ మాజీ సభ్యులు కెప్టెన్ లక్ష్మీకాంత రావు మాట్లాడుతూ. కేసీఆర్ పోరాటం వలనే తెలంగాణ వచ్చింది. కేసీఆర్ గారి ఉద్యమ ప్రస్థానంలో 2001 నుంచి నేటి వరకు తాను కొనసాగానని తెలిపారు. 2009లో కేసీఆర్ ఆమరణ నిరాహార దీక్షకు బయలుదేరిన నాడు వెంట ఉన్నామని గుర్తు చేసుకున్నారు. కేసీఆర్ ఆమరణ నిరాహార దీక్షకు తెలంగాణ ప్రజలందరు రోడ్ల పైకి వచ్చారని, కేసీఆర్ గారి అక్రమ అరెస్టు నిరసిస్తూ తెలంగాణ సమాజం ఉద్యమాన్ని తమ భుజాలపై వేసుకుందని అన్నారు. కేసీఆర్ ని అరెస్ట్ చేసి కరీంనగర్ నుంచి ఖమ్మం జైలుకు తరలించినా, ఆయన దీక్షపై కుట్రలు చేసినా. 11 రోజుల పాటు ప్రాణాలకు తెగించి, చావు నోట్లో తలకాయ పెట్టి తెలంగాణ సాధించారని కొనియాడారు. నాటి కేంద్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వ మెడలు వంచి కేసీఆర్ గారు తెలంగాణను సాధించారు. 14 ఏళ్ల పోరాటం, 10 ఏళ్ల పాలనలో తెలంగాణను దేశంలోనే నెంబర్ 1గా నిలిపిన బంగారు తెలంగాణ నిర్మాత కేసీఆర్ అని,ఇప్పుడు అధికారంలో ఉన్న వారికి తెలంగాణ ప్రజల ప్రయోజనాలు పట్టడం లేదని, ప్రశ్నించే వారిని బెదిరిస్తున్నారని, ప్రజలకు ఏం చేయలేని పాలనకు నిదర్శనం నేటి కాంగ్రెస్ సర్కారు అని విమర్శించారు.ప్రభుత్వ మాజీ చీఫ్ విప్, మాజీ శాసనసభ్యులు, బీఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా అధ్యక్షులు దాస్యం వినయ్ భాస్కర్ మాట్లాడుతూ తెలంగాణ ప్రజల 60 ఏళ్ల కలను సాకారం చేసిన నేత కేసీఆర్, 14 ఏళ్ల సుదీర్ఘ పోరాటం చేసి తెలంగాణను కొట్లాడి తెచ్చిన ఉద్యమనేత కేసీఆర్ అన్నారు. 10 ఏళ్ల కేసీఆర్, బీఆర్ఎస్ పాలనలో తెలంగాణ ప్రజలకు సంక్షేమాన్ని, అభివృద్ధిని అందించిన ఘనత కేసీఆర్ దేనని పేర్కొన్నారు. 'కేసీఆర్ సచ్చుడో తెలంగాణ వచ్చుడో' అనే రణ నినాదంతో తెలంగాణ స్వరాష్ట్ర ఏర్పాటుకు ఉద్యమించిన పోరు పతాకం కేసీఆర్, కేసీఆర్ గారి ఆమరణ నిరాహార దీక్ష. 11 రోజుల ఉదృత ఉద్యమ ఫలితమే డిసెంబర్ 9న తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ప్రకటన, ఉద్యమకారుల బలిదానాలు, సకల జనుల పోరాట ఫలితమే తెలంగాణ స్వరాష్ట్రం. సకల జనులు, సబ్బండ వర్గాలను కదిలించి, ఉద్యమ కదన రంగంలో నిలిపిన నేత, ఉద్యమ శిఖరం కేసీఆర్ అని కొనియాడారు. అలుపెరగని పోరాటం చేసి సాధించిన తెలంగాణను, కేసీఆర్ గారు దేశంలోనే గొప్ప రాష్ట్రంగా తీర్చిదిద్దిన గొప్ప పాలకుడన్నారు. రెండు ఏండ్ల క్రితం అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ తెలంగాణ సమాజాన్ని అన్ని రకాల ఇబ్బందులకు గురి చేసింది.కేసీఆర్ హయాంలో పాలన వికాసం జరిగితే. నేడు కాంగ్రెస్ హయాంలో పరిపాలన విధ్వంసం జరుగుతోందని విమర్శించారు. ప్రశ్నించే శక్తులను కేసుల పాలు చేసి బెదిరిస్తున్నారని, బీఆర్ఎస్, కేసీఆర్, కేటీఆర్ నాయకత్వంలో గులాబీ శ్రేణులు తెలంగాణ ప్రజల పక్షాన రానున్న రోజుల్లో పోరాడుతాయని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యేలు చల్లా ధర్మారెడ్డి, వొడితల సతీష్ బాబు, మాజీ చైర్మన్లు నాగూర్ల వెంకటేశ్వర్లు, లింగంపెల్లి కిషన్ రెడ్డి, మర్రి యాదవ రెడ్డి, ఎల్లవుల లలితా యాదవ్, గ్రేటర్ వరంగల్ డిప్యూటీ మేయర్ రిజ్వానా మసూద్, కార్పొరేటర్లు సోదా కిరణ్, బొంగు అశోక్ యాదవ్. చెన్నం మధు. సంకు నర్సింగ రావు, బోయినపల్లి రంజిత్ రావు, అమ్మడి లోహితా రాజు, మాజీ కార్పొరేటర్లు జోరిక రమేష్, కుసుమ లక్ష్మీనారాయణ, ఉడతల సారంగపాణి, నాయకులు జనార్ధన్ గౌడ్, రవీందర్ రావు, నాయీమొద్దీన్, పులి రజినీకాంత్, రజినీకుమార్, హరి రమాదేవి, దూలం వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ ఆర్ టి ఐ అధికారి పై చర్యలు తీసుకోవాలి!

» కమిషనర్ కు ఫిర్యాదు..
» హ్యూమన్ రైట్స్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మొగిలి సతీష్




**తెలుగు వెలుగుకరీంనగర్, నవంబర్ 29**
కరీంనగర్ నగరపాలక సంస్థ కమిషనర్ కు ఫిర్యాదు చేసిన మొగిలి సతీష్ ఆల్ ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ హ్యూమన్ రైట్స్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్.. లక్ష్మీ నగర్లో ఒక ప్రైవేట్ స్కూల్ పై తేదీ 5 11 2024 లో ఫిర్యాదు చేసినా కూడా ఎ లాంటి చర్యలు తీసుకోలేదని, మున్సి పల్ కు సంబంధించిన ఏరియా అధికారులు కాలయాపన చేశారే తప్ప ఎలాంటి విచారణ చేయలేదని, పూర్తి సమాచారం ఇవ్వాలని 29 .5. 2025వ తేదీన ఆర్టిఐ సమాచారం సెక్షన్ 6(1 ) ద్వారా అడిగిన కూడా మూడు నెలలు కాలయాపన చేసి ఎలాంటి సమాచారం ఇవ్వకుండా నిర్లక్ష్యం చేయడం ద్వారా. తేదీ 2 .8 .2025 రోజున ఆపిల్ సెక్షన్ 19(1) దరఖాస్తు చేస్తే దానిపై కూడా పూర్తి విచారణ చేయలేదని, నిర్లక్ష్యంగా వే వరించిన ఆర్టిఐ కి సంబంధించిన అధికారి పై చర్యలు తీసుకోవాలని నగరపాలక సంస్థ కమిషనర్ కు ఫిర్యాదు చేయడం జరిగిందని హ్యూమన్ రైట్స్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మొగిలి సతీష్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. తేదీ 25.7.25 రోజున నగరపాలక సంస్థ కార్యాలయం నుండి పోస్ట్ ద్వారా లె టర్ పంపినారు అందులో ఎలాంటి పూర్తి సమాచారం ఇవ్వలేదని, నేను ఫిర్యాదు చేసిన స్కూల్ యజమాన్యం మున్సిపల్ కార్యాలయానికి డాక్యుమెంట్స్ ఇచ్చినారు అని మాత్రమే సమాచారం ఇవ్వడం జరిగిందని, నేను కోరిన సమాచారం నాకు ఇవ్వలేదు 8 నెలలు కాలయాపన చేసి పూర్తి సమాచారం ఇవ్వకుండా ఆర్టిఐ అధికారి నిర్లక్ష్యం చేసినందుకు అధికారిపై శాఖ పరమైన చర్యలు తీసుకోవాలని కమిషనర్ కు ఫిర్యాదు చూసినట్లు ఆయన తెలిపారు. ఒకవేళ శాఖపరమైన చర్యలు తీసుకుని ఎడల నేను కోర్టును ఆశ్రయిస్తానని పత్రిక ముఖంగా ఒక ప్రకటనలో సతీష్ పేర్కొన్నారు.

తెలుగు-వెలుగు

ఆదివారం నవంబర్ 30 2025

# వరంగల్ లో ఘనంగా దీక్షా దివస్ కార్యక్రమం

**తెలుగు వెలుగు వరంగల్, నవంబర్ 29**

పోచం మైదాన్ చౌరస్తాలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ దీక్షా దివస్ కార్యక్రమంలో గ్రేటర్ వరంగల్ తొలి మేయర్, వరంగల్ తూర్పు మాజీ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. కార్యక్రమంలో ఉద్యమ కారులు, డివిజన్ అధ్యక్షులు, ఇన్‌చార్జిలు, నాయకులు, మాజీ కార్పొరేటర్లు, కార్పొరేటర్లు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. తొలి దశ – మలిదశ తెలంగాణ ఉద్యమాల్లో చేపట్టిన దీక్షలు, నిరసనలు, ప్రజా పోరాటాలను గుర్తుచేసుకుంటూ సమావేశం సాగింది. నరేందర్ ముఖ్య వ్యాఖ్యలు కేసీఆర్ దీక్ష – తెలంగాణ ఉద్యమానికి మలుపు 2009లో కేసీఆర్ చేపట్టిన ఆమరణ దీక్షే తెలంగాణ రాష్ట్ర సాధనకు నిజమైన పునాదిగా నిలిచిందని తెలిపారు. ప్రజల ఏకత – ఉద్యమ శక్తి 11 రోజుల పాటు తెలంగాణ అంతటా ప్రజలు కేసీఆర్‌కు అండగా నిలిచిన సంఘటన చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతుందని పేర్కొన్నారు. ప్రభుత్వ అడ్డంకులనూ చెదరగొట్టిన సంకల్పం కేసీఆర్‌ను అరెస్ట్ చేసి వరంగల్, ఖమ్మంకు తరలించినా ప్రభుత్వం ఆయన సంకల్పాన్ని దెబ్బతీయలేక పోయిందనిఅదే మొత్తం ఉద్యమానికి ప్రేరణగా మారిందని అన్నారు. విద్యార్థుల త్యాగం – ఉద్యమానికి ఊపిరి ఉస్మానియా విద్యార్థులు,



ముఖ్యంగా శ్రీకాంతాచారి చేసిన త్యాగం తెలంగాణ ప్రజల మనసుల్లో శాశ్వతంగా నిలిచిపోయిందని గుర్తు చేశారు. డిసెంబర్ 9 ప్రకటన – ఢిల్లీ వెనక్కి తగ్గిన క్షణం కేసీఆర్ దీక్ష తీవ్రతను తట్టుకోలేక కేంద్రం ప్రత్యేక రాష్ట్రాన్ని అంగీకరించిన చారిత్రాత్మక రోజు డిసెంబర్ 9 అని ఆయన పేర్కొన్నారు. కాంగ్రెస్ మాట తప్పిందని విమర్శ డిసెంబర్ 9 ప్రకటనను పాటించకపోవడం, శ్రీకృష్ణ కమిటీ వంటి గిమ్మిక్స్‌తో తెలంగాణను మోసం చేయడం కాంగ్రెస్ పెద్ద తప్పిదమని స్పష్టం చేశారు. ప్రజల పోరాట ఫలితం – తెలంగాణ రాష్ట్రం విద్యార్థులు, ఉద్యోగులు, మహిళలు, రైతులు, ప్రతి వర్గం కలిసి పోరాడడం వల్లే 2014 జూన్ 2న తెలంగాణ సాధ్యమైందని నరేందర్ చెప్పారు. కేసీఆర్ నాయకత్వమే తెలంగాణ ఆత్మ ఉద్యమాన్ని నడిపించడంలో కేసీఆర్ యొక్క పాత్ర అపారం. ఆయన నాయకత్వమే



తెలంగాణకు ఆత్మగా నిలిచిందని తెలిపారు. దీక్షా దివస్ – త్యాగాల గుర్తు ప్రతి సంవత్సరం దీక్షా దివస్‌ను జరుపుకోవడం కొత్త తరానికి తెలంగాణ పుట్టుకలోని త్యాగాలను గుర్తు చేస్తుందని నరేందర్ అన్నారు. ఉద్యమ కారులకు హామీ తొలి టిఆర్ఎస్ తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న ఉద్యమకారులు, టిఆర్ఎస్ కార్యకర్తలు, తనకు అండగా నిలిచిన అనుచరులకు కంటికి రెప్పలా కాపాడుకుంటానని తెలిపారు. వచ్చే రోజుల్లో వారికి సరైన పదవుల్లో సముచిత స్థానం కల్పించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో వరంగల్ తూర్పు పరిధిలోని కార్పొరేటర్లు, మాజీ కార్పొరేటర్లు, డివిజన్ అధ్యక్షులు, ఇన్‌చార్జిలు, నాయకులు, మహిళా నాయకులు, యువజన నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# డిసెంబర్ 2న జరిగే బిఆర్ఎస్ లీగల్ సెల్ సమావేశాన్ని విజయవంతం చేయండి

» బిఆర్ఎస్ లీగల్ సెల్ న్యాయవాదులకు పిలుపు
» బి.ఆర్.ఎస్ హనుమకొండ వరంగల్ జిల్లాల లీగల్ సెల్ విభాగం అధ్యక్షులు గుర్రాల వినోద్ కుమార్

**తెలుగు వెలుగుచీఫ్ బ్యూరో, నవంబర్ 29**

డిసెంబర్ 2న జరిగే బిఆర్ఎస్ లీగల్ సెల్ ముఖ్య సమావేశానికి బిఆర్ఎస్ లీగల్ సెల్ న్యాయవాదులు పెద్ద ఎత్తున తరలివచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని బి.ఆర్.ఎస్ హనుమకొండ వరంగల్ జిల్లాల లీగల్ సెల్ విభాగం అధ్యక్షులు గుర్రాల వినోద్ కుమార్, ప్రధాన కార్యదర్శి గోగికర్ శివరాజ్ ఒక ప్రకటనలో కోరారు. కేసీఆర్ సచ్చుడో... తెలంగాణ వచ్చుడో... అనే పోరు రణ నినాదంతో తెలంగాణ స్వరాష్ట్రం కోసం 16 ఏండ్ల క్రితం ఉద్యమ నేత, తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర సాధకుడు కెసిఆర్ ఆమరణ నిరాహార దీక్షకు దిగిన రోజు నాటి ఉద్యమ పోరాట స్ఫూర్తితో నేటి తెలంగాణ కోసం పునరంకితమవుదామని, ఈ సందర్భంగా దీక్ష దివస్ లో భాగంగా.., డిసెంబర్ 2న హనుమకొండలోని బాలసముద్రం బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో లీగల్ సెల్



మీటింగ్ ఉదయం 11.30 గంటలకు జరిగే సమావేశానికి న్యాయవాదులు అధిక సంఖ్యలో పాల్గొని సమావేశాన్ని దిగ్విజయం చేయవలసిందిగా గుర్రాల వినోద్ కుమార్ గోగికర్ శివరాజ్ ఒక సంయుక్త ప్రకటనలో కోరారు.
కేటీఆర్ బిఆర్ఎస్ లీగల్ సెల్ కార్యాలయానికి రావడం పట్ల హర్షం
ఇటీవల బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ వరంగల్ పర్యటనలో భాగంగా.., జరిగిన దీక్ష దివాస్ సన్నహాక సమావేశం విజయవంతమైంది. ఇదే కార్యక్రమంలో లీగల్ సెల్ ఆఫీస్ కు కేటీఆర్ రావడం, కలవడం వారికి సన్మానం చేయడం చాలా సంతోషంగా ఉందని, ఈ సక్సెస్ కు ముఖ్య కారకుడు అయినా మాజీ చీఫ్ విప్ వినయ భాస్కర్ కి ప్రత్యేక అభినందనలు తెలుపుతూ సహోదర్ రెడ్డికి, జనార్దన్ అన్నకు, శ్యామ్ అన్న కు, వసంత్, కిరణ్, పుల్ల ప్రవీణ్, అంబేద్కర్, వేణు పటేల్, రవి, జాషువా, నాగరాజు లకు అధ్యక్షులు వినోద్ కుమార్, ప్రధాన కార్యదర్శి శివరాజ్ లు ధన్యవాదాలు తెలియజేశారు.
బిఆర్ఎస్ లీగల్ సెల్ సమావేశానికి కేటీఆర్ రాక..
టిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపుమేరకు డిసెంబర్ 2న బిఆర్ఎస్ లీగల్ సేల్ సమావేశం నిర్వహించాలని బిఆర్ఎస్ లీగల్ సెల్ సమావేశాన్ని దిగ్విజయంగా ఏర్పాట్లు చేయండి ఈ సమయం లో పార్టీ కార్యకర్తల కు అండగా ఉండాలి అంటూ మీకు మేము ఉంటాం మాకు మీరుండాలి అని చెప్పిన విషయాన్ని ఈ సందర్భంగా గుర్తు చేశారు. కేటీఆర్ సైతం తాను లీగల్ సెల్ సమావేశానికి రావడానికి ప్రయత్నం చేస్తానని భరోసా ఇచ్చారని బిఆర్ఎస్ లీగల్ సెల్ విభాగం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

# డిసెంబర్ 1న సమాచార భవన్ ఎదుట జర్నలిస్టుల ధర్నా..



» విజయవంతం చేయాలని టీడబ్ల్యూజేఎఫ్ పిలుపు

**తెలుగు వెలుగుచీఫ్ బ్యూరో, నవంబర్ 29**

దీర్ఘకాలిక సమస్యలను పరిష్కరించాలని కోరుతూ డిసెంబర్ ఒకటిన "ఛలో సమాచార భవన్" హైదరాబాద్ మాసబ్ ట్యాంక్ లోని రాష్ట్ర సమాచార శాఖ కమీషనరేట్(సమాచారభవన్) ఎదుట జర్నలిస్టుల ధర్నా నిర్వహించనున్నట్లు తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్(టీడబ్ల్యూజేఎఫ్) వ్యవస్థాపక అధ్యక్షుడు,రాష్ట్ర కన్వీనింగ్ కమిటీ కన్వీనర్ మామిడి సోమయ్య తెలిపారు. శనివారం ఆయన ఐఎఫ్ డబ్ల్యూజే జాతీయ కార్యదర్శి పులిపలుపుల ఆనందం, ఫెడరేషన్ రాష్ట్ర కన్వీనింగ్ కమిటీ కో–కన్వీనర్లు వల్లాల జగన్, బండి విజయ్ కుమార్, తన్నీరు శ్రీనివాస్ తదితరులతో కలిసి మీడియా సమావేశంలో మాట్లాడారు.
రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేండ్లు కావస్తున్నప్పటికీ జర్నలిస్టులకు సంబంధించిన సమస్యలు ఏ ఒక్కటీ పరిష్కారం కాలేదని, కనీసం కొత్త అక్రెడిటేషన్ కార్డులు ఇచ్చే పరిస్థితిలో ప్రభుత్వం లేదని అన్నారు. ఇక జర్నలిస్టులకు ఇస్తామన్న ఇళ్లస్థలాల ఊసే లేదని, ఆరోగ్య భీమా పథకం అటకెక్కిందని, చిన్న మధ్య తరహా పత్రికలు సంక్షోభంలో పడ్డాయని మామిడి సోమయ్య ఆందోళన వ్యక్తం చేశారు. జర్నలిస్టులకు గత ప్రభుత్వమే తీరని అన్యాయం చేసిందంటే...ఈ ప్రభుత్వం కూడా మరింత అన్యాయం చేస్తోందని ధ్వజమెత్తారు. జర్నలిస్టుల సమస్యలను త్వరగా పరిష్కరిస్తామంటూ ముఖ్యమంత్రి, సమాచార శాఖ మంత్రి పలు మార్లు హామీలిటచ్చారే తప్ప ఆచరణలో పెట్టలేదని, చివరికి జర్నలిస్టుల ప్రతినిధిగా ఉన్న మీడియా అకాడమీ ఛైర్మన్ కూడా కమిటీ పేరుతో కాలయాపన చేసి చివరికి చేతులెత్తేసినట్లు తెలుస్తోందని అన్నారు. సుప్రీకోర్టు తీర్పును సాకుగా చూపుతూ జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు ఇవ్వడం లేదని, ఇది చాలా అన్యాయమని, మనసుంటే మార్గం ఉంటుందన్న ఆలోచనతో ప్రత్యామ్నాయ జీవో ద్వారా జర్నలిస్టులకు ఇండ్ల స్థలాల ఇవ్వొచ్చని అన్నారు.జర్నలిస్టుల సమస్యలలో ప్రధానమైన ఇండ్ల స్థలాలు, అక్రెడిటేషన్ కార్డులు,హెల్త్ కార్డులతో పాటు జర్నలిస్టుల పిల్లలకు ప్రైవేట్, కార్పొరేట్ స్కూళ్ళలో ఉచిత విద్య, సీనియర్ జర్నలిస్టులకు పెన్షన్, మహిళా జర్నలిస్టులకు ప్రత్యేక సదుపాయాలు, చనిపోయిన జర్నలిస్టు కుటుంబానికి ప్రభుత్వం ఇస్తున్న లక్ష రూపాయల సహాయాన్ని రూ.10 లక్షలకు పెంచడం తదితర డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని కోరారు. ఈ డిమాండ్ల సాధనకై డిసెంబర్ ఒకటిన తలపెట్టిన "ఛలో సమాచారభవన్" కార్యక్రమంలో జర్నలిస్టులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవతం చేయాలని మామిడి సోమయ్య పిలుపునిచ్చారు.

# కాజీపేటలోని రైల్వే తయారీ యూనిట్‌ను సందర్శించిన కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి

**తెలుగు వెలుగుచీఫ్ బ్యూరో, నవంబర్ 29**

కాజీపేటలోని రైల్వే తయారీ యూనిట్‌ను శనివారం, నవంబర్ 29, 2025న కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డి, ఇతర ప్రముఖులు ప్రజా ప్రతినిధులతో కలిసి సందర్శించారు. దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ సంజయ్ కుమార్ శ్రీవాస్తవ, దక్షిణ మధ్య రైల్వే ప్రిన్సిపల్ చీఫ్ మెకానికల్ ఇంజనీర్ బిజయ్ కుమార్ రత్‌బీ సికింద్రాబాద్ డివిజన్ డివిజనల్ రైల్వే మేనేజర్ డాక్టర్ ఆర్. గోపాలకృష్ణన్‌బీ ఆర్‌విఎన్ఎల్ చీఫ్ ప్రాజెక్ట్ మేనేజర్ పి.వి. సాయి ప్రసాద్, దక్షిణ మధ్య రైల్వే చీఫ్ పబ్లిక్ రిలేషన్స్ ఆఫీసర్ ఎ. శ్రీధర్ ఇతర సీనియర్ అధికారులు కూడా పాల్గొన్నారు. రైల్వే తయారీ యూనిట్‌లో జరుగుతున్న నిర్మాణ పనులను కేంద్ర మంత్రి పరిశీలించారు. పనుల పురోగతిని ఆయన సమీక్షించారు. నిర్మాణ స్థలంలో భద్రతా అంశాలను పరిశీలించారు. ఈ సందర్భంగా మీడియా ప్రతినిధులతో మాట్లాడిన కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డి, తెలంగాణ రాష్ట్ర ప్రజల చిరకాల స్వప్నం సాకారమవుతోందని అన్నారు. 2023లో కాజీపేటలో రైల్వే తయారీ యూనిట్ నిర్మాణానికి ప్రధానమంత్రి నరేంద్ర మోదీ




శంకుస్థాపన చేశారని, పనులు వేగంగా జరుగుతున్నాయని ఆయన పేర్కొన్నారు. రూ. 521 కోట్ల వ్యయంతో రైల్ వికాస్ నిగమ్ లిమిటెడ్ (ఆర్‌విఎన్ఎల్) ఈ ప్రాజెక్టును అమలు చేస్తోందని ఆయన తెలియజేశారు. మెయిన్ షాప్, టెస్ట్ షాప్, పెయింట్ షాప్, స్టోర్ వార్డ్, అడ్మిన్ బ్లాక్, రెస్ట్ హౌస్, క్యాంటీన్, సెక్యూరిటీ, టాయిలెట్ బ్లాక్స్, బౌండరీ వాల్, ఆర్‌యుబి, అంతర్గత రైల్వే ట్రాక్, రోడ్లు, ఎలక్ట్రిక్ సబ్‌స్టేషన్ క్యాంటీన్‌లను ఆర్‌ఎంయులో నిర్మిస్తున్నామని ఆయన పేర్కొన్నారు. ఇంకా, 1 మెగావాట్ల పైకప్పు సోలార్ ప్లాంట్, సహజ పగటిపూట లైటింగ్, సహజ వెంటిలేషన్, ఎల్ఇడి లైటింగ్, మురుగునీటి శుద్ధి కర్మాగారం, వ్యర్థ జలాల రీసైక్లింగ్ ప్లాంట్, వర్షపు నీటి సేకరణ



మొదలైన పనులు కూడా జరుగుతున్నాయని ఆయన తెలిపారు. 75% పనులు పూర్తయ్యాయని, ఈ ప్రాజెక్టును వచ్చే ఏడాది నాటికి పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామని కేంద్ర మంత్రి తెలియజేశారు. ఆర్ ఎం యు లో 16 కోచ్ ఎంఈఎంయు రేక్‌లను తయారు చేయాలని ప్రతిపాదించినట్లు ఆయన తెలిపారు. రాబోయే రైల్వే తయారీ యూనిట్‌లో అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానం ఉంటుందని ఆయన పేర్కొన్నారు. ఈ ప్రాజెక్టు ఈ ప్రాంతంలోని యువతకు ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉపాధిని కల్పిస్తుందని కూడా ఆయన పేర్కొన్నారు. ప్రధానమంత్రి నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రంలో రైల్వే మౌలిక సదుపాయాలు అపూర్వమైన అభివృద్ధిని సాధిస్తున్నాయని కేంద్ర మంత్రి పేర్కొన్నారు. అవి వందే భారత్ రైళ్లు, విద్యుదీకరణ, కొత్త



రైళ్లు, అమృత్ స్టేషన్లు, కే ఏ వి ఏ సి హెచ్ మొదలైనవి కావచ్చు. ముందుగా, దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ సంజయ్ కుమార్ శ్రీవాస్తవ స్వాగత ప్రసంగం చేశారు. ఈ ప్రాజెక్టు ముఖ్యాంశాలను ఆర్ వి ఎన్ ఎల్ చీఫ్ ప్రాజెక్ట్ మేనేజర్ పి వి సాయిప్రసాద్ మీడియాకు వివరించారు.
ఉదయం ఉదయం, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి వరంగల్ రైల్వే స్టేషన్‌ను కూడా పరిశీలించారు. అక్కడ రైలు మౌలిక సదుపాయాలను బలోపేతం చేయడం మరియు ప్రయాణీకుల అనుభవాన్ని పెంచడం లక్ష్యంగా స్టేషన్‌లో అందించిన ప్రయాణీకుల సౌకర్యాలు, సౌకర్యాలను ఆయన సమీక్షించారు. దక్షిణ మధ్య రైల్వే సీనియర్ అధికారులు హాజరయ్యారు.
8

# సీఎం సహాయ నిధి చెక్కుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న కార్పొరేటర్ విజయశ్రీ -రజాలి



**తెలుగు వెలుగుచీఫ్ బ్యూరో, నవంబర్ 29**

ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న కుటుంబాలకు ఉపశమనంగా సీఎం సహాయనిధి చెక్కులు దోహదం చేస్తున్నాయి. శనివారం హనుమకొండ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కార్పొరేటర్లు, నేతలతో కలిసి వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి 30 మంది లబ్ధిదారులకు రూ.11,59,500 లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల ను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ.. చికిత్స, ఖర్చులు, అత్యవసర ఆరోగ్య సమస్యలు, ప్రమాదాలు, ఆర్థిక భారాలు వంటి కారణాలతో దరఖాస్తు చేసిన వారికి ప్రభుత్వం ఈ సహాయాన్ని మంజూరు చేసిందని, సీఎం రేవంత్ రెడ్డి లబ్ధిదారుల ప్రతి ఫైల్ ను వ్యక్తిగతంగా పరిశీలించి త్వరితగతిన మంజూరు జరిగేలా చర్యలు తీసుకున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. అదేవిధంగా కార్పొరేటర్ విజయశ్రీ–సయ్యద్ రజాలి మాట్లాడుతూ.. వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి పశ్చిమను అన్ని రంగాల్లో అభివృద్ధి పరుస్తూ అగ్ర భాగాన నిలబెడుతున్నారని, కోరిన ప్రతి పనిని మంజూరు చేస్తూ.. జననాయకుడిగా నిలిచారన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ తోట వెంకన్న, జిల్లా నేతలు, నాయకులు, మహిళా నాయకురాళ్ళు తదితరులు పాల్గొన్నారు.

# వక్ఫ్ ఆస్తుల రిజిస్ట్రేషన్‌పై మార్గదర్శక వర్క్‌షాప్ ప్రారంభం




**తెలుగు వెలుగువరంగల్, నవంబర్ 29**

వక్ఫ్ ఆస్తుల సురక్షిత రిజిస్ట్రేషన్‌పై అవగాహన కల్పించేందుకు ముస్లిం లీగల్ టీమ్, ఇంటలెక్చువల్స్ టీమ్ వరంగల్ ఆధ్వర్యంలో రెండు రోజుల మెంటరింగ్ వర్క్‌షాప్ శనివారం ఉదయం 11 గంటలకు ఖాజీపేట దర్గా ప్రాంగణంలో ప్రారంభమైంది. కేంద్ర ప్రభుత్వం రూపొందించిన వక్ఫ్ 'ఉమిడ్ పోర్టల్' ద్వారా వక్ఫ్ ఆస్తుల ఆన్‌లైన్ నమోదు విధానంపై పౌరులకు పూర్తి మార్గదర్శకత్వం అందించడమే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమాన్ని హజ్రత్ సయ్యద్ షా గులాం అఫ్జల్ బయాబానీ (ఖుస్రో పాషా పర్యవేక్షిస్తున్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ హాజ్ కమిటీ చైర్మన్, తెలంగాణ డిస్ట్రిక్ట్ దర్గా అసోసియేషన్ అధ్యక్షులు పాల్గొని మాట్లాడారు.వారి ప్రకారం,వరంగల్‌లోని మసీదులు, ఈద్గాలు, దర్గాలు, మఠాలు, కబరస్తాన్లు, మదరసాలు, విద్యాసంస్థలు అన్ని వక్ఫ్ సంబందిత సంస్థలు ఉమిడ్ పోర్టల్‌లో తప్పనిసరిగా రిజిస్టర్ చేసుకోవాలని సూచించారు.2025 చివరి తేదీగా నిర్ణయించబడినందున, సంబంధిత బాధ్యులంతా తమ వద్ద ఉన్న పత్రాలతో రిజిస్ట్రేషన్ పూర్తి చేయాలని పిలుపునిచ్చారు. పవిత్రమైన వక్ఫ్ ఆస్తుల పరిరక్షణలో ప్రతి ఒక్కరి పాత్ర అత్యంత కీలకమని వారు పేర్కొన్నారు.వివరాలకు,హెల్ప్‌లైన్‌లు: 98492 68124,98490 17732, సంప్రదించ వచ్చిన తెలిపారు.

# సీఎం సహాయనిధి చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే నాయిని

» క్యాంపు కార్యాలయంలో 30 మంది లబ్ధిదారులకు రూ.11,59,500/-



**తెలుగు వెలుగుచీఫ్ బ్యూరో, నవంబర్ 29**

సీఎం సహాయ నిధి కింద ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న కుటుంబాలకు ఉపశమనంగా ప్రభుత్వం అందిస్తున్న సహాయంలో భాగంగా.., శనివారం వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో చెక్కులను పంపిణీ చేశారు. మొత్తం 30 మంది లబ్ధిదారులకు రూ.11,59,500 చెక్కులను అందజేశారు. చికిత్స ఖర్చులు, అత్యవసర ఆరోగ్య సమస్యలు, ప్రమాదాలు, ఆర్థిక భారాలు వంటి కారణాలతో దరఖాస్తు చేసిన వారికి ప్రభుత్వం ఈ సహాయాన్ని మంజూరు చేసిందని. లబ్ధిదారుల ప్రతి ఫైల్‌ను వ్యక్తిగతంగా పరిశీలించి, త్వరితగతిన మంజూరు జరిగేలా చర్యలు తీసుకున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు.ప్రజలకు ఏ కష్టమొచ్చినా ప్రభుత్వం అండగా నిలబడటమే ముఖ్యమని చెప్పారు. ప్రజల ప్రాణాలు, ఆరోగ్యం, గృహ భద్రత వంటి అంశాల్లో చిన్న సహాయం కూడా పెద్ద మార్పు తీసుకురాగలదని అన్నారు. స్థానిక ప్రజలు ఎదుర్కొంటున్న ఆరోగ్య సమస్యల పరిష్కారానికి మరింత శ్రద్ధ చూపుతున్నామని, అవసరమైన వారందరికీ ఈ నిధి సకాలంలో చేరేలా కృషి చేస్తున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు, నేతలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మల్లారెడ్డిపల్లి మాజీ సర్పంచ్ మేకల ఎల్లారెడ్డి మృతుడి కుటుంబానికి 5 వేల రూపాయల ఆర్థిక సహాయం

**తెలుగు వెలుగు ప్రతినిధి వీణవంక నవంబర్ 29**





కరీంనగర్ జిల్లా, వీణవంక మండలం మల్లారెడ్డిపల్లి గ్రామంలో శుక్రవారం రాత్రి శనిగరం మల్లయ్య (70) హఠాన్మరణం చెందిన విషయం తెలిసిందే. ఈ సంఘటనపై విచారం వ్యక్తం చేసిన గ్రామ మాజీ సర్పంచ్ మేకల ఎల్లారెడ్డి శనివారం ఉదయం మృతుడి ఇంటిని సందర్శించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అంత్యక్రియల నిమిత్తం ?5,000/- ఆర్థిక సాయం అందజేసిన ఎల్లారెడ్డి, బాధిత కుటుంబానికి అన్ని విధాలుగా సహాయం అందిస్తామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పల్లెర్ల కిరణ్ గుప్తా, దూలం సమ్మయ్య గౌడ్, అమ్మ ఫౌండేషన్ మల్లారెడ్డిపల్లి వ్యవస్థాపక అధ్యక్షులు గోనెల సమ్మన్న ముదిరాజ్, కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు నిమ్మల సమ్మయ్య, మోరె చందయ్య తదితరులు పాల్గొన్నారు.

# డిసెంబర్ 2 అంతర్జాతీయ దినోత్సవం సందర్భంగా దివ్యాంగుల ర్యాలీ

**తెలుగు వెలుగు ప్రతినిధి జమ్మికుంట : నవంబర్ 29**

అంతర్జాతీయ ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం (డిసెంబర్ 3) సందర్భంగా జమ్మికుంట పట్టణంలో డిసెంబర్ 2, మంగళవారం భారీ దివ్యాంగుల ర్యాలీ నిర్వహించనున్నట్లు సాయి ఆశ్రమ వ్యవస్థాపకులు, పేరెంట్స్ కమిటీ అధ్యక్షులు సూత్రపు బుచ్చి రాములు తెలిపారు.

దివ్యాంగ విద్యార్థులు, ఇతర వైకల్యాలు కలిగిన వ్యక్తులు పెద్ద ఎత్తున పాల్గొనే ఈ ర్యాలీ ద్వారా ప్రధాన సందేశం – "వైకల్యం శరీరానికే, మనసుకాదు.. మేమూ మా ప్రతిభను నిరూపించగలం" అని ప్రజలకు అవగాహన కల్పించడం. దివ్యాంగుల ఆత్మవిశ్వాసం పెంపొందించడం, సామాజికంగా వారిని




ప్రోత్సహించడం ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని ఆయన తెలిపారు.

ఈ ర్యాలీ స్థానిక అంబేద్కర్ చౌరస్తా నుండి ప్రారంభమై గాంధీ చౌరస్తా వరకు సాగనుంది. జమ్మికుంటతో పాటు వీణవంక, ఇల్లంతకుంట, ఇతర మండలాలకు చెందిన దివ్యాంగులు కూడా పాల్గొనవచ్చని బుచ్చి రాములు తెలిపారు.



దివ్యాంగులకు శీతాకాలంలో ఉపయోగపడే షెటర్లు, పాదరక్షలు లేదా ఇతర సహాయాలు అందించదలచిన సేవాభావం ఉన్న వారు గాంధీ చౌరస్తాలో కార్యక్రమం సమయంలో అందించవచ్చని ఆయన చెప్పారు.

# దీక్షా దివస్ చారిత్రాత్మక రోజు..

- తెలంగాణ అంకురార్పణకు బీజం
- కేసీఆర్ దీక్షతోనే తెలంగాణ సాధించుకున్నం
- మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్



**తెలుగు వెలుగు ప్రతినిధి మంథని నవంబర్ 29**

ఆనాడు ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ మొదటిపెట్టిన దీక్షాదివస్ చారిత్రాత్మకంగా నిలిచిపోతుందని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ అన్నారు. దీక్షాదివస్ సందర్భంగా మంథని పట్టణంలోని ప్రభుత్వ సామాజిక వైద్యశాలలోని రోగులకు బీఆర్ఎస్ పట్టణ శాఖ ఆధ్వర్యంలో పాలు, పండ్లు పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ అంకురార్పణ, ఆవిర్భావానికి, అభివృద్ధికి దేశంలోనే తెలంగాణ అగ్రగామిగా నిలువడానికి దీక్షాదివస్ కారణమని, ఆనాడే బీజం పడిందన్నారు. దీక్షాదివస్‌తోనే రాష్ట్రంలోని ఉద్యమకారులు, సబ్బండవర్గాలు ఒక్కటై ముందుకు సాగామని, కేసీఆర్ దీక్షతోనే తెలంగాణ సాధించుకున్నామని ఆయన తెలిపారు. ఆనాడు తెలంగాణాను వ్యతిరేకించినోళ్లు ఈనాడు తెలంగాణ రాష్ట్రంలో గొప్ప పదవులు అనుభవిస్తున్నారని, అందుకు కారణం తెలంగాణ సృష్టికర్త, తెలంగాణ గాంధీగా ఉన్న కేసీఆర్ కారణమని చెప్పుచ్చున్నారు. తెలంగాణ లేకపోతే ఈనాడు రాష్ట్రంలో కాంగ్రెస్ అనేది ఉండేది కాదనే విషయాన్ని గుర్తించాలన్నారు. ప్రతి ఏటా దీక్షా దివస్‌ను ఘనంగా జరుపుకోవడం జరుగుతుందని ఆయన తెలిపారు.

# దీక్షా దివస్ సందర్భంగా రోగులకు పాలు పండ్లు బ్రెడ్ పంపిణీ



**తెలుగు వెలుగు ప్రతినిధి మంథని నవంబర్ 29**

మంథని నవంబర్ 29 దీక్షా దివస్ సందర్భంగా మంథని పట్టణంలోని ప్రభుత్వ సామాజిక వైద్యశాల లో బీఆర్ఎస్ పార్టీ పట్టణ శాఖ ఆధ్వర్యంలో మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ సారధ్యంలో మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ ఆరేపల్లి కుమార్, బీఆర్ఎస్ నాయకులు పుప్పాల తిరుపతి,పిల్లి సత్తయ్య లు కలిసి తమ స్వంత ఖర్చులతో రోగులకు పాలు,పండ్లు బ్రెడ్ పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# శివంగలపల్లి గ్రామ సర్పంచ్ గా మాజీ నక్సలైట్ జ్యోతక్క నామినేషన్

**తెలుగు వెలుగు ప్రతినిధి రాజన్న సిరిసిల్ల**



రాజన్న సిరిసిల్ల జిల్లా కోనరావుపేట మండలం శివంగలపల్లి గ్రామ సర్పంచ్ గా మాజీ నక్సలైట్ నేరెళ్ల జ్యోతి అలియాస్ జ్యోతక్క శనివారం నామినేషన్ దాఖలు చేశారు. ప్రజా హక్కుల కోసం అతి పిన్న వయసులోనే అడవి బాట పట్టిన జ్యోతక్క, 2004 నుంచి తన పోరాటాలతో గుర్తింపు తెచ్చుకున్నారు. 2023లో సాధారణ జీవితంలోకి అడుగుపెట్టిన ఆమె తన పుట్టిన ఊరి అభివృద్ధికి ప్రాధాన్యమిస్తూ ప్రజా సేవలో అడుగుపెట్టారు. ఈ సందర్భంగా ఆమె గ్రామస్తులందరూ భారీ ఓట్ల మెజారిటీతో గెలిపించి గ్రామ అభివృద్ధిలో భాగస్వామ్యం పంచుకునే విధంగా దీవించాలని కోరారు.

# వెల్దుర్తి బిజెపిసర్పంచ్ అభ్యర్థిగా దండెం ఆదర్శ్

- సర్పంచ్ అభ్యర్థిగా గెలిస్తే గ్రామ అభివృద్ధి కోసం పాటుపడతా
- గత సర్పంచులు చేయలేని గ్రామ అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తా

**తెలుగు వెలుగు వెల్దుర్తి మాసాయిపేట ప్రతినిధి నవంబర్ 29**

మెదక్ జిల్లా వెల్దుర్తి పట్టణం ఎస్సీ రిజర్వేషన్ రావడంతో భారతీయ జనతా పార్టీ సర్పంచ్ అభ్యర్థిగా దండెం ఆదర్శను నియమించారు

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గ్రామంలో ఉన్న అన్ని సమస్యలపై నిరంతరం కృషి చేస్తానని, పేద ప్రజలకు కావలసిన మౌలిక వసతులు కల్పిస్తానని, పింఛన్లు, రేషన్ కార్డు రానివారికి తక్షణమే వచ్చేటట్టు పై అధికారులతో మాట్లాడుతానని గ్రామంలో తాగునీటి సమస్యలపై, డ్రైనేజీ సమస్యలపై వీధి దీపాలు, వంటి అత్యవసర వసతులు తక్షణం కల్పిస్తానని, ఇలాంటి



పక్షపాతం లేకుండా అన్ని వర్గాల ప్రజలను కలుపుకొని గ్రామ పెద్దల సహకారంతో ముందుకు వెళ్తానని విద్యావంతునైన తనకు అవకాశం కల్పించాలని ప్రజలను కోరుతున్నారని తన తండ్రి కీర్తిశేషులు దండెం దశరథ అందరికీ సుపరిచితుడైనని ఆయన గతంలో ఎమ్మార్వో కార్యాలయంలో క్లర్కుగా పనిచేస్తూ ఎంతోమంది నిరుపేద రైతులకు తన సహకారంతో ధ్రువీకరణ పత్రాలను రాసి తగిన సేవలను చేశారని తెలియజేశారు అతని కుమారునిగా నేను వెల్దుర్తి గ్రామపంచాయతీ సర్పంచ్ అభ్యర్థిగా భారతీయ జనతా పార్టీ నుండి నిలవడం జరుగుతుందని కేంద్ర ప్రభుత్వంలో భారతీయ జనతా పార్టీ అధికారం ఉన్నంతవరకు నిరుపేద ప్రజలకు ఎన్నో అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రవేశ పెడుతున్నటువంటి మోడీ ప్రభుత్వ పార్టీ నుండి తాను వెల్దుర్తి గ్రామపంచాయతీ సర్పంచ్ సభ్యునిగా నిలబడ నాకు మీ యొక్క అమూల్యమైన ఓటు వేసి గెలిపిస్తే సదా మీ సేవలో వెల్దుర్తి గ్రామ పంచాయతీ అభివృద్ధి కోసం తాను సహాయ శక్తులుగా నిరంతరం ప్రజా సేవ శ్రేయస్సు కోసమే ఐదు సంవత్సరాల లో మెదక్ జిల్లాలోని వెల్దుర్తి గ్రామపంచాయతీ ఆదర్శంగా తీర్చిదిద్దుతానని వెల్దుర్తి గ్రామపంచాయతీ సర్పంచ్ అభ్యర్థిగా ఎస్సీ రిజర్వేషన్ రావడంతో తనకు ఈ అవకాశం ఇచ్చిన భారతీయ జనతా పార్టీ నాయకులకు కార్యకర్తలకు తాను ఎంతో రుణపడి ఉంటానని ప్రతి ఒక్క భారతీయ జనతా పార్టీ నాయకులు కార్యకర్తలు నా వెంట ఉంటూ విజయం కోసం అహర్నిశలు కృషి చేయాలి అని పత్రిక ముఖంగా అందరికీ తెలియజేస్తున్నానని తెలియజేశారు

# గ్రంథాలయ శాఖ చైర్మన్ సుహాసిని రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన 30 మంది బిఆర్ఎస్ నాయకులు

**తెలుగు వెలుగు వెల్దుర్తి మాసాయిపేట ప్రతినిధి నవంబర్ 29**

కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై పలువురు కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారని మెదక్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ చిలుముల సుహాసిని రెడ్డి అన్నారు. శనివారం శివంపేట్ మండలం సికింద్లపూర్ గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ అరుణ సురేందర్ రెడ్డి అనే తో సహా 30 మంది భారత రాష్ట్ర సమితి నాయకులు చిలుముల సుహాసిని రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో మూడోసారి జరిగినటువంటి అసెంబ్లీ ఎన్నికలలో తిరుగులేని ఘనవిజయాన్ని కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఎమ్మెల్యే అభ్యర్థులు తెలంగాణ రాష్ట్రంలో ఇంద్రమ్మ ప్రభుత్వం రవి చూడాలని ఉద్దేశంతోనే తెలంగాణ రాష్ట్ర ప్రజలు కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి మరి గెలిపించుకున్నారని కాంగ్రెస్ రాష్ట్ర ప్రజల కు అభివృద్ధి పతక సంక్షేమలను అమలు చేస్తామని హామీలను





నెరవేర్చడంలోని తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉన్నాడని ఆమె తెలియజేశారు డిసెంబర్లో జరగనున్న స్థానిక సంస్థ సర్పంచ్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీకి చెందిన సర్పంచ్ అభ్యర్థులను గెలిపించుకునే ప్రయత్నంలోనే ఉండాలని పర్వంతో సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎటువంటి కలతలు చెందకుండా మీ యొక్క గ్రామపంచాయతీ సర్పంచ్ అభ్యర్థులను గెలిపించుకొని గ్రామ పంచాయతీలను అభివృద్ధి చేసుకునే విధంగానే అందరం కృషి చేయాలని ప్రతిపక్ష నాయకులు కాంగ్రెస్ పార్టీపై ఎన్ని ఆరోపణలు చేసిన పట్టించుకోకుండా గత పది సంవత్సరాల లో చేయలేని అభివృద్ధి పనులను కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు అయి రెండు సంవత్సరాలు గడుపుతున్న తరుణంలో చేసిందని అలాంటి అభివృద్ధి పనులను చూసి ఓర్వలేకని ప్రతిపక్ష నాయకులు పరిపాలిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం పై ఆరోపణలు చేయడం సమఆరోపణలుదని కొనియాడారు


ఈ కార్యక్రమంలో పలు మండల గ్రామాల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యమానికి సంబంధంలేని వ్యక్తి ముఖ్యమంత్రిగా కొనసాగుతున్నారు

- చరిత్రలో నిలిచిపోయే చారిత్రక ఘట్టం దీక్షా దివస్
- వేములవాడ బిఆర్ఎస్ నాయకులు
- ఘనంగా దీక్ష దివస్ కార్యక్రమం

**తెలుగు వెలుగు ప్రతినిధి వేములవాడ**

తెలంగాణ ఉద్యమానికి సంబంధంలేని రేవంత్ రెడ్డి నేడు ముఖ్యమంత్రిగా కొనసాగుతున్నారని, చరిత్రలోనే నిలిచిపోయే చారిత్రక ఘట్టం దీక్షా దివస్ అని వేములవాడ బిఆర్ఎస్ నాయకులు అన్నారు. శనివారం వేములవాడ పట్టణంలో దీక్షా దివస్ ను పురస్కరించుకొని తెలంగాణ అమరవీరులను స్మరించుకుంటూ, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ ఉద్యమ పోరాట స్ఫూర్తిని చాటుతూ పట్టణంలోని చెక్కపల్లి చౌరస్తాలో గల తెలంగాణ తల్లి విగ్రహానికి బిఆర్ఎస్



నాయకులు పాలాభిషేకం చేసి పూలమాలవేశారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం రావడానికి ప్రధాన కారణమైన కెసిఆర్ ఆమరణదీక్ష శవయాత్ర నా, తెలంగాణ జైత్రయాత్ర నా అన్న విధంగా కొనసాగిందని, ప్రజలంతా రోడ్లపైకి వచ్చి స్వరాష్ట్రం కోసం సబ్బండ వర్గాల ప్రజలు నినదించిన తర్వాత డిసెంబర్ 9 న కేంద్ర మంత్రి చిదంబరం ప్రత్యేక రాష్ట్రాన్ని ప్రకటించారని, తర్వాత సీమాంధ్ర నాయకుల లాబీయింగ్ తో మళ్లీ డిసెంబర్ 23న కేంద్రం ప్రత్యేక తెలంగాణ ప్రకటనను వెనక్కి తీసుకోవడం వల్ల రాష్ట్ర విభజనను కేంద్రం ఆలస్యం చేయడం వల్ల 1200ల మంది విద్యార్థులు బలిదానం చేసుకున్నారని దానికి కాంగ్రెస్ పార్టీ ప్రధాన కారణమని తెలిపారు. నేటి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాడు సోనియా గాంధీని బలిదేవతగా అభివర్ణించారని, ఉద్యమంతో సంబంధం లేని వ్యక్తులు నేడు పాలకులుగా ఉండడం దురదృష్టకరమన్నారు. మలిదశ తెలంగాణ ఉద్యమానికి ఊపిరి పోసిన దీక్షా దివాస్ కార్యక్రమాన్ని కెసిఆర్ ఆమరణ నిరాహార దీక్ష చేపట్టి రాష్ట్రాన్ని తీసుకువచ్చారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్పర్సన్ రామతీర్థపు మాధవి రాజు, సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి,నిమ్మశెట్టి విజయ్,మారం కుమార్, గుడిసె సదానందం, సిరిగిరి చందు, జోగిని శంకర్, నీలం శేఖర్,ముద్రకోళ వెంకన్న, నీరటి మల్లేశం వార్డు నాయకులు, మైనార్టీ నాయకులు, యూత్ వింగ్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కేసీఆర్ ఆమరణ దీక్షతో ఢిల్లీని వణికించిన రోజు..

- కేసీఆర్ సచ్చుడో తెలంగాణ వచ్చుడో అంటూ దీక్షకు దిగిన రోజే దీక్షా దివాస్
- చావు నోట్లో తలపెట్టి తెలంగాణ సాధించాడు కేసీఆర్
- మాజీ శాసనసభ్యులు కోరుకంటి చందర్



**తెలుగు వెలుగు ప్రతినిధి గోదావరిఖని నవంబర్ 29:** తల్లి తెలంగాణకు వీరతిలకం దిద్ది... తెలంగాణ నలుదిశలను ఏకం చేసి ప్రత్యేక రాష్ట్రం వచ్చుడో.. కేసీఆర్ సచ్చుడో.. అని రణగర్జన చేసిన రోజే దీక్ష దీవస్ అని మాజీ శాసనసభ్యులు, పెద్దపల్లి జిల్లా బీ.ఆర్.ఎస్ పార్టీ అధ్యక్షులు కోరు కంటి చందర్ అన్నారు. దీక్ష దీవస్ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ శనివారం గోదావరిఖని ప్రధాన చౌరస్తాలో తెలంగాణ అమరవీరులకు నివాళులు అర్పించారు. తెలంగాణ తల్లి విగ్రహానికి పూల మాల వేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేసీఆర్ పోరాట స్ఫూర్తి మరువలేనిది.. అన్ని వర్గాలను ఒక్కత్తాటిపైకి తెచ్చి సకల జనుల సమ్మెతో ఢిల్లీ మెడలు వంచి తెలంగాణ సాధించారన్నారు. తెలంగాణ ఉద్యమకారులను ఎప్పటికీ మరువలేం చరిత్రలో మరచిపోలేని ఈరోజు నంబర్ 29 అన్నారు. తెలంగాణ కోసం కేసీఆర్ దీక్షకు దిగిన రోజు చరిత్రలో మర్చిపోలేన్నారు. ప్రతి తెలంగాణ బిడ్డ గుర్తుంచుకోవాల్సిన రోజు దీక్షా దివాస్ అన్నారు. కేసీఆర్ అలుపెరుగని పోరాటంతోనే తెలంగాణ సిద్ధించిందని, త్యాగాల పునాదుల మీద తెలంగాణ వచ్చిందని అన్నారు. తెలంగాణ ఉద్యమంలో అనేక రాస్తారోకోలు, ధర్నాలు, పోరాటాలు చేసి తెలంగాణ తెచ్చుకున్నామని ఇప్పుడున్న కాంగ్రెస్ అన్ని వర్గాల ప్రజలను ఇబ్బందులు పెడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కుమ్మరి శ్రీనివాస్, కల్వచర్ల కృష్ణ వేణీ, గాధం విజయ, జనగామ కవిత, సరోజినీ, బాదె అంజలి, చెలకలపల్లి శ్రీనివాస్, మేతుకు దేవరాజ్, బుర్రి వెంకటేష్, దొమ్మేటి వాసు, జక్కుల తిరుపతి, నారాయణదాసు మారుతి, నీరటీ శ్రీనివాస్, కోడి రామకృష్ణ, కిరన్ జీ, చింటూ, యాసర్ల తిమ్మెతి, ఓదేలు, ఆవునూరి వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

# భీమేశ్వర ఆలయంలో భక్తులకు ప్రశాంతంగా దర్శనాలు

- భక్తులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా చూసుకోవాలి
- ఆలయ ఉద్యోగులకు ఈవో సూచన
- భీమేశ్వర ఆలయంలో ఏర్పాట్లను పరిశీలించిన ఈవో



**తెలుగు వెలుగు ప్రతినిధి వేములవాడ**
వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి బాలాలయంగా రూపుదిద్దుకున్న భీమేశ్వరాలయంలో భక్తులు ప్రశాంతంగా స్వామివారిని దర్శించుకుంటున్నారని, భక్తులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా చూసుకోవాలని ఆలయ ఉద్యోగులను ఈవో ఎల్ రమాదేవి ఆదేశించారు. శనివారం భీమేశ్వరాలయంలో చేపట్టిన ఏర్పాట్లను సంబంధిత అధికారులతో కలిసి ఈవో పరిశీలించారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రారంభించిన సేవా టికెట్లు, క్యూలైన్లు, భక్తుల కోసం ఏర్పాటు చేసిన పలు సౌకర్యాలను పరిశీలించి, సిబ్బందికి పలు సూచనలు చేశారు. భీమేశ్వరాలయంలోని ఏర్పాట్లపై భక్తులను అడిగి తెలుసుకున్నారు. ఈవో వెంట ఆలయ ఇన్స్పెక్టర్ ఎడ్ల శివసాయి, అజయ్, ఎస్పీఎఫ్ ఎస్సై మహేందర్, ఆలయ ఉద్యోగులు,సిబ్బంది ఉన్నారు.

# బిసిలను నిండ ముంచిన కాంగ్రెస్ పార్టీ. గుంజపడుగు హరిప్రసాద్

**తెలుగు వెలుగు కరీంనగర్ నవంబర్ 29**

**బిసిలకు నలబై రెండు శాతం రిజర్వేషన్ పేరుతో ద్రోహం తలపెట్టింది.**
**కామారెడ్డి డిక్లరేషన్ పచ్చి మోసం.**
**కరీంనగర్ జిల్లాలో రోజు రోజుకు పెరుగుతున్న ఆదరణ.**
**ప్రజా సమస్యల పరిష్కార వేదిక తెలంగాణ జాగృతి.**
**కరీంనగర్ జాగృతిలో పలువురి చేరిక.**
**జిల్లా అధ్యక్షుడు తెలంగాణ జాగృతి**



కరీంనగర్ జిల్లా కార్యలయంలో జాగృతి సీనియర్ నాయకులు రంగరవేణి లక్ష్మణ్ ఆద్వర్యంలో సుభాష్ నగర్ ముదిరాజ్ సంఘం సీనియర్ నాయకులు బసవేణి రాజేందర్, జంగా సాగర్ పిట్టల వెంకటేష్, బోండ్ల అజయ్, బోయిని దిలీప్, అరిగే ప్రేమ్ సాగర్, కుంభం శివ తదితరులు జాగృతిలో చేరడం జరిగింది. వారందరికీ జిల్లా జాగృతి అధ్యక్షులు గుంజపడుగు హరిప్రసాద్ కండువాలు కప్పి జాగృతి లోకి ఆహ్వానించడం జరిగింది. ఈ సందర్భంగా ఎర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ కరీంనగర్ జిల్లాలో తెలంగాణ జాగృతి బలోపేతంలో భాగంగా ప్రజా సమస్యలపై జాగృతి అధ్యక్షురాలు కవిత నాయకత్వంలో పోరాటం చేయడం జరుగుతుందని కరీంనగర్ జిల్లాలో అన్ని వర్గాల ప్రజలు మద్దతుగా జాగృతిలో చేరటానికి ముందుకు వస్తున్నారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ బిసిలకు నలబై రెండు శాతం బీసీ రిజర్వేషన్ ఇవ్వకుండా మోసం చేస్తుందని, ఈ నయవంచన కాంగ్రెస్ పార్టీకి ఇప్పుడు జరుగుతున్న సర్పంచ్ ఎన్నికలలో బుద్ది చెప్పాలని అన్నారు.
బిసిల హక్కుల సాధన కోసం కవిత పోరాటం చేస్తుందని అన్నారు .బిసిలకు న్యాయంగా చట్టబద్ధంగా రిజర్వేషన్ ఇచ్చేంతవరకు తెలంగాణ జాగృతి కవిత నాయకత్వంలో పోరాటంలో చేయడం జరుగుతుందని జిల్లా అధ్యక్షులు గుంజపడుగు హరిప్రసాద్ అన్నారు.
ఈ కార్యక్రమంలో జిల్లా ఆదివాసి విభాగం అధ్యక్షులు కుతాడి శ్రీనివాస్, జాగృతి మహిళ విభాగం నాయకురాలు జంగ అపర్ణ, యువజన నాయకులు హుస్నాబాద్ రాజ్ కుమార్, జిల్లా నాయకులు గర్షకుర్తి విద్యాసాగర్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ నాయకుల ముఖ్య కార్యకర్తల సమావేశం. కాంగ్రెస్ అభ్యర్థిగా రవి.



**తెలుగు వెలుగు ప్రతినిధి మెదక్ నర్సాపూర్**
మెదక్ జిల్లా వెల్దుర్తి మండలం శేరిల్లా గ్రామంలో శనివారం కాంగ్రెస్ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో శనివారం నూతనంగా ఏర్పడిన శేరిలా గ్రామపంచాయతీ అభ్యర్థి ఎంపిక కోసం నిర్వహించిన ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ తరపున బంజ లావణ్య రవిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు వారు తెలిపారు. రేపు జరగబోయే ఎన్నికల్లో అత్యధిక మెజార్టీతో గెలిపించేందుకు కార్యకర్తలు కృషి చేస్తామని పేర్కొన్నారు. శేరిల్లా గ్రామాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తామని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో శేరిల్లా గ్రామ విలేజ్ అధ్యక్షుడు బంద దాకుల్ వెల్దుర్తి యాదవ్ యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఎరోల మహేష్ యాదవ్, ఎరువుల సత్యనారాయణ శ్రీనివాస్ కేకులు నెల్లూరు రఘుపతి చంద్రం సత్తయ్య నర్సింలు ఇతర కార్యకర్తలు పాల్గొన్నారు

# ఆర్థిక ఇబ్బందులను తట్టుకోలేక యువతి ఆత్మహత్య జమ్మికుంటలో విషాద ఘటన



**తెలుగు వెలుగు ప్రతినిధి జమ్మికుంట నవంబర్ 29**
జమ్మికుంటలో చోటుచేసుకున్న విషాద ఘటనలో ఆర్థిక ఇబ్బందులతో మనస్థాపానికి గురైన మహిళ ఒకరు మరణించడంతో కుటుంబంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. ఈ విషయాన్ని ఫిర్యాదుదారుడు గంగారపు చంద్రయ్య (తండ్రి: ఓదెలు, గ్రామం రామకృష్ణాపురం, మండలం మందమర్రి, జిల్లా మంచిర్యాల) పోలీసు స్టేషన్‌కి వచ్చి వివరించారు.
ఫిర్యాదుదారుడి ప్రకారం తన పెద్ద కుమార్తె పాతకాల విజయరాణి (భర్త కిరణ్ కుమార్, వయసు 35, గ్రామం కేశవాపూర్, జమ్మికుంట)ను 16 సంవత్సరాల క్రితం కిరణ్ కుమార్‌కు వివాహం చేసినట్లు తెలిపారు.
కిరణ్ పెయింటింగ్ పని చేస్తూ కుటుంబాన్ని నడుపుకుంటున్నాడని, వారికి ముగ్గురు కుమారులు ఉన్నారని చెప్పారు.
ఇటీవల కిరణ్ పనికి వచ్చే ఆదాయం ఇంటి ఖర్చులకు సరిపోవడం లేదని, ఈ కారణంగా విజయరాణి తీవ్ర ఆర్థిక ఒత్తిడిలో ఉండేదని చంద్రయ్య ఫిర్యాదులో పేర్కొన్నారు. నవంబర్ 27న తాను భార్యతో కలిసి తమ కూతురి ఇంటికి వెళ్లి పరిస్థితేలా ఉందో చూసుకున్నట్లు తెలిపారు.
నవంబర్ 28న ఉదయం 9 గంటల సమయంలో కుటుంబ సభ్యులందరూ ఇంటి ముందు గదిలో ఉండగా, విజయరాణి వెనుక గదిలో గడ్డి మందు తాగడం గమనించారని తెలిపారు. వెంటనే హుజురాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా, ప్రథమ చికిత్స అనంతరం మెరుగైన చికిత్స కోసం జమ్మికుంటలోని విజయసాయి హాస్పిటల్‌కు మార్చారు.అయితే తేదీ 29-11-2025 మధ్యాహ్నం 2 గంటల సమయంలో చికిత్స పొందుతూ విజయరాణి మరణించిందని చంద్రయ్య కన్నీటి పర్యంతమై తెలిపారు. కేవలం ఆర్థిక ఇబ్బందులతోనే తన కుమార్తె మనస్థాపానికి గురై ఈ దారుణ నిర్ణయం తీసుకున్నట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు.
పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించమని సీఐ రామకృష్ణ గౌడ్ తెలిపారు

# రాయల్ బ్రేక్స్ బేకరీపై చర్యలు తీసుకోవాలని

## మున్సిపల్ కమిషనర్‌కు వినతిపత్రం ఇచ్చిన చెల్పూరి రాము

**తెలుగు వెలుగు ప్రతినిధి జమ్మికుంట నవంబర్ 29**
జమ్మికుంట మున్సిపల్ పరిధిలో పనిచేస్తున్న రాయల్ బ్రేక్స్ బేకరీపై తక్షణ చర్యలు తీసుకోవాలని మున్సిపల్ కమిషనర్‌కు తెలంగాణ రైతు సంఘం నాయకులు వినతిపత్రం సమర్పించారు.



తెలంగాణ రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి చెల్పూరి రాము మాట్లాడుతూ జమ్మికుంట పట్టణంలోని శ్రీరామ హాస్పిటల్ పక్కనే రాయల్ బ్రేక్స్ పేరుతో నడుస్తున్న బేకరీ ఎలాంటి మాన్యుఫ్యాక్చరింగ్ అనుమతులు లేకుండా కేక్స్, పఫ్స్, బ్రెడ్స్, బిస్కెట్లు తయారు చేస్తోందని విమర్శించారు.
గతంలో ఈ బేకరీపై ఫుడ్ ఇన్స్పెక్టర్‌కి ఫిర్యాదు చేసిన సందర్భంగా, తనిఖీల్లో కాలం చెల్లిన కెమికల్స్ ఉపయోగిస్తున్నట్లు గుర్తించారని రాము పేర్కొన్నారు. వాటిని అక్కడికక్కడే పారబోసుతూ, ఇలాంటి నిబంధనల ఉల్లంఘన కొనసాగితే కఠిన చర్యలు తీసుకుంటామని ఫుడ్ ఇన్స్పెక్టర్ హెచ్చరించారని ఆయన తెలిపారు.
అయినా కూడా అనుమతులు లేకుండా మాన్యుఫ్యాక్చరింగ్ కొనసాగించడం తీవ్రంగా ఖండించిన రాము ఇలాంటి బేకరీలపై మున్సిపాలిటీ వెంటనే చట్టపరమైన చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ మేరకు మున్సిపల్ కమిషనర్‌కు వినతిపత్రం అందజేసినట్లు తెలిపారు.

# కుటుంబం కోసం సమయాన్ని కేటాయించాలి

- రామగుండం పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝా



**తెలుగు వెలుగు ప్రతినిధి గోదావరిఖని నవంబర్ 29:** తమ కుటుంబ క్షేమం కన్నా సమాజం క్షేమం కోసం నిరంతరం విధులు నిర్వహించేది పోలీసులు మాత్రమేనని, ప్రస్తుతం ఉద్యోగ విరమణ చేస్తున్న పోలీస్ అధికారులు కుటుంబసభ్యుల కోసం ఎక్కువ సమయం కేటాయించాలని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా అన్నారు. రామగుండం పోలీస్ కమిషనరేట్లో సుదీర్ఘకాలంగా విధులు నిర్వహించి ఉద్యోగ విరమణ పొందిన పోలీస్ అధికారిని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా శనివారం ఘనంగా సత్కరించారు. పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పదవీ విరమణ పొందిన పోలీస్ అధికారులు ఏ ఆర్ ఎస్ఐ ఫారికొద్దిన్, కమీషనరేట్ అర్మడ్ బెల్లంపల్లిని పోలీస్ కమిషనర్ పూలమాలలతో ఘనంగా సత్కరించడంతోపాటు జ్ఞాపికలను అందజేసారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ తమ కుటుంబ క్షేమం కన్నా సమాజం క్షేమం కోసం నిరంతరం విధులు నిర్వహించేది పోలీసులు మాత్రమేనన్నారు. ఉద్యోగ విరమణ చేస్తున్న పోలీస్ అధికారులు వారి విధి నిర్వహణ సమయంలో ఎన్నో ఒడిదుడుకులను ఎదుర్కోవ డంతోపాటు కొన్ని సమయాల్లో శాంతి భద్రతల పరిరక్షణ కోసం ప్రాణాలను సైతం లెక్క చేయకుండా విధులు నిర్వహించిన వారేనన్నారు. వీరు రేపటి తరం పోలీసులకు స్పూర్తిదాయకంగా నిలుస్తారని కొనియాడారు. ఉద్యోగ విరమణ చేసిన పోలీసు అధికారులు తమ ఆరోగ్యం కోసం నిరంతరం యోగ లేదా వ్యాయామాన్ని కొనసాగించడంతోపాటు ఇప్పటి నుండి వారి కుటుంబ సభ్యులతో సమయాన్ని కేటాయించాలని సుఖ సంతోషాలతో, ఆనందంగా జీవితం గడపాలని సీపీ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ అడ్మిన్ శ్రీనివాస్, ట్రాఫిక్ ఏసీపీ శ్రీనివాస్, ఏఓ శ్రీనివాస్, ఏఆర్ ఏసీపీ ప్రతాప్, ఇన్స్పెక్టర్ రాజేంద్ర ప్రసాద్, ఆర్ఐలు దామోదర్ మల్లేశం, రామగుండం పోలీస్ అధికారుల సంఘం అధ్యక్షులు బోర్ల కుంట పోచలింగంతోపాటు పదవీవిరమణ పొందిన పోలీస్ అధికారుల కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# వెల్దుర్తి గ్రామపంచాయతీ 3వవార్డ్ సభ్యుడిగా బరిలో ఉంటాను

- హనుమాద్రి శ్రీధర్ గౌడ్

**తెలుగు వెలుగు వెల్దుర్తి మాసాయిపేట ప్రతినిధి నవంబర్ 29**
గ్రామ పంచాయతీ వార్డు సభ్యుడుఅంటే ఊరిని లూటి చేసేటోడు కాదని ఊరి కోసం డ్యూటీ చేసే సభ్యుడని వెల్దుర్తి గ్రామపంచాయతీ 3వ వార్డు సభ్యుడిగా పోటీలో బరిలో ఉంటానని గతంలో కూడా నేను ఇదే వార్డులో వార్డు సభ్యుడిగా ఎన్నికై నా నని గత ఎన్నికలలో నాపై ఎంతో అభిమానంతో నన్ను గెలిపించుకున్న ఓటర్లు ఈసారి కూడా మళ్లీ అదే 3వ వార్డు లో నిలబడటం జరుగుతుందని మళ్లీ వారి దీవెనలు ఆశీర్వాదాలతో నన్ను మళ్లీ గెలిపించ కోవాలని 3వ వార్డు ఓటర్లను



కోరుకుంటున్నానని తెలియజేశారు వార్డ్ సభ్యులు పదవి కోసం కాదు ప్రజల పని చేసే వాడై ఉండాలి ఊరికోసం శ్రమించే నాయకుడుల ఉండాలి మీ 3 వార్డ్ అభ్యర్థి హనుమద్రి శ్రీధర్ గౌడ్ మాజీ 3వార్డ్ సభ్యులు ఓటు వేసి గెలిపించగలరని పత్రిక భృంగా అందరికీ కుతాభినందనలతో మూడవ వార్డ్ ఓటర్లు దయా గుణాలతో సరియైన వాడు సభ్యుని కోసం ఓటు వేసి మీయొక్క వార్డ్ అభివృద్ధి చేసుకునే విధంగానే మీరు ఓటు వేయాలని గతంలో మీ యొక్క వార్డ్ అభివృద్ధి చేశానని ఆ ప్రేమ అభిమానాలతో నాకు ఓటు వేసి మళ్లీ గెలిపించుకునే ప్రయత్నం చేయండి అని కోరుతున్నానని ఆయన తెలియజేశారు

# తిప్పాపురం గోశాలను తనిఖీ చేసిన ఈవో రమాదేవి

- గోవులకు అందిస్తున్న పశుగ్రాసం, ఆరోగ్య పరిస్థితిపై ఆరా

**తెలుగు వెలుగు ప్రతినిధి వేములవాడ**
వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం



తిప్పాపురం గోశాలను ఆలయ ఈవో ఎల్. రమాదేవి శనివారం తనిఖీ చేశారు. గోశాలలో గోవులకు అందిస్తున్న పశుగ్రాసం, మెడిసిన్లు,



వాటి ఆరోగ్య పరిస్థితి వంటి వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. చలికాలంలో గోవులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఈవో ఆదేశించారు. ఈ కార్యక్రమంలో గోశాల సూపరిండెంట్ విజయ్ కుమార్ సిబ్బంది ఉన్నారు.

# ఘనంగా ప్రారంభమైన జిల్లా స్థాయి బాల వైజ్ఞానిక ప్రదర్శన 2025- 26





**తెలుగు వెలుగు కరీంనగర్ నవంబర్ 29**
జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో కొత్తపల్లి లోని అల్ఫోర్స్ ఈ టెక్నో పాఠశాలలో 2025-26 సంవత్సర జిల్లాస్థాయి బాల వైజ్ఞానిక ప్రదర్శిన, ఇన్స్పైర్ అవార్డ్స్ మనాక్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి హాజరయ్యారు.

ఈ సందర్భంగా మాట్లాడుతూ గత 10 ఏళ్లుగా క్రమం తప్పకుండా మన జిల్లా నుండి సైన్స్ ఎగ్జిబిట్ లు రాష్ట్ర స్థాయిలో ఎంపిక కావడం, అక్కడి నుండి జాతీయస్థాయికి ఎంపిక కావడం మనందరికీ గర్వకారణం అని అన్నారు. ఏ జిల్లాలో లేని విధంగా కరీంనగర్ లో సైన్స్ మ్యూజియం ఉందని, ప్రభుత్వ, ప్రైవేట్ పిల్లలు ఎవరైనా మ్యూజియం సందర్శించవచ్చని పేర్కొన్నారు. ఆత్మనిర్భర్ భారత్ లో భాగంగా విద్యార్థులు బాలశాస్త్రవేత్తలుగా ఎదగడానికి ఎన్నో అవకాశాలు ఉన్నాయని కాబట్టి విద్యార్థులు ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలని తెలియజేశారు. మన దేశం కోసం, మన ప్రజల కోసం ఏం మంచి చేయగలుగుతామో ఆ దిశగా ఆలోచించడమే ఆత్మనిర్భర్ భారత్, వికసిత భారత్ లక్ష్యమన్నారు.
విద్యార్థులే దేశ భవిష్యత్తు కావున ఇప్పటి విద్యార్థుల ఆలోచనలు, ఆవిష్కరణలు, విలువలే భావి తరాలకు ఆదర్శంగా నిలుస్తాయని స్పష్టం చేశారు. వ్యవసాయాభివృద్ధి, ప్లాస్టిక్ నివారణ, పునరుత్పాదక శక్తి, శాస్త్ర సాంకేతికత, నీటి సంరక్షణ, ఆరోగ్యం - పరిశుభ్రత, గణిత నమూనాలు మొదలైన అంశాలలో ఈ విజ్ఞాన మేళ నిర్వహిస్తున్నామన్నారు.
మన వనరులను కాపాడుకోవడం, నీరు, ఆహారం, విద్యుత్ శక్తి మొదలైన వాటిని వృధా చేయకపోవడం మన నిత్యజీవితంలో భాగం కావాలన్నారు.
విద్యార్థుల విజ్ఞాన శాస్త్ర ఆలోచనలు ప్రపంచ స్థాయిలోనే ఉండాలని ఏమీ లేదని, మన చుట్టూ ఉన్న స్థానిక సమస్యల గురించి ఆలోచించడం, వాటిని గుర్తించడం, వాటి పరిష్కారం దిశగా ఆవిష్కరణలు చేయడం విద్యార్థుల ప్రధాన లక్ష్యంగా ఉండాలన్నారు. సమస్య పెద్దది కాకముందే గుర్తించి, దాన్ని తొలి దశలోనే పరిష్కరించడం వల్ల దానివల్ల ఏర్పడే దుష్పరిణామాలని తొలగించుకోగలుగుతామని స్పష్టం చేశారు. ప్రకృతిని తల్లిలాగా చూసుకుంటే, ప్రకృతి కూడా మంచి ఫలితాలను ఇస్తుందన్నారు. ప్రకృతితో మానవ జీవితం అనుసంధానించబడినప్పుడే నూతన ఆవిష్కరణలకు శాస్త్ర సాంకేతిక రంగ అభివృద్ధికి సార్ధకత ఉంటుందని ప్రకృతికి అనుగుణంగా జీవన విధానం ఏర్పరచుకొని భవిష్యత్ తరాలకు నూతన ఆవిష్కరణలను అందించాలని సూచించారు.
జిల్లా విద్యాశాఖాధికారి శ్రీరామ్ మొండయ్య మాట్లాడుతూ ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలన్నింటి నుంచి ఈ ప్రదర్శనలో భాగస్వామ్యం ఉండడం సంతోషదాయకమని పేర్కొన్నారు. విద్యార్థులు ప్రతి అంశాన్ని శాస్త్రీయ దృక్పథంతో పరిశీలించాలని, ఆలోచనల్,లో ప్రవర్తనలో వైజ్ఞానికత ఉండాలన్నారు. ఉపాధ్యాయులు కూడా పాఠశాలల్లోని విజ్ఞాన శాస్త్ర ప్రయోగశాలలను వినియోగిస్తూ విద్యార్థుల్లో శాస్త్రపరమైన ఆలోచనలు పెంపొందించడానికి కృషి చేయాలని సూచించారు.
అల్ఫోర్స్ విద్యాసంస్థల చైర్మన్ నరేందర్ రెడ్డి మాట్లాడుతూ భారత ప్రభుత్వం విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథం పెంపొందించడానికి, వారిని బాల శాస్త్రవేత్తలుగా రూపొందించడానికి ఇన్స్పైర్ పురస్కారాల పేరుతో అధిక నిధులు వెచ్చిస్తున్నదని, దానిని విద్యార్థులంతా సద్వినియోగం చేసుకోవాల్సిన అవసరం ఉందని తెలిపారు. సమాజం మొత్తం ఇంజనీరింగ్ వైపు, వైద్యరంగం వైపు మాత్రమే కాకుండా విజ్ఞాన శాస్త్రం వైపు కూడా దృష్టి సారించాలని, తద్వారా శాస్త్రవేత్తలుగా ఎదిగి భారతదేశ శాస్త్ర సాంకేతికతను మరింత ఉన్నత దిశకు తీసుకువెళ్లే ప్రయత్నం చేయాలని ఆయన సూచించారు.
జిల్లా సైన్స్ అధికారి జైపాల్ రెడ్డి మాట్లాడుతూ జిల్లాస్థాయిలో బాల వైజ్ఞానిక ప్రదర్శన కొరకు మొత్తం 807 సైన్స్ ఎగ్జిబిట్ లు, 126 ఇన్స్పైర్ మనక్ ఎగ్జిబిట్లు వచ్చాయని తెలిపారు. ఈ ప్రదర్శనలో ఏడు అంశాల్ని ప్రదర్శనకు పెట్టామని, ప్రతి అంశం నుంచి ఉత్తమంగా వచ్చిన ఒక ప్రదర్శనను రాష్ట్ర స్థాయికి పంపిస్తామని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో జిల్లా ఉమ్మడి పరీక్షల బోర్డు కార్యదర్శి ఎస్.భగవంతయ్య, సెక్టోరియల్ అధికారులు కర్ర అశోక్ రెడ్డి, ఆంజనేయులు, మిల్కూరి శ్రీనివాస్, కృపారాణి, కొత్తపల్లి మండల విద్యాశాఖాధికారి ఆనందం, అన్ని మండలాల మండల విద్యాశాఖాధికారులు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ సంఘాల నాయకులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆర్ఓ కేంద్రాలను తనిఖీ చేసిన వ్యయ పరిశీలకులు



**తెలుగు వెలుగు ప్రతినిధి రాజన్న సిరిసిల్ల**
గ్రామ పంచాయతీ ఎన్నికల్లో భాగంగా కోనరావుపేట మండలంలోని పలు ఆర్ఓ కేంద్రాలను ఎన్నికల వ్యయ పరిశీలకులు రాజ్ కుమార్ శనివారం తనిఖీ చేశారు. కోనరావుపేట మండలంలోని కొలనూరు, మల్కపేట, కోనరావుపేట ఆర్ఓ కేంద్రాలను తనిఖీ చేసి, ఆయా కేంద్రాల్లో అభ్యర్థులు దాఖలు చేసిన నామినేషన్లను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈవో వినోద్ కుమార్, నోడల్ అధికారి భారతి, ఎంపీడీఓ స్నిగ్ధ తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక సంస్థ సర్పంచ్ఎన్నికల్లో బి ఆర్ ఎస్ పార్టీసత్తా

**- కాంగ్రెస్ ప్రభుత్వానికి తెలియజెప్పాలి**
**- నర్సాపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే వాకిట సునీత లక్ష్మారెడ్డి**




**తెలుగు వెలుగు వెల్దుర్తి మాసాయిపేట ప్రతినిధి నవంబర్ 29**
డిసెంబర్ నెల జరగనున్న పంచాయతీ ఎన్నికల్లో బి ఆర్ ఎస్ మద్దతు సర్పంచ్ అభ్యర్థులు అత్యధిక స్థానాలు గెలుచుకొని మెదక్ జిల్లా నర్సాపూర్
నియోజకవర్గం లో మన పార్టీ సత్తా చాటలని ఎమ్మెల్యే నర్సాపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే వాకిటసునీత లక్ష్మారెడ్డి పేర్కొన్నారు. శనివారం సాయంత్రం కౌడిపల్లి మండలం కేంద్రం లో ని శ్రీ లక్ష్మి నర్సింహా గార్డెన్ లో ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి బి ఆర్ ఎస్ కార్యాకర్తల సమావేశం లో మాట్లాడుతూ బిఆర్ఎస్ కార్యకర్తలు, నాయకులు అధికారం లో లేమన్న ఆందోళన వద్దని, తాను ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ సహాయం అందిస్తామన్నారు. అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ఎండ కొడుతూ, ఇచ్చిన హామీలను నెరవేర్చని తీరును ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని సూచించారు. ఈ కార్యక్రమం లో మాజీ గ్రంధాలయ చైర్మన్ చంద్ర గౌడ్, బి ఆర్ ఎస్ నాయకులు సంతోష్ రెడ్డి కౌడిపల్లి మండల బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు రామ గౌడ్ మాజీ ఎంపీపీ రాజు నాయక్, మాజీ జడ్పీటీసీ కవిత అమర్ సింగ్,మాజీ వైస్ ఎంపీపీ నవీన్ గుప్తా, మాజీ సర్పంచ్ లు మాజీ ఎంపీటీసీ లు మాజీ ప్రజా ప్రతినిధులు గ్రామ పార్టీ అధ్యక్షులు సోషల్ మీడియా నాయకులు యువ నాయకులు బి ఆర్ ఎస్ పార్టీ కార్యకర్తసభ్యులు పాల్గొన్నారు.

## హత్య కేసులో ప్రధాన నిందితుడి అరెస్ట్...రిమాండ్ కు తరలింపు

**- వేములవాడ ఇంచార్జ్ డిఎస్పి నాగేంద్ర చారి**



**తెలుగు వెలుగు ప్రతినిధి వేములవాడ**
వేములవాడ అర్బన్ మండలం అగ్రహారం గుట్టల్లో మాజీ పీపుల్స్ వార్ గ్రూప్ దళ కమాండర్ బల్లెపు నరసయ్య అలియాస్ సిద్దయ్య అలియాస్ బాపిరెడ్డి హత్య కేసులో ప్రధాన నిందితుడు జక్కుల సంతోష్ ను అరెస్ట్ చేసి, రిమాండ్ కు తరలించినట్లు వేములవాడ ఇంచార్జ్ డీఎస్పీ నాగేంద్రచారి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా ఇంచార్జ్ డిఎస్పీ మాట్లాడుతూ రాజన్న సిరిసిల్ల జిల్లా తంగళ్లపల్లి మండలం గండి లచ్చుపెట్ గ్రామానికి చెందిన బల్లెపు నర్సయ్య అలియాస్ సిద్దయ్య అలియాస్ బాపిరెడ్డి అనే వ్యక్తి గతంలో పీపుల్స్ వార్ గ్రూప్‌లో దళ కమాండర్‌గా పనిచేసేవాడని,1999లో వీర్నపల్లి బస్టాండ్ వద్ద నర్సయ్య సహా దళ సభ్యులు వీర్నపల్లి కి చెందిన అంజయ్యను పోలీస్ ఇన్ ఫార్మర్ గా భావించి తుపాకీతో కాల్చి చంపిన ఘటనపై అప్పట్లో ఎల్లారెడ్డిపేట పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు అయ్యిందని, ఈఘటనపై అజంయ్య కుమారుడు జక్కుల సంతోష్ తన తండ్రిని చంపిన వ్యక్తిపై కక్ష్య పెంచుకున్నాడని, ఇటీవలి కాలంలో బల్లెపు నర్సయ్య ఒక యూట్యూబ్ ఛానల్‌కి ఇచ్చిన ఇంటర్వ్యూ చూసిన సంతోష్ మరింత కక్ష్య పెంచుకొని బల్లెపు నర్సయ్య తో ఒక రిపోర్టర్ గా పరిచయం పెంచుకొని గత మూడు నెలలుగా ఇంటర్వ్యూ చేస్తానని నమ్మించి ఇంటర్వ్యూ కోసం అగ్రహరం గ్రామానికి రావాలని బల్లెపు నర్సయ్య కు చెప్పగా నర్సయ్య ఈనెల 27న మధ్యాహ్నం ఇద్దరు అగ్రహారం గ్రామానికి చేరుకోగా సంతోష్ ముందే సిద్ధం చేసుకున్న పథకం ప్రకారం రాళ్లతో దాడి చేసి మృతుడిని అక్కడికక్కడే హత్య చేశాడని,ఈ ఘటనపై వేములవాడ టౌన్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసి ఆధునిక సాంకేతికతతో విచారణ చేపట్టి నిందితుడు జక్కుల సంతోష్‌ను అదుపులోకి తీసుకుని రిమాండ్‌కు తరలించడం జరిగిందని ఇంచార్జ్ డిఎస్పీ నాగేంద్రచారి తెలిపారు. ఈ కేసును విజయవంతంగా ఛేదించిన వేములవాడ పట్టణ సిఐ వీర ప్రసాద్, ఎస్సై రామ్మోహన్, పోలీస్ సిబ్బందిని డీఎస్పీ నాగేంద్రచారి అభినందించారు.

## బీడీ కార్మికులకు 26 రోజుల పని దినాలు కల్పించాలి

**- పరిశ్రమలపై ఆంక్షలు తొలగించి, జీఎస్టీ పన్ను తగ్గించాలి**
**- బీడీ కార్మికులకు నాణ్యమైన తునికాకు సరఫరా చేయాలి**
**- సిపిఐ జాతీయ నాయకులు చాడ వెంకటరెడ్డి**




**తెలుగు వెలుగు ప్రతినిధి వేములవాడ**
బీడీ కార్మికులకు 26 రోజుల పని దినాలు కల్పించాలని, పరిశ్రమలపై ఉన్న ఆంక్షలు తొలగించి జీఎస్టీ పన్నులను తగ్గించి, బీడీ కార్మికులకు నాణ్యమైన తునికాకు సరఫరా చేస్తూ, జిల్లాకొక బీడీ కార్మికుల సంక్షేమ ఆసుపత్రిని నిర్మించాలని సిపిఐ మాజీ శాసనసభ్యులు, జాతీయ నాయకులు చాడ వెంకటరెడ్డి అన్నారు. శనివారం వేములవాడ పట్టణంలోని ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్లో ఆల్ ఇండియా బీడీ, సిగరేట్ టోబాకో వర్కర్స్ ఫెడరేషన్ ఏఐటీయూసీ అనుబంధం, జాతీయ కౌన్సిల్ సమావేశాలను తెలంగాణ రాష్ట్ర ఏఐటీయూసీ ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ సంటి బాలరాజు జెండా ఆవిష్కరించి ప్రారంభించారు. ఈ జాతీయ కౌన్సిల్ సమావేశలకు ముఖ్య అతిథులుగా సిపిఐ మాజీ శాసనసభ్యులు జాతీయ నాయకులు చాడ వెంకటరెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ దేశంలో బీడీ పరిశ్రమలు 14 రాష్ట్రాలలో విస్తరించి ఉన్నాయని, ఏఐటీయూసీ ఆధ్వర్యంలో 1965 లో తెలంగాణ లో బీడీ వర్కర్స్ ఫెడరేషన్ ఏర్పాటు చేసి కార్మికులతో అనేక పోరాటాలు చేసి కనీస కూలీ, పిఎఫ్, బోనస్, ఆదివారంతో పాటు పండగ సెలవులు, కరువు భత్యం, పెన్షన్ సాధించుకున్నామని, ప్రధానంగా దేశంలో వెయ్యి బీడీలకు 300 రూపాయలు ఇవ్వాలని, పరిశ్రమలో కాంట్రాక్టు పద్ధతి రద్దు చేయాలని, పదవీవిరమణ అనంతరం గ్రాట్యూటీ డబ్బులు ఇవ్వాలని, ప్రతి జిల్లాలో సంక్షేమ దవాఖాణాలు ఏర్పాటు చేసి, సంక్షేమ పథకాలు అమలు చేయాలని, ఈపీఎఫ్ఓ ద్వారా కనీసం పెన్షన్ 5 వేలు ఇవ్వాలని, గతంలో మాదిరిగా వేతనాలు బ్యాంకు ద్వారా కాకుండా, చేతికి ఇవ్వాలని, రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల హామీలో చెప్పిన విధంగా 4 వేల జీవన భృతిని ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో దేశ వ్యాప్తంగా 14 రాష్ట్రాల జాతీయ కౌన్సిల్ సభ్యులతో పాటు సిపిఐ నాయకులు, కార్యకర్తలు బీడీ కార్మికులు పాల్గొన్నారు.

## కౌశిక్ రెడ్డి పేరు వింటేనే వణికిపోతున్న కాంగ్రెస్ శ్రేణులు



**- తాటాకు చప్పులకు భయపడమని, భౌతిక దాడులు చేస్తే ప్రతిదాడులు చేస్తామని హెచ్చరిక**

**తెలుగు వెలుగు ప్రతినిధి జమ్మికుంట నవంబర్ 29**
జమ్మికుంట: భారత రాష్ట్ర సమితి యువజన నాయకుడు మోరే మధు కాంగ్రెస్ శ్రేణుల ప్రవర్తనపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కౌశిక్ రెడ్డి పేరు వింటేనే కాంగ్రెస్ నాయకులు వణికిపోతున్నారని, సాధ్యం కాని హామీలు ఇచ్చి ప్రజలను మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పుడు విమర్శలను జీర్ణించుకోలేక భౌతిక దాడులకు దిగుతోందని మండిపడ్డారు.
తాటాకు చప్పులకూ భయపడమని, కాంగ్రెస్ శ్రేణులు దాడులు చేస్తే ప్రతిదాడులు తప్పవని హెచ్చరించిన మోరే మధు "ప్రభుత్వంలో ఉన్నాం, అధికారంలో ఉన్నాం" అని రెచ్చగొడుతున్న కాంగ్రెస్ నేతలకు ఇది సరైన తనిఖీ సమయం అని వ్యాఖ్యానించారు.
అలాగే, వార్డు మెంబర్‌గా కూడా ఓటమి చెందిన వ్యక్తికి ఏ ప్రోటోకాల్ ఉంది? అని ప్రశ్నించారు. అలాంటి వ్యక్తి నియోజకవర్గ అధికారిక కార్యక్రమాల్లో పాల్గొనడం కాంగ్రెస్ పార్టీ హద్దు దాటిన చర్య అని ఆయన తీవ్రంగా విమర్శించారు.
కౌశిక్ రెడ్డి ప్రభుత్వం ఇచ్చి మరిచిన హామీలను ఎండగడుతూ తీవ్ర విమర్శలు చేస్తున్నందుకు, ప్రజల్లో ఆయనకున్న ఆదరణను చూసి కాంగ్రెస్ నేతలు అసూయతో తట్టుకోలేక అసహనానికి గురవుతున్నారని మోరే మధు అన్నారు.
సాధ్యం కాని హామీలు ఇచ్చి, వాటిని ప్రశ్నిస్తే దాడులు చేయడం, దిష్టిబొమ్మలు దగ్ధం చేయడం కాంగ్రెస్ శ్రేణుల అసలు స్వభావమని పేర్కొన్నారు.
రాజకీయాల హుందాతనం గురించి మాట్లాడే కాంగ్రెస్ నాయకులు "సంతలో పశువులను కొన్నట్టుగా ఎమ్మెల్యేలను కొనుగోలు చేసి కోర్టుల వద్ద చివాట్లు తిన్న గతాన్ని మరచిపోవద్దు" అని గుర్తుచేశారు.
ఆత్మపరిశీలన చేసుకుని రాజకీయాల్లో మార్పు గురించి మాట్లాడాలని కాంగ్రెస్ నేతలకు హితవు పలికారు.

## విద్యార్థులు శాస్త్రీయ విద్యకై కొట్లాడాలి - సిపిఐ(ఎంఎల్) మాస్ లైన్ నేత నందిరామయ్య పిలుపు





**తెలుగు వెలుగు ప్రతినిధి కరీంనగర్ నవంబర్ 29**
కరీంనగర్ జిల్లా కేంద్రంలోని ఉర్దూ భవన్‌లో పిడిఎస్యు 23వ జిల్లా మహాసభలు శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఐ(ఎంఎల్) మాస్ లైన్ (ప్రజా పంథా) రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నందిరామయ్య మాట్లాడుతూ నేటి ఆశాస్త్రీయ విద్యావ్యవస్థ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలకు పరిష్కారం చూపడంలో విఫలమైందని తీవ్రంగా విమర్శించారు.ఆయన మాట్లాడుతూ, ప్రస్తుత విద్యావ్యవస్థ ప్రజల్లో మూఢనమ్మకాలను పెంచుతుందని, రైతులపై జరుగుతున్న అన్యాయాలు, స్త్రీ-పురుష అసమానతలు, స్త్రీలపై హింస వంటి సామాజిక సమస్యలను ఎదుర్కొనే శక్తిని విద్యార్థుల్లో పెంచడంలో విఫలమైందన్నారు.
"నేటి విద్యా పెట్టుబడిదారులకు గుమాస్తాలుగా పనిచేసే మనుషులను తయారు చేస్తోంది. స్వతంత్రంగా ఆలోచించనీయకుండా కేవలం వినడానికి, తల ఊపడానికి పనికివస్తోంది", అని వ్యాఖ్యానించారు.ఇలాంటి ఆశాస్త్రీయ విద్య సమాజాన్ని పురోభివృద్ధి చెందనివ్వదని నందిరామయ్య హెచ్చరించారు. శాస్త్రీయ విలువలు, శ్రమ గౌరవం, సామాజిక చైతన్యం కలిగించే విద్య కోసం ప్రతి విద్యార్థి పోరాడాలని పిలుపునిచ్చారు.పిడిఎస్యు నేతల ఆగ్రహం "విద్య పేదలకు దూరమవుతోంది" పిడిఎస్యు 23వ జిల్లా మహాసభలకు అంగిడి కుమార్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా పిడిఎస్యు రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు కాంపాటి పృథ్వీ, అనిల్ సాయిబోలా మాట్లాడుతూ విద్యారంగంలో రోజురోజుకీ సమస్యలు పెరిగిపోతున్నాయని,**పాలకులు వాటిపై దృష్టిపెట్టడం లేదని,**ఈ ధోరణితో పేద విద్యార్థులు చదువుకు దూరమవుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు."డబ్బు ఉన్నవారే చదువుకోవాలి అన్నట్టుగా పాలకుల ప్రవర్తన ఉంది. ఇది సమాజాన్ని వెనక్కి నెడుతుంది. విద్యను చేరుకోలేని పరిస్థితి పాలకుల వైఫల్యానికి నిదర్శనం" అని వారు విమర్శించారు.విద్య అందరికీ అందేలా పిడిఎస్యు ఆధ్వర్యంలో ఉద్యమాలు తప్పనిసరిగా కొనసాగుతాయని వారు స్పష్టం చేశారు.కార్యక్రమంలో పిడిఎస్యు జిల్లా ప్రధాన కార్యదర్శి ధీరజ్, ఉపాధ్యక్షులు కాగితపు పల్లవి, జిల్లా సహాయ కార్యదర్శి చిలుక శ్రీవాణి, కోశాధికారి తాళ్లపల్లి అంజి, జిల్లా కమిటీ సభ్యులు విష్ణు, అశోక్, వైష్ణవి, వెన్నెల, దుగ్యాల సందీప్, కేతిరి అరుణ్ తో పాటు పలువురు విద్యార్థులు పాల్గొన్నారు.

తెలుగు-వెలుగు

ఆదివారం నవంబర్ 30 2025

# చరిత్రలో నిలిచిపోయేలా కేసీఆర్ ఉద్యమం..

- దేశానికే తెలంగాణ దిక్సూచిగా నిలిపిన ఘనత కేసీఆర్‌దే
- బీఆర్ఎస్ పార్టీని ప్రజలకు దూరం చేసేలా కాంగ్రెస్ పన్నాగం
- ఇంకా అబద్దాలు...మోసాలను ఆపని కాంగ్రెస్ పాలకులు
- చరిత్ర తెలుసుకుంటనే చరిత్ర సృష్టిస్తామని గుర్తించాలే
- మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్





**తెలుగు వెలుగు ప్రతినిధి మంథని నవంబర్ 29**
తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఆనాడు మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ చేసిన ఉద్యమం చరిత్రలో నిలిచిపోతుందని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ అన్నారు. దీక్షా దివస్ సందర్భంగా పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని అమరవీరుల స్తూపం, తెలంగాణ తల్లి విగ్రహాలకు నివాళులు అర్పించారు, అనంతరం బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ చిత్రపటానికి మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్, జిల్లా అధ్యక్షుడు కోరుకంటి చందర్, మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి, గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ రఘువీర్ సింగ్ తోకలిసి ఆయన పాలాభిషేకం నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీ జెండా కింద ఉన్న సైనికులంతా గొప్పగా చెప్పుకునే రోజు ఇదేనని అన్నారు. ఆనాడు ఎలాంటి రక్తపాతాలు, లాఠీ చార్జీలు, కర్ఫ్యూలు లేకుండా ఉద్యమాన్ని ముందుకు తీసుకెళ్లి తెలంగాణ సాధించుకున్నామనే విషయాన్ని ప్రతి ఒక్కరు గుర్తించాలన్నారు. కాంగ్రెస్ పుణ్యాన 1200మంది విద్యార్థుల బలిదానాలు తప్ప ఎలాంటి సంఘటనలు జరుగలేదన్నారు. అయితే సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో పరిపాలన సాధ్యం కాదని, ఆంధ్రా తెలంగాణ కలిసి లేకుంటే చీకటే మిగులుతుందని, సముద్రం లేదని, నక్సలిజం పెరిగిపోయి అనేక ఇబ్బందులు పడుతారని మాట్లాడిన వారి చెప్ప చెల్లుమనేలా మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ పదేండ్లు గొప్పగా పరిపాలన చేశారని అన్నారు. అభివృద్ధి సంక్షేమంలో దేశానికే దిక్సూచిగా తెలంగాణా రాష్ట్రాన్ని నిలిపారని ఆయన అన్నారు. ఇప్పటికి అనేక గ్రామాల్లో బీఆర్ఎస్ కండువా వేసుకుని వెళ్లే ప్రజలు ఆశీర్వదించి ఆహ్వానిస్తున్నారనే విషయాన్ని మనం అర్థం చేసుకోవాలన్నారు. ఆనాడు బీఆర్ఎస్ పార్టీని ప్రజల నుంచి దూరం చేయాలని కాంగ్రెస్ పన్నిన పన్నాగంలో మనమంతా బలైపోయామని ఆవేదన వ్యక్తం చేశారు. ఆనాడు వారి దుష్ప్రచాలకు ధీటుగా జవాబు ఇవ్వలేకపోయామన్నారు. మన పార్టీకి, ఉద్యమానికి గొప్ప చరిత్ర ఉందని, ఆ చరిత్రను తెలుసుకుంటనే చరిత్ర సృష్టించగలుగుతామని అన్నారు. ఇప్పటికి కాంగ్రెస్ పాలకులు మనం వింటుండగానే మనం చూస్తుండగానే మోసం చేస్తున్నారని, అబద్దాలు మోసాలను ఇంకా ఆపడం లేదన్నారు. ఇప్పటికి మనకు ఏమీ అర్థం కాదు, మమ్మల్ని ఎవరూ ఎదురించలేరనే అహంకారంతోనే రాష్ట్రాన్ని విచ్చిన్నం చేస్తూ దివాలా దిశగా నడిపిస్తున్నారని అన్నారు. దీక్షాదివస్‌కు ఎంత చరిత్ర, ఎన్ని త్యాగాలు ఉన్నాయో తెలుసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఆనాడు రైలు రోకోలు, ఉద్యమాలు చేసి జైలుకు వెళ్లి వచ్చినవాళ్లు అనేక మంది ఉన్నారని, అయినా మనం అమాయకులమని మళ్లీ మళ్లీ మోసం చేస్తూనే ఉన్నారన్నారు. రెండు రోజుల క్రితం మహాముత్తారం మండలంలో ఓ సర్పంచ్ అభ్యర్థిని ఖారారు చేసుకుని తనవద్దకు వచ్చారని, అయితే చిన్న కాళేశ్వరం మీ నాయకుడు ఎందుకు పూర్తి చేయలేదని కాంగ్రెస్ నాయకులు ప్రశ్నిస్తున్నట్లు తనను అడిగారన్నారు. ఇంత అమాయకంగా ఉన్నాం కనుకనే మనల్నీ ఇంకా మోసం చేస్తున్నారని, 2008లో చిన్న కాళేశ్వరంకు శంఖుస్థాపన చేసిన సమయంలో మంథని ఎమ్మెల్యే మంత్రిగా ఉన్నారని, 2014వరకు మంత్రిగా ఉండి కూడా ఆ పనుల్లో ఇంచు చేయలేదన్నారు. అటుతర్వాత 2014లో తాను ఎమ్మెల్యేను అయ్యానని, ఒక ఎమ్మెల్యేగా ఆనాడు మంత్రి చిన్నకాళేశ్వరం ప్రాజెక్టుపై చిక్కుల్లో పెట్టిన సమస్యలను పరిష్కరించలేకపోయానన్నారు. కానీ రెండేళ్ల క్రితం మంత్రి అయిన తర్వాత జరిగిన ర్యాలీలో ఏడాదిలోపు చిన్న కాళేశ్వరం పూర్తి చేస్తానని ప్రకటించారని కానీ ఇప్పటి వరకు ఏ పని చేయలేదన్నారు. అంటే ఆనాడు మంత్రిగా ఆరేండ్లు, ఇప్పుడు రెండేళ్లు వృధా చేసినా కాంగ్రెస్సోళ్లకు కన్పించదు కానీ మనం అమాయకులం కాబట్టే ఏదో చిక్కు ప్రశ్న వేసి భయపెడుతే భయపడుతున్నారని ఆయన వాపోయారు. పదేళ్ల కాలంలో బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి, సంక్షేమ ఫలాలను వివరిస్తూ కాంగ్రెస్సోళ్లు తట్టుకోలేరనే విషయాన్ని ప్రతి కార్యకర్త గమనించాలన్నారు. ప్రతి కార్యకర్త దీక్షాదివస్ చరిత్రను తెలుకోవాలని ఆయన ఈసందర్భంగా పిలుపునిచ్చారు.

# బసవపున్నయ్యను టీడబ్ల్యూజేఎఫ్ జనరల్ సెక్రటరీగా పరిగణించొద్దు

- టీడబ్ల్యూజేఎఫ్ నుంచి అతనిని తొలగించాం
- ప్రభుత్వానికి, అధికారులకు టీడబ్ల్యూజేఎఫ్ నేతల ఫిర్యాదు



**హైదరాబాద్, నవంబర్ 29**
తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్(టీడబ్ల్యూజేఎఫ్) నుంచి తొలగించబడిన బసవపున్నయ్యను ఫెడరేషన్ ప్రధాన కార్యదర్శిగా పరిగణించవద్దని పలువురు టీడబ్ల్యూజేఎఫ్ వ్యవస్థాపక సభ్యులు ప్రభుత్వానికి, అధికారులకు విజ్ఞప్తి చేశారు.
బసవపున్నయ్యను ఇటీవల సంఘం నుంచి శాశ్వతంగా తొలగించామని, అయినప్పటికీ అతను ఇంకా తాను ప్రధానకార్యదర్శినని చెప్పుకుంటున్నాడని ఆరోపించారు. ఈ మేరకు శనివారం ఫెడరేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు, రాష్ట్ర కన్వీనింగ్ కమిటీ కన్వీనర్ మామిడి సోమయ్య, ఐఎఫ్ డబ్ల్యూజే జాతీయ కార్యదర్శి పులిపలుపుల ఆనందం, ఫెడరేషన్ కన్వీనింగ్ కమిటీ కో-కన్వీనర్లు వల్లాల జగన్, బండి విజయ్ కుమార్, తన్నీరు శ్రీనివాస్ తదితరులు రాష్ట్ర కార్మిక శాఖ కమీషనర్ కు, సంయుక్త కమీషనర్, రాష్ట్ర సమాచార పౌరసంబధాల శాఖ కమీషనర్ లకు, మీడియా అకాడెమీ కార్యదర్శి లకు ఫిర్యాదు పత్రాలను అందజేశారు. తమ సంఘానికి రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ఉన్న బసవపున్నయ్య చాలా రోజులుగా పలు అవకతవకలు,అక్రమాలకు సంఘం నియమ నిబంధనలకు వ్యతిరేకంగా చట్టవిరుద్ధమైన కార్యకలాపాలకు
పాల్పడుతున్నందున ఈనెల 15న రాష్ట్ర విస్తృత స్థాయి కార్యవర్గ,కౌన్సిల్ సమావేశంలో అతనిని సంఘం నుండి తొలగించడం జరిగిందని చెప్పారు. సంఘం బైలా ప్రకారం రెండు సంవత్సరాలకు ఒక సారి రాష్ట్ర మహాసభ(జనరల్ బాడీ మీటింగ్), ఎన్నికలు జరగాల్సి ఉండగా, రాష్ట్ర కమిటీ కాలపరిమితి ముగిసిపోయి ఏడాది కావస్తున్నప్పటికి జనరల్ బాడీ మీటింగ్ పెట్టకుండా, ఎన్నికలు జరపకుండా జనరల్ సెక్రటరీ జాప్యం చేశారని, రాష్ట్ర విస్తృత స్థాయి సమావేశం ఏర్పాటు చేయాలని రాష్ట్ర అధ్యక్షుడు ఐదారు నెలలుగా జనరల్ సెక్రటరీకి చాలా సార్లు చెప్పినప్పటికీ అతను పట్టించుకో లేదని అన్నారు. చివరికి గత సెప్టెంబర్ 22న జనరల్ సెక్రటరీకి అధ్యక్షుడు లిఖిత పూర్వక నోటీస్ పంపారని, ఆ నోటీసుకి జనరల్ సెక్రటరీ నుంచి ఎటువంటి సమాధానం రాలేదని, తిరిగి అక్టోబర్ 23న మరో లిఖిత పూర్వక నోటీసు పంపడం జరిగిందని, దానికి కూడా అతని నుంచి ఎలాంటి సమాధానం రాలేదని, చివరరగా నవంబర్ 6న మూడోసారి లిఖిత పూర్వక నోటీసు పంపానని,అయినా అతను మొండికేయడంతో నవంబర్ 12న లీగల్ నోటీస్ పంపడం జరిగిందని తెలిపారు. పదేళ్లు జనరల్ సెక్రటరీగా కొనసాగిన బసవపున్నయ్య పూర్తిగా సంఘం వ్యతిరేక చర్యలకు పాల్పడడమే కాకుండా గత పదేళ్లుగా సంఘం ఆర్థిక లావాదేవీలకు సంబంధించిన లెక్కలు చూపకుండా తప్పించుకునే ప్రయత్నం చేశారని వారు ఆరోపించారు. అందుకే అతనిపై క్రమశిక్షణ చర్యల కింద అతనిని సంఘం నుంచి శాశ్వతంగా తొలగించడం జరిగిందని, అదే విధంగా రాష్ట్ర కమిటీ కాలపరిమితి ముగిసినందున రాష్ట్ర కమిటీని పూర్తిగా రద్దు చేసి, రాష్ట్ర కన్వీనింగ్ కమిటీ ఏర్పాటు చేయడం జరిగిందని చెప్పారు. బసవపున్నయ్యకు టీడబ్ల్యూజే ఎఫ్ సంఘంతో ఎటువంటి సంబంధం లేదని, అతనిని ప్రధాన కార్యదర్శిగా గానీ, సంఘం సభ్యుడిగా గానీ పరిగణించవద్దని వారు ప్రభుత్వాన్ని, అధికారులను కోరారు.

# ఛలో సమాచారభవన్ కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

- టిడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర కన్వీనింగ్ కమిటీ కోకన్వీనర్, కరీంనగర్ జిల్లా కార్యదర్శి కె బాపురావు



**తెలుగు వెలుగు కరీంనగర్:**
జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ డిసెంబర్ 1న తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ తలపెట్టిన చలో సమాచార భవన్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని టిడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర కన్వినింగ్ కమిటీ కోకన్వీనర్, కరీంనగర్ జిల్లా కార్యదర్శి కె బాపురావు కోరారు. శనివారం ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేండ్లు కావస్తున్న జర్నలిస్టులకు సంబంధించిన సమస్యలు ఏ ఒక్కటీ పరిష్కారం కాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. కనీసం కొత్త అక్రెడిటేషన్ కార్డులు ఇచ్చే పరిస్థితి లేదన్నారు. ఇళ్లస్థలాల ఊసే లేదని, ఆరోగ్య భీమా పథకం అటకెక్కిందన్నారు. చిన్న మధ్య తరహా పత్రికలు సంక్షోభంలో పడ్డాయన్నారు. కొత్త అక్రెడిటేషన్ కార్డులు వెంటనే ఇవ్వాలని, ఆరోగ్య బీమా పథకాన్ని వెంటనే పునరుద్ధరించాలన్నారు. జర్నలిస్టులందరికీ ఇళ్లస్థలాలు మంజూరు చేయాలన్నారు. సంక్షోభంలో ఉన్న చిన్న, మధ్యతరహా పత్రికలను ఆదుకోవాలని, చిన్న, మధ్య తరహా పత్రికలను ఎంపానల్మెంట్ చేయాలన్నారు. అడ్వర్టయిజ్మెంట్ ల పెండింగ్ బిల్లులు వెంటనే ఇవ్వాలి. ఈ డిమాండ్ల సాధనకై డిసెంబర్ ఒకటిన జరిగే ధర్నాలో జర్నలిస్టులు అధిక సంఖ్యలో పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు.

# పిల్లలపై లైంగిక నేరాలకు పాల్పడితే కఠిన శిక్షలు

- పోక్సో కోర్టు పబ్లిక్ ప్రాసిక్యూటర్ పెంట శ్రీనివాస్




**తెలుగు వెలుగు ప్రతినిధి రాజన్న సిరిసిల్ల**
చిన్న పిల్లలపై లైంగిక నేరాలకు పాల్పడితే ఫోక్సో చట్టం ద్వారా కఠిన శిక్షలు విధించబడతాయని, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పిల్లల భద్రతపై అప్రమత్తంగా ఉండాలని, రాజన్న సిరిసిల్ల జిల్లా పోక్సో కోర్టు పబ్లిక్ ప్రాసిక్యూటర్ పెంట శ్రీనివాస్ అన్నారు.శనివారం జిల్లా ప్రధాన న్యాయమూర్తి పుష్పలత ఆదేశాలతో సిరిసిల్ల పట్టణంలోని మహర్షి ఉన్నత పాఠశాలలో పోక్సో చట్టంపై అవగాహన సదస్సును ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పిల్లలపై ఏ విధమైన వేధింపులకు, నేరాలకు పాల్పడిన చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోబడతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు బూర శ్వేత, లోక్ అదాలత్ సభ్యులు ఆడెపు వేణు,గుర్రం ఆంజనేయులు, అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ జ్యోతి, ప్యానెల్ అడ్వకేట్ అరుణ, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# అందోలు మగ్దూం మోహియుద్దీన్ ప్రెస్ అసోసియేషన్ ఏర్పాటు







**తెలుగు వెలుగు, సంగారెడ్డి ప్రతినిధి ప్రతినిధి**
సంగారెడ్డి జిల్లా ఆందోల్ నియోజకవర్గంలో మగ్దూం మోహియుద్ధీన్ ప్రెస్ అసోసియేషన్ శ్రీకారం చుట్టుకుంది. ఇందుకు సంబంధించి అసోసియేషన్ కమిటీని కూడా ఎన్నుకున్నారు. ఇందులో భాగంగా శుక్రవారం ప్రసిద్ధిగాంచిన వన దుర్గామాత ఆలయంలో రిజిస్ట్రేషన్ కు సంబంధించిన పత్రాలతో ఆ యూనియన్ విలేకరులు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారోత్సవంతో పాటు నూతనంగా ఎన్నికైన కమిటీ ప్రమాణస్వీకారం ఉత్సాహంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా గౌరవ అధ్యక్షులు చాపల సత్యం, నూతన అధ్యక్షులు మెట్టు రమేష్ మాట్లాడుతూ యూనియన్ బలోపేతానికి తమ వంతు కృషి చేస్తామని అలాగే విలేకరుల సమస్యల పరిష్కారం కోసం ఎంతటి ఉద్యమానైనా చేపడతామన్నారు. ప్రభుత్వపరంగా అందే జర్నలిస్టుల సంక్షేమ ఫలాలను యూనియన్ సభ్యులందరికి అందే విధంగా తమ వంతు కృషి చేస్తామని భరోసా ఇచ్చారు. ప్రస్తుతం జర్నలిస్టులపై, గ్రామీణ ప్రాంత విలేకరులపై సమాజంలో జరుగుతున్న దాడులు గాని అక్రమ కేసులను కానీ సహించేది లేదని పేర్కొన్నారు. తమ యూనియన్ విలేకరుల సమస్యల పట్ల పోరాటం చేస్తుందన్నారు. విలేకరులు ఒకవైపు ప్రజా సమస్యలను మరోవైపు ప్రభుత్వ వైఫల్యాలను అందరికీ తెలిసే విధంగా వార్తలను ప్రచురించాలని సూచించారు. ప్రజలకు ఉపయోగపడే విధంగా వార్తలు రాస్తూ గ్రామాల్లో ఉన్న సమస్యలను ప్రభుత్వానికి తెలియజేసే విధంగా వార్తలు ఇవ్వాలని వారు సూచించారు. త్వరలోనే జోగిపేట పట్టణంలో యూనియన్ కార్యాలయాన్ని ప్రారంభించబోతున్నామని వారు వెల్లడించారు.

**నూతన కమిటీ ఎన్నిక:**
ఈ కార్యక్రమంలో నూతనంగా ఎన్నికైన కమిటీ గౌరవాధ్యక్షులు చాపల సత్యం ముదిరాజ్ తో పాటు నూతన నూతన కమిటీ అధ్యక్షులు మెట్టు రమేష్, ఉపాధ్యక్షులు జెల్ల భాగయ్య, ప్రధాన కార్యదర్శి బేగారి దాసయ్య, సంయుక్త కార్యదర్శి మేకటి ప్రేమ్ కుమార్, కార్యదర్శి ప్రసాద్ గౌడ్, సహాయ కార్యదర్శి సుకుమార్, ప్రచార కార్యదర్శి మన్నే పోచయ్య, కోశాధికారి తమ్మలి సంగమేశ్వర్, మైనార్టీ సెల్ కార్యదర్శి షాహేద్ పాష, సలహాదారులు కూసంగి మహేష్, బుచ్చయ్య, కార్యవర్గ సభ్యులుగా మక్షుద్, ఖలీల్, నాగరాజు, దానంపల్లి సత్యం, ప్రభాకర్, మల్లేశం గౌడ్, రాజు, యాదగిరి, ప్రవీణ్ కుమార్, జయసింహ, సత్య కృష్ణ, తదితర పాత్రికేయ మిత్రులు పాల్గొన్నారు.

# హుజురాబాద్ చేనేత వస్త్రాలయము పోస్టర్ ఆవిష్కరణ.

- హుజురాబాద్ లో శ్రీ మార్కండేయ స్వామి మాలాధారణ దీక్షలకు భక్తులు కదలాలి.




**తెలుగు వెలుగు ప్రతినిధి హుజురాబాద్ నవంబర్ 29,**
హుజురాబాద్ లో శనివారం రోజు అఖిలభారత పద్మశాలి పురోహిత సంఘం మార్కండేయ స్వామి మాల ధారణ దీక్ష గురు స్వామి మార్గదర్శకులు పద్మ కులరత్న చిలుక నరసప్ప పద్మశాలి గురుస్వామి హుజురాబాద్ చేనేత సహకార సంఘంలో శ్రీ మార్కండేయ మాలధారణ దీక్షలో కొరకు ప్రచారంలో భాగంగా హుజురాబాద్ కు రావడం జరిగింది.10/12 2025 నుండి 21/01/2026 వరకు మార్కండేయ స్వామి జన్మదినం వరకు మాలలు వేసుకొని దీక్షను విరివింప చేయాలి. శ్రీ మార్కండేయ స్వామి రథయాత్రతో ముగుస్తుంది. ఇట్టి దీక్షలు స్త్రీలు పురుషులు, వయసు బేధం లేకుండా అన్ని కులంలో భక్తిపరులు వేసుకొని వచ్చును ఈ కార్యక్రమంలో చేనేత సంఘం అధ్యక్షులు ఎలిగేటి ఉపేందర్, ఉపాధ్యక్షులు వేముల యాదగిరి, సబ్బని రాజేంద్రప్రసాద్, తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం రాష్ట్ర కార్యదర్శి చిలుకమారి శ్రీనివాస్, ఇప్పకాయల సాగర్, మోషం వెంకన్న, ఇప్పనపల్లి చంద్రశేఖర్, కుడికాల సాయి, మైయకంరాజగోపాల్, అక్కెన సమ్మయ్య, రాజు, చేనేత సంఘం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ తెలుగు జాతీయ దినపత్రిక
తెలుగు-వెలుగు
ఆదివారం నవంబర్ 30 2025

## కామారెడ్డి డిక్లరేషన్ పేరుతో కాంగ్రెస్ నాటకం చేస్తోందని చిలకలగూడ చౌరస్తాలో బిజెపి తెలంగాణ రాష్ట్ర మోర్చా కోశాధికారి అకారం రమేష్ ఆధ్వర్యంలో రేవంత్ రెడ్డి చిత్రపటాన్ని దహనం చేస్తూ నిరసన తెలియజేశారు ,





**సికింద్రాబాద్ రిపోర్టర్ రాజు**
కామారెడ్డి డిక్లరేషన్ పేరుతో కాంగ్రెస్ నాటకం చేస్తోందని చిలకలగూడ చౌరస్తాలో బిజెపి తెలంగాణ రాష్ట్ర మోర్చా కోశాధికారి అకారం రమేష్ ఆధ్వర్యంలో రేవంత్ రెడ్డి చిత్రపటాన్ని దహనం చేస్తూ నిరసన తెలియజేశారు ,

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీసీలకు 42% రిజర్వేషన్ను కాంగ్రెస్ ప్రభుత్వం కేవలం మాటలకే పరిమితం అన్నారు బీసీ సబ్ ప్లాన్ ద్వారా ఏటా 20వేల కోట్ల ఖర్చు బూటకమని ఎంబీసీలకు ప్రత్యేక నిధులు కార్పొరేషన్లు నిర్వర్యం అన్నారు నామినేటెడ్ పదవుల్లో ప్రాధాన్యత ఇవ్వకుండా బీసీలకు అన్యాయం అన్నారు బీసీ యువతకు ప్రత్యేక రుణాలు దరఖాస్తులకే పరిమితం అని బీసీలను మోసం చేస్తున్న కాంగ్రెస్ కు పంచాయితీ ఎన్నికల్లో బుద్ధి చెప్తామని ఆగ్రహం వ్యక్తం చేశారు ,

ఈ కార్యక్రమానికి మహంకాళి జిల్లా బిజెపి అధ్యక్షులు భరత్ గౌడ్, మరియు కంటెస్టెంట్ ఎమ్మెల్యే మేకల సారంగపాణి అకారం రమేష్, శారదా మల్లేష్, కంది నాగేశ్వర్ రెడ్డి, అంబాల రాజేశ్వర్, హరి, రవి ప్రసాద్ పలువురు బిజెపి నాయకులు కార్యకర్తలు ప్రముఖులు పాల్గొన్నారు.

## చేగుంట మండల తపస్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఎన్నిక

**తెలుగు వెలుగు చేగుంట ప్రతినిధి నవంబర్ 29**
చేగుంట మండల తపస్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులుగా రావుల వెంకటేష్, తంగేళ్లపల్లి కృష్ణమూర్తి, ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు తపస్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు జిడ్డి ఎల్లం చల్లా లక్ష్మణ్ తెలిపారు. ఎన్నికైనటువంటి అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు




ఉపాధ్యాయ సమస్యలు పరిష్కరించడానికి నిరంతరం కృషి చేస్తామని, సంఘ విస్తరణకు కృషి చేస్తామని, మాపై నమ్మకం ఉంచి మమ్మల్ని ఎన్నుకున్న, తపస్ సంఘ సభ్యులందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సంఘ నాయకులు మల్లారెడ్డి, పట్లూరి యాదగిరి,దేశపతి కృష్ణమూర్తి ప్రభాకర్, బాలిశెట్టి రేఖ, సుమతి, అమరేశ్వరి, సంగీత, విజయలత, స్వరూప రాణి, మంజులత, నరసింహారెడ్డి,శ్రీనివాస్, నరేష్, చరణ్ దాస్, వేముల శ్రీనివాస్, రాధా, సరస్వతి, సంధ్యారాణి, ఉమాదేవి, శ్రీలత వీణ,శ్రీదేవి,వనిత, రేవతి,తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ చైతన్య టెక్నో స్కూల్ లక్సెట్టిపేట్

శ్రీ చైతన్య పాఠశాలలో ఘనంగా గ్రాండ్ పేరెంట్స్ హార్మోని కార్యక్రమం జరిగింది





పట్టణంలో గల శ్రీ చైతన్య టెక్నో స్కూల్ లక్సెట్టిపేట్ పాఠశాలలో ఘనంగా గ్రాండ్ పేరెంట్స్ ఉత్సవాలు జరగడం జరిగింది ఇది సోషల్ వీక్ సామాజిక భాగంగా నేడు పాఠశాలలో గ్రాండ్ సోషల్ వీక్ పేరెంట్స్ హార్మోని ప్రోగ్రాం జరిగింది దీనికి ప్రాథమిక పాఠశాలల విద్యార్థుల గ్రాండ్ పేరెంట్స్ ని ఆహ్వానించి వారిని పిల్లలచే సన్మానించారు అనంతరం విద్యార్థులు వివిధ రకాల నృత్యాలతో అలరించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ప్రిన్సిపాల్ మేడం అశ్విని గారు ప్రారంభించి గ్రాండ్ పేరెంట్స్ కి ఎలాంటి గౌరవ మర్యాదలు ఇవ్వాలో పిల్లలకు వివరించారు సామరస్య గా ఉండాలని పిల్లలు వారి వారి తాత అమ్మమ్మ నానమ్మ వారికి సేవా చేస్తూ ఎంతో వారి నుంచి నైతిక విలువలు నేర్చుకోవాలని మరియు నడుచుకోవాలని వివరించారు అశ్విని గారు అకాడమిక్ డీంఅకాడమిక్ డీన్ సుధీర్ గారు ప్రైమరీ ఇన్చార్జి శైలజ గారు వ్యాయామ ఉపాధ్యాయులు రమేష్ గారు విద్యార్థిని విద్యార్థులు అందరూ పాల్గొన్నారు ఇంత ఘనంగా నిర్వహించిన ఈ కార్యక్రమాన్ని పాఠశాల చైర్మన్ శ్రీధర్ గారు శ్రీవిద్య గారు జోనల్ ఏజీఎం అరవింద రెడ్డి గారు నాగరాజు గారు ఎంతగానో అభినందించారు

## మార్కెట్ కమిటీ చైర్మన్ ను కలసిన డైరెక్టర్ లు

**తెలుగు వెలుగు చేగుంట ప్రతినిధి నవంబర్ 29,**



నూతనంగా నియమితులైన చేగుంట ఎఎంసి మార్కెట్ ఛైర్మెన్ తాడేం వెంగళరావు ను మర్యాదపూర్వకంగా కలిస శాల్వతో సన్మానించిన డైరెక్టర్ లు ఈకార్యక్రమం డైరెక్టర్లు మొహమ్మద్ ముజామిల్, అన్నం ఆంజనేయులు, కాషాబోయిన శ్రీనివాస్ ఫకీర్ నాయక్,దొంతిరెడ్డ్ బల్ రెడ్డి మండల కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రటరీ కొండి శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు

## ఎంపీడీఓ కార్యాలయంలో, ఆర్డీఓ ఆధ్వర్యంలో ఎన్నికల సన్నాహక సమావేశం



**తెలుగు వెలుగు చేగుంట ప్రతినిధి నవంబర్ 29,**
త్వరలో జరగబోయే సర్పంచ్, వార్డు సభ్యుల ఎన్నికల నేపథ్యంలో స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో అన్ని గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, సిబ్బంది తో ఆర్డీఓ జయచంద్ర రెడ్డి సన్నాహక సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆర్డీఓ ఎన్నికల ప్రక్రియ సజావుగా జరిగేందుకు పలు సూచనలు చేశారు. నామినేషన్ పత్రాల పై అభ్యర్థుల సందేహాలను నివృత్తి చేస్తూ అన్ని విధాలుగా సహకరించాలని అన్నారు. నామినేషన్ ప్రక్రియ సజావుగా సాగడానికి క్లస్టర్ వారిగా ఏర్పాటు చేసిన కౌంటర్లలో పత్రాలను స్వీకరించాలని అన్నారు. పోలింగ్ బూత్ లలో ఓటర్లకు అవసరమైన సౌకర్యాలు కల్పించాలని, వయసు పై బడిన వారు, దివ్యంగుల కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. ఎన్నికలు సజావుగా, పారదర్శకంగా నిర్వహించడానికి, ఎలాంటి అవాంఛనీయ, అసాంఘిక సంఘటనలు జరగకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఎన్నికలు శాంతి పూర్వకంగా నిర్వహించడానికి నాయకులు, ప్రజలు తమ వంతు సహకారం అందించాలని ఆర్డీఓ జయచంద్రా రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ చిన్న రెడ్డి తహసీల్దార్ శివప్రసాద్ , ఆర్.ఐ, వివిధ గ్రామ పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## సిరా చుక్క మౌనం వహిస్తే మద్యం చుక్క రాజ్యమేలుతుంది

### గిరిజన విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు శ్రీనునాయక్

**తెలుగు వెలుగుపరిగి:నవంబర్ 29**
యువత రాజకీయాల్లోకి రావాలని రాజ్యాధికారం దక్కే వరకూ పోరాడాలని గిరిజన విద్యార్థి సంఘం వికారాబాద్ జిల్లా అధ్యక్షుడు శ్రీను నాయక్ అన్నారు. శనివారం గిరిజన విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో వాహన సదస్సు ఏర్పాటు చేసిన యువత ప్రభంజన సభకు ఆయన ముఖ్య రాజ్యా ధికారం దక్కేవరకూ పోరాడాలి



ఓట్లు పేదలవి, పాలన పెత్తందారులది
రైతుల పట్ల ప్రభుత్వాల మొసలి కన్నీరు
గిరిజన విద్యార్థి సంఘం వికారాబాద్ జిల్లా అధ్యక్షుడు శ్రీను నాయక్
అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కేంద్రంలో రాష్ట్రంలో పెత్తందార్ల పాలన ఉన్నంత కాలం పేద ప్రజలకు న్యాయం చేయాలని కాబట్టి గ్రామంలో ఉన్నటువంటి యువత రాజకీయాలలో చురుక పాత్ర పోషించి తమదైన శైలిలో గ్రామ అభివృద్ధిలో భాగంగా ఒక గ్రామాన్ని ఆదర్శంగా తీర్చి దిద్దాలంటే కేవలం యువత చేత్తోటే అవుతుంది కాబట్టి యావత్ రాష్ట్రంలో దేశంలో ఉన్నటువంటి యువత రాజకీయాలలో రావాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాం.శిరచుక్క మౌనం వహిస్తే మద్యం చుక్క రాజ్యమేలుతుంది మేధావులు మౌనం వహిస్తే మూరు?లు రాజ్యమేలుతారు కాబట్టి యువత మేలుకోండి రాజ్యాధికారం వైపు నడవండి రాజ్యాధికారం కోసం మన అభివృద్ధి కోసమే గ్రామంలో యువత రాజకీయాల్లో రావాలని మనస్ఫూర్తిగా కోరుతున్నామని తెలిపారు.

## పరిగి ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ

### పరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి

**తెలుగు వెలుగు పరిగి:నవంబర్ 29**
దీక్షా దివాస్ కార్యక్రమం సందర్భంగా తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి %దీ=రా% పార్టీ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు ఆనాడు ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధనలో అమరణ నిరాహార దీక్ష చేపట్టిన రోజు 2009 నవంబర్ 29న తెలంగాణ వచ్చుడో కేసీఆర్ చచ్చుడో అనే నినాదంతో అమరణ నిరాహార దీక్షా చేపట్టిన రోజును పురస్కరించుకోనీ శనివారం పరిగి ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగులకు పండ్లు పంపిణీ చేసిన పరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ప్రవీణ్ కుమార్ రెడ్డి,మాజీ ఎంపీపీ అరవింద్ రావు,పిఎసిఎస్ డైరెక్టర్ హనుమంత్ రెడ్డి, మాజీ కౌన్సిలర్లు మీర్ తాహెర్ అలీ, వారాల రవీంద్ర తదితరులు పాల్గొన్నారు.






## తెలంగాణ విజన్ డాక్యుమెంట్ 2047



డిసెంబర్ లో గ్లోబల్ సమ్మిట్ లో భాగంగా తెలంగాణ విజన్ డాక్యుమెంట్ 2047
– తెలంగాణ వ్యవసాయ రంగాన్ని ప్రపంచస్థాయికి తీసుకెళ్లేలా తెలంగాణ వ్యవసాయ – 2047 అగ్రిచాప్టర్ నివేదిక ఉండాలి.
– అధికారులకు కీలక సూచనలు చేసిన మంత్రి తుమ్మల

గత రెండు సంవత్సరాలలో తెలంగాణ ప్రభుత్వం వ్యవసాయరంగానికి ఇచ్చిన ప్రాధాన్యత దేశవ్యాప్తంగా ఆదర్శంగా నిలిచింది. రైతుల సంక్షేమాన్ని అత్యున్నత లక్ష్యంగా పెట్టుకున్న ప్రజా ప్రభుత్వం, బడ్జెట్‌లో సింహభాగాన్ని వ్యవసాయ రంగానికి కేటాయించి, రైతుల ఆర్థిక భద్రత కోసం దేశంలో ఎక్కడా లేని విధంగా రుణమాఫీని అమలు చేసింది. రైతుభరోసా పథకం ద్వారా ఎకరానికి 12,000 రూపాయల పెట్టుబడి సహాయం అందించడం ద్వారా రైతు కుటుంబాలకు ధైర్యం, స్థిరత్వం, పెట్టుబడి సామర్థ్యం అందించింది. కేంద్ర ప్రభుత్వంనుంచి పరిమిత మద్దతు మాత్రమే లభించినప్పటికీ, రాష్ట్ర ప్రభుత్వం అన్ని పంటలను మద్దతు ధరకు కొనుగోలు చేసి, రైతు పక్షపాత ప్రభుత్వమనే నమ్మకాన్ని మరింత బలపరిచింది.

ఈ నేపథ్యంలో, డిసెంబర్ నెలలో నిర్వహించనున్న గ్లోబల్ సమ్మిట్‌లో భాగంగా తెలంగాణ ప్రభుత్వం "విజన్ డాక్యుమెంట్ 2047"ను ఆవిష్కరించడానికి సిద్ధమవుతోంది. ఈ విజన్ డాక్యుమెంట్‌లో కీలక భాగంగా రూపొందుతున్న "తెలంగాణ వ్యవసాయ %–% 2047 అగ్రిచాప్టర్" భవిష్యత్తు వ్యవసాయ అభివృద్ధికి పునాది వేయనుంది. 2047 నాటికి తెలంగాణ వ్యవసాయం ఎలా ఉండాలి, దానికోసం ఏ విధమైన వ్యూహాలు, విధానాలు, మౌలిక సదుపాయాలు అవసరం, ఏ రంగాలు అత్యంత కీలకం అవుతాయి వంటి అంశాలన్నీ శాస్త్రీయంగా పరిశీలించి ఈ నివేదిక రూపొందించబడుతోంది. ఈ నివేదిక తయారీలో రాష్ట్రానికి చెందిన వ్యవసాయ, హార్టికల్చర్, రీసెర్చ్, మార్కెటింగ్ సంస్థల ఉన్నతాధికారులు, నిపుణులు సక్రియంగా పాల్గొంటున్నారు.

తుది నివేదికపై చర్చించడానికి నేడు ఉన్నతాధికారులు వ్యవసాయ, మార్కెటింగ్, హ్యాండ్లూమ్స్ %ఉ% టెక్స్టైల్స్ శాఖల మంత్రి శ్రీ తుమ్మల నాగేశ్వరరావు గారిని మరోసారి సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మంత్రిగారు నివేదికపై పలు కీలక సూచనలు చేస్తూ, 2047 నాటికి తెలంగాణను 3 ట్రిలియన్ ఎకానమీగా తీర్చిదిద్దే ప్రభుత్వ లక్ష్యంతో వ్యవసాయరంగం సరిసమానంగా అభివృద్ధి చెందాల్సిన అవసరాన్ని ప్రస్తావించారు. రైతు కేంద్రీకృత ప్రణాళికలు, రైతు ఆదాయం పెంపు, ఉత్పాదకతలో నాణ్యతా ప్రాముఖ్యత, వ్యవసాయ రంగంలో సాంకేతిక పరిజ్ఞాన వినియోగం వంటి అంశాలను ప్రధానంగా చేర్చాలని ఆయన అధికారులను ఆదేశించారు.

తెలంగాణలో వ్యవసాయ పరిశోధన మరియు విస్తరణ కార్యకలాపాలకు అపార అవకాశాలున్నాయని, వాటిని ప్రపంచ స్థాయికి తీసుకెళ్లే దిశగా ప్రణాళికలు రూపొందించాలని పేర్కొన్నారు. పంటల ఉత్పాదకత పెంపు, పంటల వైవిధ్యకరణ, వాతావరణ మార్పులకు అనుగుణంగా పంటల ప్రణాళిక (%ఎశ్రీఱఎ్ఖవ ంఎ్ఖతీ ఖస్త్రతీఱఎ్ఞబశ్రీబతీవ%), నీటి వినియోగ సామర్థ్య పెంపు, %జూతీవఎఱంఱశీఅ ఝ్ఖతీఎఱఅస్త్ర% వంటి ఆధునిక పద్ధతులను విస్తృతంగా ప్రోత్సహించాలని సూచించారు. ప్రపంచవ్యాప్తంగా వ్యవసాయ రంగంలో చోటుచేసుకుంటున్న కొత్త సాంకేతికతలను త్వరగా అన్వయించగలిగితే తెలంగాణ వ్యవసాయ రంగం మరింత శక్తివంతం అవుతుందని అన్నారు.

అలాగే, రైతులు పండించే ఉత్పత్తులకు మెరుగైన మార్కెటింగ్ అవకాశాలు కల్పించడం, విలువ జోడించే అగ్రి%–%ప్రాసెసింగ్ వ్యవస్థలను విస్తృతంగా అభివృద్ధి చేయడం అత్యంత కీలకమని మంత్రిగారు పేర్కొన్నారు. తెలంగాణను ప్రపంచస్థాయి విత్తనోత్పత్తి కేంద్రంగా అభివృద్ధి చేయడానికి గ్లోబల్ సీడ్ హబ్‌గా తీర్చిదిద్దాలని, నాణ్యమైన విత్తన ఉత్పత్తులు, సర్టిఫికేషన్ వ్యవస్థలు, ఎగుమతి ప్రమాణాలను మరింత బలోపేతం చేయాలని సూచించారు. అలాగే హార్టికల్చర్ మెగా క్లస్టర్లు ఏర్పాటు, వ్యవసాయ ఉత్పత్తుల ఎగుమతులను పెంచేందుకు ప్రత్యేక ట్రేడింగ్ వింగ్‌ల ఏర్పాటు, డిజిటల్ వాటర్ ఇంటెలిజెన్స్ డేటాబేస్‌లు, బయో%–%ఇన్ఫర్మేటిక్స్ సెంటర్లు వంటి ఆధునిక మౌలిక సదుపాయాల అభివృద్ధిని వేగవంతం చేయాలని ఆయన వివరించారు.

ఈ సమావేశంలో వ్యవసాయశాఖ సెక్రటరీ సురేంద్రమోహన్, వ్యవసాయ డైరెక్టర్ గోపి, హార్టికల్చర్ డైరెక్టర్ యాస్మిన్ బాషా, వ్యవసాయ వర్సిటీ వైస్ ఛాన్స్‌లర్ జానయ్య మరియు ఉద్యానవర్సిటీ వైస్ ఛాన్స్‌లర్ రాజిరెడ్డి పాల్గొన్నారు.

## ప్రకృతి వనరులపై కాంగ్రెస్ ప్రభుత్వం విధ్వంసరచన

**-ఇసుకమాఫియాకు అండగా ప్రజాప్రతినిధులు..**
**-గుంపుల చెక్ డ్యాంపై న్యాయవిచారణ చేపట్టాలి..**
**-ఎండుతున్న పంటలు..రైతులకు భరోసానిచ్చేదెవరు..**
**-బిజెపి రాష్ట్ర కార్యవర్గసభ్యులు సురేష్ రెడ్డి..**

ప్రకృతి వనరులను దోచుకోవడంలో గత బిఆర్ఎస్ పార్టీ అవలంభించిన విధ్వంస రచనను ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం కూడా కొనసాగిస్తోందని బిజెపి రాష్ట్ర కార్యవర్గసభ్యులు గొట్టిముక్కుల సురేష్ రెడ్డి అన్నారు. శనివారం ఆయన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మానేరు పరిరక్షణ సమితి జిల్లా అధ్యక్షుడు అంబటి కరుణాకర్ రెడ్డితో కలిసి మాట్లాడుతూ, బిఆర్ఎస్ ప్రభుత్వ హయాములో మానేరువాగులో జరుగుతున్న అక్రమ ఇసుకదందాకు వ్యతిరేకంగా నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ న్యాయస్థానంలో పోరాటం చేశామని, తమవాదనలతో ఏకీభవించిన న్యాయస్థానం సంబంధిత అధికారులకు రూ.50కోట్ల జరిమానా విధిస్తూ తీర్పు వెలువరించిందని తెలిపారు. ప్రస్తుతం కేసు సుప్రీంకోర్టులో పెండింగులో ఉందన్నవారు, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనంతరం ఇసుకదోపిడి మరింత పెరిగిందని విమర్శించారు. ప్రస్తుత పెద్దపల్లి ఎమ్మెల్యే మాజీ ఎమ్మెల్యే ఇద్దరూ తోడుదొంగలని, మానేరు పేరుచెప్పి రూ.కోట్లు కొల్లగొట్టారని ఆరోపించారు.

ఎవ్వరినీ వదిలిపెట్టం..
గుంపుల వద్ద చెక్ డ్యాం పేల్చివేసిన వారినెవ్వరినీ వదిలిపెట్టబోమని, న్యాయస్థానంలో దోషులుగా నిలబెడతామని హెచ్చరించారు. చెక్ డ్యాం పేల్చివేతపై న్యాయవిచారణ జరిపించడానికి ఎమ్మెల్యే విజయరమణారావు ఎందుకు వెనకాడుతున్నారని ప్రశ్నించారు. జిలెటిన్ స్టిక్స్ వినియోగించి పేల్చారని ఇరిగేషన్ అధికారులు లేదు నాణ్యతాలోపమని ప్రస్తుత ఎమ్మెల్యే, లేదు లేదు కాంగ్రెస్ నేతలే కూల్చారని బిఆర్ఎస్ నేతలు ఒకరిపై ఒకరు ప్రకటనలు చేయడం విడ్డూరంగా ఉందని ఎద్దేవా చేశారు. చెక్ డ్యామును పేల్చినట్టు ఆధారాలు ఉన్నప్పటికీ చర్యలు తీసుకోవడంలో ఉన్నతాధికారులు ఎందుకు తాత్సారం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

రైతుల కంట కనీరు తూడిచేదెవరు..
చెక్ డ్యాము పేల్చివేయడం వల్ల వాగులో చుక్కనీరు లేకుండా పోయిందని, పంటలకు కావాల్సిన నీరులేక రైతులు కన్నీరుమున్నీరవుతున్నారన్న వారు రైతులకు నీరెక్కడినుండి తెస్తారని నిలదీశారు. రైతుల కంట కన్నీరు తూడిచేదెవరన్నారు. రూ.వందలకోట్లు పెట్టి నిర్మిస్తున్న చెక్ డ్యాములపై అధికారుల పర్యవేక్షణ లేకపోవడం పట్ల తీవ్ర అసహనం తెలిపారు. ప్రభుత్వం వెంటనే స్పందించి చెక్ డ్యామును పేల్చిన వారిని గుర్తించి చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని సురేష్ రెడ్డి స్పష్టం చేశారు.

# అంకుషాపూర్ లో ఘనంగా పౌర హక్కుల దినోత్సవం

● ప్రభుత్వ పరమైన ఫలాలు పొందడం మీ హక్కు

● విజిలెన్స్ కమిటీ మెంబర్స్ తాల్క రాములు

ఘట్కేసర్ మున్సిపాలిటీ అంకుషాపూర్ లో మున్సిపల్ వార్డ్ ఆఫీస్ పరిధిలో ఏర్పాటు చేసిన పౌర హక్కుల దినోత్సవ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ఆర్ ఐ కావ్య రెడ్డి పాల్గొని అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఆర్ఐ మాట్లాడుతూ చదువు లేక ప్రభుత్వ పథకాల పట్ల అవగాహన లేక ఎన్నో ప్రభుత్వ పథకాలకు ఎస్సీ,ఎస్టీ ప్రజలు దూరమవుతున్నారని,భారత రాజ్యాంగం నందు పొందుపరచిన రిజర్వేషన్లు,ప్రత్యేకంగా




కేటాయించిన పథకాలు పొందడం కూడా మీ హక్కుగా భావించాలని తెలియజేశారు. ఆధార్ కార్డులు రేషన్ కార్డులు మరియు ఇళ్ల పట్టాల గురించి అడిగి తెలుసుకున్నారు. మీ అవసరాలను అర్జీ రూపంలో తీసుకొని వచ్చిన ఎడల చట్టపరిధిలో మీకు న్యాయం చేయగలనని చెప్పారు. ఈ సందర్భంగా విజిలెన్స్ కమిటీ మెంబర్ తాల్క రాములు మాట్లాడుతూ ప్రతి ఒక్క మనిషికి రాజ్యాంగపరంగా జీవించే హక్కు ఉందని ఇతరుల స్వేచ్ఛకు భంగం కలగనంత వరకు మీ స్వేచ్ఛను ఉపయోగించుకోవచ్చని తెలియజేశారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాజ్యాంగం నందు పొందుపరిచిన ఫలాలను ఉపయోగించుకొని ప్రతి ఒక్క పేద విద్యార్థి అభివృద్ధి చెందాలని సూచించారు. పిల్లలు తన తల్లి దగ్గర ఎలాగైతే మారాం చేసి తన కోర్కెలను తీర్చుకుంటారో అదే విధంగా పేద ప్రజలు ప్రభుత్వం దగ్గర తమకు వచ్చిన పథకాలను అడిగి తీసుకునే హక్కు ఉందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ ధన్య నాయక్,జీ పీ వో శ్రావణ్,వి ఆర్ ఏ మేడబోయిన బాలరాజు,జహీరుద్దీన్,గ్రామ ప్రజలు,మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# దీక్షా దివస్ తోనే చరిత్ర మలుపు తిప్పిన రోజు

● ఒక బక్కపలుచని వాడి దీక్ష యావత్ తెలంగాణను ఏకం చేసింది

యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన బిఆర్ఎస్ పార్టీ దీక్ష దివస్ కార్యక్రమంలో మాజీ మంత్రి సూర్యాపేట ఎమ్మెల్యే గుంతకండ్ల జగదీష్ రెడ్డి మరియు మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి,బిఆర్ఎస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు చింతల వెంకటేశ్వర్ రెడ్డి పాల్గొని మాట్లాడుతూ దీక్ష దివస్ అంటేనే చరిత్ర 29 నవంబర్ 2009 మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ చేపట్టిన దీక్ష దివస్ తోనే చరిత్ర మలుపు తిప్పిన రోజు తెలంగాణ రాష్ట్రం కోసం మన ఉద్యమ నేత చావో రేవో అంటూ సమర శంకరం పూరించిన రోజు ఈరోజు ఈ సందర్భంగా కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేయడం జరిగింది. 29 నవంబర్ 2009 తెలంగాణ రాష్ట్ర సాధనకు ముఖ్య బీజం పడిన రోజు. ఒక్క బక్కపలుచనివాడి దీక్ష యావత్ తెలంగాణను ఏకం చేసింది. ఢిల్లీ కోటలను




బద్దలు కొట్టింది. ఆంధ్రా నాయకుల కుట్రలను కుదిపేసింది. దేశమే తెలంగాణ దిక్కు చూసేలా చేసిందని,చివరికి తెలంగాణను తెచ్చిపెట్టిందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యేలు గాదారి కిషోర్,బూడిద బిక్షమయ్య గౌడ్,గొంగిడి సునీత మహేందర్ రెడ్డి,కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి,మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ ఎలిమినేటి సందీప్




రెడ్డి,మాజీ మండల అధ్యక్షులు,మాజీ జెడ్పీటీసీలు,మాజీ ఎంపీపీలు,మాజీ సర్పంచులు మాజీ మున్సిపల్ ఛైర్మన్లు,మాజీ మున్సిపల్ కౌన్సిలర్స్,గ్రామ శాఖ అధ్యక్షులు,సింగిల్ విండో చైర్మన్ లు,పార్టీ కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

# ముసాయిదా విత్తన చట్టంపై అభిప్రాయ సేకరణ ,

● మంచిర్యాల జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) పి.చంద్రయ్య,

కేంద్ర ప్రభుత్వం పాత విత్తన చట్టం - 1966 ను మార్చి నూతన విత్తన చట్టం - 2025 తీసుకురావాలనే ఆలోచనతో ప్రతిపాదించిన ముసాయిదాపై అందరి భాగస్వామ్యంతో అభిప్రాయ సేకరణ చేపట్టడం జరుగుతుందని మంచిర్యాల జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) పి.చంద్రయ్య అన్నారు. శనివారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భావన సమావేశ మందిరంలో నిర్వహించిన ముసాయిదా విత్తన చట్టంపై అభిప్రాయ సేకరణ కార్యక్రమానికి మంచిర్యాల జిల్లా వ్యవసాయ అధికారి సురేఖ, బెల్లంపల్లి కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్త మహేష్ లతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు(రెవెన్యూ) కలెక్టర్ పి. చంద్రయ్య, మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం



ప్రతిపాదించిన నూతన విత్తన చట్టం 2025 ముసాయిదాపై అందరి భాగస్వామ్యంతో అభిప్రాయ సేకరణ చేపట్టడం జరుగుతుందని తెలిపారు. మంచిర్యాల జిల్లాలోని సహాయ వ్యవసాయ సంచాలకులు, అన్ని మండలాల వ్యవసాయ అధికారులు, వ్యవసాయ విస్తరణ అధికారులు, ఆదర్శ రైతులు, సేంద్రియ వ్యవసాయం చేస్తున్న రైతులు, విత్తన



డీలర్లు, ఎఫ్.పి.ఓ. సభ్యులకు అవగాహన కల్పించి, అభిప్రాయ సేకరణ వివరాలను ప్రభుత్వానికి నివేదిక సమర్పించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## భూపతిపేట చెకపోస్ట్ ను సందర్శించిన మహబూబాబాద్ జిల్లా ఎస్పీ డా.శబరీష్...



మహబూబాబాద్ జిల్లాలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికలు శాంతియుతంగా, ఎటువంటి అవాంఛనీయ ఘటనలు లేకుండా సాగేందుకు జిల్లా పోలీసులు అన్ని భద్రతా ఏర్పాట్లు పూర్తిచేసినట్టు జిల్లా ఎస్పీ డా. శబరీష్ అన్నారు.

ఎన్నికల సమయంలో జరిగే అక్రమ రవాణా నగదు పంపిణీ మద్యం సరఫరా వంటి చట్టవిరుద్ధ చర్యలను అరికట్టేందుకు జిల్లా సరిహద్దులో చెక్‌పోస్టులు ఏర్పాటు చేయడం జరిగింది అన్నారు. చెక్‌పోస్టుల వద్ద 24 గంటలు పోలీస్ సిబ్బంది డ్యూటీలో ఉంటూ, వాహనాలు %-% వ్యక్తులను క్షుణ్ణంగా తనిఖీ చేస్తారు. చట్టాన్ని ఉల్లంఘించే ప్రయత్నాలను ముందుగానే నిరోధించేందుకు ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేసారన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో రాత్రి గస్తీలు, సర్ప్రైజ్ చెకింగ్ మరియు నిరంతర పర్యవేక్షణ ను మరింత బలపరిచినట్టు ఎస్పీ పేర్కొన్నారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి ఉల్లంఘనలపై తక్షణ చర్యలకు వెనుకాడబోమని ఆయన స్పష్టం చేశారు. ఎన్నికల ప్రక్రియ పారదర్శకంగా సాగేందుకు ప్రజలు పోలీసులకు పూర్తిగా సహకరించాలని, అనుమానాస్పద కదలికలు గమనించిన వెంటనే 100కు కానీ సమీప పోలీస్ స్టేషన్‌కు సమాచారం ఇవ్వాలని ఎస్పీ విజ్ఞప్తి చేశారు.

## సీనియర్ సిటిజెన్స్ ఆధ్వర్యంలో రాజ్యాంగ వారోత్సవాలు



తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజెన్స్ అసోసియేషన్ జగిత్యాల జిల్లా శాఖ ఆధ్వర్యంలో రాజ్యాంగ ఆమోద వారోత్సవాలు నిర్వహిస్తూ అవగాహన కల్పిస్తున్నారు. శనివారం వారోత్చవాల్లో భాగంగా వివిధ సంఘాలకు జిల్లా సీనియర్ సిటిజెన్స్ కౌన్సిలింగ్ కేంద్రం సమావేశ మందిరంలో జిల్లా అధ్యక్షులు హరి అశోక్ కుమార్ అవగాహన కల్పించారు.

ఈ సందర్బంగా హరి అశోక్ కుమార్ వివిధ సంఘాల ప్రతినిధులకు రాజ్యాంగం పుస్తకాలు అందజేశారు. అనంతరం అయన మాట్లాడుతూ దేశానికి స్వాతంత్ర్య ము వచ్చి 75 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ప్రతి ఇంటి మీద జాతీయ జెండాను ఎగురవేసినట్లు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతి ఇంటికి రాజ్యాంగం పుస్తకాన్ని కానుక గా ఇవ్వాలన్నారు. కుటుంబంను యూనిట్ గా తీసుకొని తల్లిదండ్రులు తమ పిల్లలకు రాజ్యాంగం మీద అవగాహన కల్పించాలని,రాష్ట్ర ప్రభుత్వం విద్యాసంస్థల్లో విద్యార్థి సంఘాలకు ఎన్నికలు నిర్వహించి విద్యార్థి దశ లోనే ప్రజాస్వామ్యం రాజ్యాంగం పైన అవగాహన చైతన్య ము కలిగించాలన్నారు. ప్రభుత్వం కేజీ నుంచి పీజీ వరకు రాజ్యాంగం ను పాఠ్యంశముగా ప్రవేశపెట్టాలని కోరారు. ఈ కార్యక్రమం లో సీనియర్ సిటిజెన్స్ జిల్లా ప్రధాన కార్యదర్శి గౌరి శెట్టి విశ్వనాతం,రాష్ట్ర ఉపాధ్యక్షులు పి. సి. హన్మంత్ రెడ్డి,కోశాధికారి వెల్ముల ప్రకాష్ రావు,రిటైర్డ్ జిల్లా అటవీ శాఖ అధికారి పూసాల అశోక్ రావు, మైనారిటీ నేతలు ఎం.డి. యాకూబ్,పుత్రయ్య,మహిళా జేఏ సీ జిల్లా నేతలు కస్తూరి శ్రీమంజరి, గంగ%శీ% జలజ, సింగం పద్మ, బక్కశెట్టి లక్ష్మి, సీనియర్ సిటిజన్స్ కమిటీ జిల్లా మెంబర్ పబ్బా శివానందం,విద్యార్థి జేఏసి ఉమ్మడి జిల్లా అధ్యక్షులు ధోనూరి భూమాచారి,యువజన జేఏ సీ జిల్లా నేతలు కూసరి అనిల్ కుమార్,పంబాల రామ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## మధిర ఎస్సీ కాలనీ సంబంధించిన, అంబరు పేట వెళ్లే దారిలో,, ట్యాంక్బండ్ కి పక్కన ఉన్నటువంటి స్మశాన వాటికను శుభ్రం చేయాలి..



మేకల రాజా ఎంఆర్పిఎస్ మధిరలిమండల ప్రెసిడెంట్

మధిర ఎస్సీ కాలనీ సంబంధించినటువంటి స్మశాన వాటిక దట్టమైన చెట్లతో నిండి ఉన్నది. కనీసం పోవడానికి కూడా దారి లేకుండా పిచ్చి చెట్లతో నిండి ఉన్నది. కొన్ని రోజుల క్రింద కూడా మున్సిపల్ కమిషనర్ గారితో తెలియజేయడం జరిగింది,, దీనికి ఎందుకు ఇంత నిర్లక్ష్యం వహిస్తున్నారు. కావున, ఇప్పటికైనా చొరవ తీసుకొని మున్సిపల్ కమిషనర్ గారు మా ఎస్సీ కాలనీ సంబంధించిన స్మశాన వాటిక శుభ్రం చేయగలరని కోరుతున్నాము..

మేకల రాజా మాదిగ,ఎంఆర్పిఎస్ మధిర మండల అధ్యక్షులు.

ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు

జహంగీర్

రాజారత్నం మాదిగ.

## ఉపాధ్యాయుడి కుటుంబానికి పిఆర్టియు టిఎస్ సంఘం చేయూత



జగిత్యాల జిల్లా ఇబ్రహింపట్నం మండల్ మండల పరిషత్ పాఠశాల కేశాపూర్ లో పనిచేయుచున్న ఆవుల రవి సెకండరీ గ్రేడ్ టీచర్ తేది. 12-11-2025 రోజున దురదృష్టవశాత్తు రోడ్డు ప్రమాదంలో మరణించగా,పిఆర్టియు టిఎస్ సంఘ సంక్షేమ నిధి నుండి,వారి కుటుంబానికి ఈరోజు ఒక లక్ష రూపాయల(1,00,000/-) చెక్కును అందజేసిన పిఆర్టియు టిఎస్ జగిత్యాల జిల్లా శాఖ అధ్యక్షులు ఆనందరావు,జిల్లా అసోసియేట్ అధ్యక్షులు కన్నవేణి మల్లారెడ్డి ఈ కార్యక్రమంలో ఇబ్రహీంపట్నం మండల శాఖ ప్రధాన కార్యదర్శి వెంకటేశ్వర రావు,మండల అసోసియేట్ అధ్యక్షులు శివ కళ్యాణ్ పాల్గొన్నారు.

## ఇల్లూరు గ్రామ పంచాయతీలో కాంగ్రెస్ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేసిన కోట మరియమ్మ గారు...





ఇల్లూరు గ్రామ పంచాయతీ ఎన్నికల సందర్భంగా డిప్యూటీ సీఎం మల్లు.భట్టి విక్రమార్క గారి ఆశీస్సులతో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా కోట.అంజయ్య గారి భార్య కోట మరియమ్మ గారు నేడు నామినేషన్ దాఖలు చేశారు.

నామినేషన్ సందర్భంగా పార్టీ నాయకులు, స్థానిక మహిళా సంఘాలు, యువత పెద్ద ఎత్తున హాజరై మద్దతు పలికారు. గ్రామ అభివృద్ధికి కట్టుబడి పనిచేస్తానని, ప్రజలు విశ్వసించి అవకాశం ఇస్తే పంచాయతీని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతానని కోట మరియమ్మ గారు తెలిపారు.

‹ Editor Gunnala Anil Reddy Adress: Sharelingampally Madalam, Ranga Reddy (Dist) Telengana Cell: 9705043131, 9642844456